మాసాయే
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం
fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

24-9-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 237 పేజీలు: 12 వెల: 6.50


## మిస్ ఇండియా-యూనివర్స్‌గా రియా సింఘా

జైపూర్‌లో జరిగిన పోటీల్లో జయకేతనం

2లో





# సమష్టి శక్తిలోనే మానవాళి విజయం

### ఐరాస 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్'సదస్సులో ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్23:** మానవాళి విజయం యుద్ధభూమిలో లేదు... సమష్టి శక్తిలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. ప్రపంచ శాంతి,అభివృద్ధికిగాను, అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అవసరమన్నారు. న్యూయార్క్‌లని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్'ను ఉద్దేశించి మోడీ ప్రసంగించారు.ప్రపంచ భవిష్యత్తు గురించి అంతర్జాతీయ సమాజం చర్చిస్తున్న వేళ... మానవ కేంద్రీకృత విధానాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ క్రమంలో తన డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మొత్తం ప్రపంచంతో పంచుకునేందుకు భారత్ సిద్ధం గా ఉందని తెలిపారు. సుస్థిరాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూనే మానవ సంక్షేమం,ఆహారం,ఆరోగ్య భద్రత కల్పించాల్సిన అవసరాన్ని ప్రధాని మోడీ గుర్తు చేశారు. భారత దేశంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చినట్లు తెలిపారు. తద్వారా సుస్థిరాభివృద్ది విజయం సాధిం చవచ్చని నిరూపించామన్నారు. ఈ విజయ అనుభవాలను గ్లోబల్ సౌత్‌తో పంచుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు.

## త్వరలోనే నామినేటేడ్ పదవులు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** దీపావళికి మహిళలకు ఇంటింటికి మూడు ఉచిత సిలెండర్లు ఇస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.స్త్రీలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తామన్నారు.ఆడబిడ్డ భరణం కార్యక్రమాన్ని వెంటనే అమలులోకి తెస్తామన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే బలమని, వారి త్యాగాలను మర్చిపోలేమని అన్నారు.త్వరలో నామినేటెడ్ పదవులు భర్తీ చేపడతామని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు,గ్రామస్థాయి పార్టీ నేతలతో చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అన్నారు.ప్రతి ఇంటికి వెళ్ళి, ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలని నేతలకు సూచించారు.దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేయనున్నట్లు వెల్లండించారు.గత ప్రభుత్వం తిరుమల లడ్డూప్రసాదంతో జంతు కొవ్వు >>2

### విద్యాసాగర్ రిమాండ్ రిపోర్టులో

## ముగ్గురు ఐపిఎస్‌ల పేర్లు

ఎ-2గా పిఎస్‌ఆర్, ఎ-3గా క్రాంతి రాణా, ఎ-4గా విశాల్ గున్నీలు

ఎ-4, ఎ-5లుగా ఎసిపి హనుమంత రావు, సిఐ ముత్యాల సత్యన్నారాయణ



కుక్కల విద్యాసాగర్, పిఎస్‌ఆర్, క్రాంతిరాణా, విశాల్ గున్నీ(ఫైల్)

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 23,ప్రభాతవార్త:** కాదంబరి జత్వానీ కేసులోఎట్టకేలకు తీగ లాగితే డొంక కదిలింది.ముంబయి సినీ నటి జత్వానీని వేధించి,ఆమె ఒక ప్రముఖ పారిశ్రామికవేత్తపై పెట్టిన కేసును 'పెద్ద తలకాయల' హుకుంతో ఉపసంహరించుకునేలా చేసిన ఐపిఎస్ అధికారులలో తొలుత 2వ నింది >>2

# మైనార్టీ పథకాలకు కొత్తరూపు

### ఇమామ్‌లకు రూ.10వేలు, మౌజంలకు రూ. 5 వేలు గౌరవ వేతనం

### కడప హజ్ హౌస్, గుంటూరులో క్రైస్తవభవనం, నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటు

### సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ముస్లిం మైనారిటీ వర్గాలకు అందే పథకాలను రీస్ట్రక్చర్ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గత తెలుగు దేశం ప్రభుత్వంలో ఇచ్చిన పనథకాలు, ఎన్నికల్లో ప్రకటించిన హామీల నేపథ్యంలో ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా పథకాల రూపకల్పన చేయాలని వీటి కోసం పథకాలను రీస్ట్రక్చర్ చేయాలని సీఎం ఆదేశించారు. మైనారిటీ సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష చేశారు. ప్రధాన మంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద మంజూరైన రూ.447 కోట్లు కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చెయ్యాలని ఆదేశించారు. తెలుగు దేశం ప్రభుత్వంలో మంజూరై కొంత మేర నిర్మాణాలు జరిగిన షాదీకానాలు, ఒతర నిర్మాణాలు పూర్తి చేయ్యాలని సీఎం ఆదేశించారు. ప్రారంభం కాని పనులను రద్దు చేసి పున సమీక్ష చేయాలని సూచించారు. కడపలో హజ్ హౌస్ కోసం నాడు తెలుగు దేశం ప్రభుత్వం రూ.24 కోట్లు మంజూరి చేసి అందులో రూ.15కోట్లు ఖర్చుచేసిందని 80 శాతం నిర్మానం పూర్తి అయ్యిందని అధికారులు తెలిపారు. ఈ హజ్ హౌస్ నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం సూచించారు. మైనారిటీ విభాగానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి చెందిన పలు శిక్షణా సంస్థలు ఇక్కడ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే గుంటూరు క్రిస్టియన్‌భవన్‌కు నాడు తెలుగు దేశం ప్రభుత్వం రూ.16కోట్లు మంజూరు చేయగా 50 శాతం పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించగా ఆ పనులు పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. వక్ఫ్ బోర్డు భూముల సర్వే రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మైనారిటీలకు ఇచ్చే ఎకనమిక్ సపోర్ట్ స్కీమ్స్‌ను రీస్ట్రక్చర్ చేయాలని సూచించారు. ఇకపోతే వక్ఫ్ బోర్డు ల్యాండ్ అభివృద్ధికి అధికారులు ప్రతిపాదించగా సీఎం అంగీకారం తెలిపారు. వక్ఫ్‌బోర్డు ల్యాండ్స్‌ను అభివృద్ధి చేయాలని అందులో ఆవర్గానికి చెందిన వారే భాగస్వాములుగా >>2

## అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల

2లో

100 ఎకరాల్లో ఏర్పాటు: సిఎం చంద్రబాబు

### శివారెడ్డి హత్య కేసు

## ఏడుగురికి రెండు జీవిత కాలం కఠిన కారాగారం

2లో





E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP.

MARUTI SUZUKI AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Terms and Conditions apply. Terms & Conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offer valid on select variants and in select states only. Accessories and features shown may not be part of the standard fitment. For more details contact your nearest ARENA dealership. Offers/ Savings shown above may change without prior notice. Images used are for illustration purposes only. Appearance of black glass shade on glass is due to lighting effect. *Ex- showroom price of standard L variant with waltz Edition Kit. ***Mileage is as per the test result of Rule 115 of CMVR, 1989.



సోమవారం న్యూయార్క్‌లో ఇంజినీరింగ్ సిఇఒల సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోడీ

## విద్యాసాగర్ రిమాండ్ రిపోర్ట్‌లో ముగ్గురు ఐపిఎస్‌ల పేర్లు

>> తునిగా పిఎస్ఆర్ ఆంజనేయులు, 3వ నిందితునిగా క్రాంతి రాణా తాతా, 4వ నిందితునిగా వెస్ట్ జోన్ ఏసిపి హనుమంతరావు, 5వ నిందితునిగా అప్పటి ఇబ్రహీంపట్నం మాజీ సిఐ ముత్యాల సత్యన్నారాయణ, 6వ నిందితునిగా మరో ఐపిఎస్ ఆఫీసర్ విశాల్‌గున్నీలను చేరుస్తూ పోలీసులు సోమవారం విజయవాడ న్యాయస్థానంలో దాఖలు చేసిన రిమాండు రిపోర్టులో పేర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన కుక్కల విద్యాసాగర్‌ను డెహ్రాడూన్‌లో అరెస్ట్ చేసి అతనిని ఆదివారం న్యాయమూర్తి ముందు హాజరుపర్చగా వచ్చే నెల 4 వరకు రిమాండును విధించారు. అతనిని విజయవాడకు తీసుకురాగనే ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలను నిర్వహింపచేసారు. అనంతరం 4వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఇంటి వద్ద హాజరుపర్చారు. విదా ్యసాగర్‌తో అప్పటి విజయవాడ సిపి క్రాంతి రాణా తాతా, పిఎస్ఆర్ ఆంజనేయులు, మరో ఐపిఎస్ ఆఫీసర్ విశాల్‌గున్నీలు కుమ్మక్కయ్యారని, దానిలో భాగంగానే జత్వానీని అక్రమంగా అరెస్ట్ చేసారని, కుట్రలో భాగంగా జత్వానీపై తప్పుడు ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయడానికి ముందే విమానం టిక్కెట్లు ముంబాయికి రిజర్వ్ చేశారని, దీని ప్రకారం ముందస్తు ప్రణాళిక ప్రకారమే నటి కాదంబరిపై కేసు నమోదు చేసినట్లు స్పష్టమవుతోందని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నట్లు సమాచారం. అనంతరం ఫిబ్రవరి 3న జత్వానీతో పాటు ఆమె తల్లిదండ్రులను అరెస్ట్ చేసి విజయవాడకు తరలించారని కూడ అందులో పేర్కొన్నారు. కీలక నిందితుడైన విద్యాసాగర్ నకిలీ ల్యాండ్ డాక్యుమెంట్లు సృష్టించాడని, దానిపై జత్వానీ సంతకం లేదని, ఆమెకు తెలియకుండానే ఆమె బ్యాగులో డాక్యుమెంట్లను ఉంచారని, దీనితో ఆమెపై అక్రమంగా కేసు బనాయించారని స్పష్టమవుతోందని పేర్కొన్నట్లు తెలియవచ్చింది. ఏది ఏమైనప్పటికి ఈ కేసులో మరి కొంత మంది పోలీసు అధికారులు కూడ సదరు ఐపిఎస్ అధికారుల ఆదేశాల మేరకు వ్యవహరించి ఇందులో ఇరుకున్నట్లు తెలియవస్తోంది. ఇక తదుపరి తమ వంతేనేమోననే ఆందోళనలో ఒక ఎస్ఐతో పాటు జత్వానీపై విచారణలో ఆమెపై దాడికి పాల్పడ్డ మరో మహిళా ఎస్ఐ కూడ ఆందోళనతో కొట్టుమిట్టాడుతున్నట్లు సమాచారం. మరి కొద్ది రోజులలో ఇప్పటికే రిమాండు రిపోర్టులో పేర్కొన్న ఐపిఎస్ అధికారులందరిపై ఏ విధంగా అరెస్ట్‌కు పావులు కదపాలా అనే విషయంపై సీనియర్ పోలీసు అధికారులు మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం. ఇక తదుపరి ఆ ముగ్గురు ఐపిఎస్ అధికారుల అరెస్టేనా అని వీరి ఆదేశాల మేరకు వీరికి సహకరించిన పోలీసుల లోనే చర్యలు నడుస్తున్నట్లు సమాచారం.

## వరదబాధితులకు పరిహారం పెంపు

**విజయవాడ, సెప్టెంబరు 23, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో సంభవించిన భారీ వర్షాలు, వరదలకు నష్టపోయిన వారికి రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ(ఎస్‌డీఆర్ఎఫ్) నిర్దేశించిన మొత్తం కంటే ఆర్ధిక సాయాన్ని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్‌డీఆర్ఎఫ్ నిర్దేశించిన మొత్తం కంటే అదనంగా ఆర్ధిక సాయం అందించేందుకు వీలుగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను మార్చుతూ రెవెన్యూశాఖ ఉత్తర్వులిచ్చింది. ఈ నెల 17న సీఎం చంద్రబాబు చేసిన ప్రకటనకు అనుగుణంగా వరద ముంపు బాధితులకు సాయం చేయనున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సీసోడియా ఈ ఉత్తర్వులు జారీ చేసారు. 179 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఇళ్ళు పూర్తిగా నీట మునిగిన బాధితులకు ఎస్‌డీఆర్ఎఫ్ నిర్దేశించిన రూ.11వేలకు బదులుగా రూ.25వేలు ఇర్ధిక సామం చేయనున్నారు.

మొదటి ఫ్లోర్‌లో ఉన్న ముంపు బాధితులకు రూ.10వేలు, వరదలకు ధ్వంసమైన దుకాణాలకు రూ.25వేలు, వ్యవసాయ పంటలకు హెకార్టుకు రూ.25వేలు చొప్పున ఆర్ధిక సాయం చేయనున్నారు. వరదలు, వర్షాలు కారణంగా ఇళ్ళు ధ్వంసమైన వారికి కుడా గృహనిర్మాణ పథకాల కింద ఇంటిని నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.


THE GOVERNMENT OF BODOLAND
Results of 23/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 766803
2nd Prize Rs.7000/- 53994
3rd Prize Rs.3500/-
25063 29218 55910 62800 68531
77559 79630 92092 94345 96365
4th Prize Rs.200/-
1105 1496 3007 3022 4563
5851 5980 7218 9304 9508
5th Prize Rs.100/-
0520 1634 1899 3525 3821
4611 4969 5008 7405 8707
6th Prize Rs.50/-
0023 2021 3247 4436 6429 8350
0065 2402 3291 4756 6611 8398
0558 2408 3298 4838 6764 8480
0650 2455 3337 4979 6852 8494
0683 2456 3340 5013 6875 8608
0738 2697 3443 5062 6888 8709
0852 2723 3531 5207 7019 8851
0998 2761 3640 5278 7068 8917
1030 2902 3683 5534 7133 9013
1101 2984 3763 5542 7530 9252
1103 3075 3886 5569 7587 9296
1253 3102 4027 5623 7748 9441
1342 3147 4151 5746 7928 9617
1369 3165 4191 5897 8016 9893
1423 3174 4271 6008 8098 9999
1884 3224 4278 6369 8257
1987 3240 4323 6385 8295

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 107020
2nd Prize Rs.7000/- 41344
3rd Prize Rs.3500/-
19129 20917 21274 35680 44480
47975 70018 71489 81641 87813
4th Prize Rs.200/-
1182 2657 2935 3772 3980
4380 6172 7076 7819 8913
5th Prize Rs.100/-
2617 3225 3429 6354 6359
7173 7182 7766 9880 9893
6th Prize Rs.50/-
0067 1175 3090 5135 6933 8792
0139 1220 3149 5224 7154 8806
0241 1241 3177 5309 7257 8863
0286 1595 3334 5326 7279 8993
0297 1670 3370 5568 7357 9032
0394 1893 3382 5730 7392 9171
0401 1901 3474 5738 7572 9260
0426 1913 3685 5910 7577 9303
0651 2086 3775 5963 7651 9446
0653 2102 4026 5999 7679 9579
0660 2121 4040 6041 7761 9720
0700 2357 4125 6171 7964 9917
0784 2664 4519 6259 8192 9924
0820 2665 4542 6374 8347 9945
0923 2694 4571 6718 8351 9961
1062 2776 4636 6743 8515
1131 2969 4942 6809 8595

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 532324
2nd Prize Rs.7000/- 89464
3rd Prize Rs.3500/-
02254 12438 31018 37407 49402
53128 74895 81913 82738 90180
4th Prize Rs.200/-
4023 4115 4469 5287 5308
5533 6817 8028 8559 9081
5th Prize Rs.100/-
1641 1850 2231 2860 2893
3234 4754 6142 9257 9793
6th Prize Rs.50/-
[illegible]

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 977976
2nd Prize Rs.7000/- 76531
3rd Prize Rs.3500/-
10723 17225 19250 24281 33295
36868 51048 57032 79682 90369
4th Prize Rs.200/-
0536 1956 3099 3188 3825
6518 7080 8118 8503 9620
5th Prize Rs.100/-
0847 2133 2283 2664 4712
6965 8213 9230 9480 9775
6th Prize Rs.50/-
[illegible]

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 559109
2nd Prize Rs.7000/- 59674
3rd Prize Rs.3500/-
00186 02195 03216 05376 26171
48591 51909 68241 75812 78337
4th Prize Rs.200/-
0021 0245 1067 1113 1212
1312 3037 3419 6977 9488
5th Prize Rs.100/-
0484 1210 1233 3042 3409
3814 4456 4572 4966 5939
6th Prize Rs.50/-
[illegible]

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 369340
2nd Prize Rs.7000/- 47825
3rd Prize Rs.3500/-
03921 24787 32509 46069 69673
78620 91438 92203 92916 96669
4th Prize Rs.200/-
0976 3113 4500 4670 5236
6346 7088 7797 7863 8381
5th Prize Rs.100/-
0427 1270 1346 1394 1983
6206 6619 7116 7446 9172
6th Prize Rs.50/-
[illegible]

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 432724
2nd Prize Rs.7000/- 07141
3rd Prize Rs.3500/-
11511 19341 22257 27260 31312
31670 37551 55525 70114 80040
4th Prize Rs.200/-
0011 0098 0629 0660 4044
4767 7130 7876 8182 8830
5th Prize Rs.100/-
2009 2644 4461 4745 5019
5641 5906 6714 8892 9295
6th Prize Rs.50/-
[illegible]

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 146350
2nd Prize Rs.7000/- 99887
3rd Prize Rs.3500/-
06590 08618 09046 09694 16853
28597 56134 66102 86412 92091
4th Prize Rs.200/-
0853 1237 1406 1473 1885
3072 3434 3759 5389 7266
5th Prize Rs.100/-
2017 2499 3040 5022 5196
5418 7624 8984 9607 9777
6th Prize Rs.50/-
[illegible]

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 382268
2nd Prize Rs.7000/- 13336
3rd Prize Rs.3500/-
05119 06848 09155 10209 31146
39737 79615 88663 92868 97824
4th Prize Rs.200/-
0315 1238 1985 2216 3190
3194 3241 5929 6155 7965
5th Prize Rs.100/-
2427 2880 3349 3432 3873
5232 7391 9181 9715 9920
6th Prize Rs.50/-
[illegible]

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 757246
2nd Prize Rs.7000/- 38637
3rd Prize Rs.3500/-
00570 03548 12721 15514 25260
35680 59338 62130 64747 94768
4th Prize Rs.200/-
0339 1189 1230 1913 3247
5182 8264 8364 8425 9894
5th Prize Rs.100/-
0756 0803 1122 2677 4322
5878 5993 6903 7973 9462
6th Prize Rs.50/-
[illegible]

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 347955
2nd Prize Rs.7000/- 69242
3rd Prize Rs.3500/-
14568 25468 36502 47130 47542
69780 69939 71806 82804 93595
4th Prize Rs.200/-
0385 1351 2951 3544 3560
5709 6349 7310 9045 9558
5th Prize Rs.100/-
0018 0134 3938 4110 6348
8221 8371 8444 8529 8682
6th Prize Rs.50/-
[illegible]

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 824744
2nd Prize Rs.7000/- 68534
3rd Prize Rs.3500/-
13271 13600 24135 35288 35943
46555 57446 79224 81530 92451
4th Prize Rs.200/-
2535 2990 3253 3778 4036
5930 5997 7464 9078 8559
5th Prize Rs.100/-
0406 1539 2345 3887 4791
4807 5564 5771 5820 8409
6th Prize Rs.50/-
[illegible]


## శివారెడ్డి హత్య కేసు: ఏడుగురికి రెండు జీవిత కాలం కఠిన కారాగారం

**శిక్షపడిన వారిలో ఐదుగురు స్వయాన అన్నదమ్ములు.. అందరూ రౌడీషీటర్లు..**

**అందులో సాకే బాలకృష్ణ, సాకే రమేష్ గతంలో 4 హత్య కేసులు, నాలుగు మానభంగం, బాంబుల కేసులలో నిందితులు, సాకే అశోక్ ఫోక్సో కేసులో నిందితుడు**

**ప్రాసిక్యూషన్ తరపున వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్‌రెడ్డి**

**అనంతపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన దెయ్యం శివారెడ్డి హత్య కేసులో 7 మందికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి 10వేలు జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం సంచలన తీర్పు వెలువరించారు. ఈ కేసులోని ముద్దాయిలు తెలుగుదేశం పార్టీ వారు కావడం వలన జిల్లాలో ఈ కేసుకు రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. కేసు పూర్వాపరాల్లోకి వెళితే, అనంతపురం రూరల్ మండలం కంబదూరు గ్రామానికి చెందిన దెయ్యం శివారెడ్డి (హతుడు) వ్యవసాయం చేసుకుంటూ గ్రామంలో శ్రీ మోక్షన్ పేరుతో ప్యూరిఫైడ్ డ్రి ఇంకింగ్ వాటర్ ప్లాంట్ నడుపుకుంటూ ప్రశాంతంగా జీవనం చేస్తూ, వార్డు మెంబర్‌గా గెలిచి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఉంటూ మంచి పేరు సంపాదించుకున్నాడు. శివారెడ్డి హత్య జరగకముందు 5 నెలల క్రితం అనగా 15-10-2017 తేదీన కందుకూరు గ్రామంలో పీర్ల పండుగ జరిగింది. అదే గ్రామానికి చెందిన బోయ సాకే బాలకృష్ణ అతని కుటుంబ సభ్యులు పీర్ల పండుగ సందర్భంగా అలాయ్ (సావిసోన్) త్రొక్కుతున్నారు. అదే సమయంలో శివారెడ్డి నీటి సరఫరా నిమిత్తం నీళ్ల ట్యాంక్ ఆటోను తీసుకొని గ్రామంలోకి వస్తుండగా, బాలకృష్ణ అతని, తమ్ముళ్లు దారి ఇవ్వకుండా అడ్డుకొని శివారెడ్డితో గొడవ పెట్టుకున్నారు. ఆ గొడవలో శివారెడ్డికి అతని తమ్ముడు నరసింహారెడ్డికి, బాలకృష్ణకు గాయాలైనాయి. ఆ గలాటా సందర్భంలో బాలకృష్ణ పంచ ఊడిపోయింది. డ్రాయర్ లేని క ఆరణంగా అతనికి గ్రామంలో అవమానం జరిగింది. ఆ తర్వాత ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారు. తదనంతరం ఇరు వర్గాలు రాజీ పడి లోక్ అదాలత్ ద్వారా కేసు కొట్టి వేయించుకున్నారు. అయితే బాలకృష్ణ గ్రామంలో పీర్ల పండుగ రోజున తనకు జరిగిన అవమానాన్ని మనసులో పెట్టుకుని, కక్ష పెంచుకుని, శివారెడ్డిని చంపుతానని బాలకృష్ణ ప్రచారం చేసుకుంటూ అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. 30-03-2018 తేది సాయంత్రం 5:30 గంటల సమయంలో శివారెడ్డి అనతి క ఉమారుడు భాను ప్రకాష్‌రెడ్డి వారి పొలంలో గడ్డి కోసుకొని దానిని మోటారు సైకిల్‌పై వేసుకొని, భాను ప్రకాష్‌రెడ్డి మోటారు సైకిల్ నడుపుతుండగా శజవారెడ్డి మ ద్యలో గడ్డి మోపు వేసుకొని ఇంటికి పోతుండగా, దారిలో అంకె భృముడు పొలం వద్ద బోయ సాకే బాలకృష్ణ అతని చిన్నతమ్ముడు విక్రం ఎదురుగా మోటారు సైకిల్‌లో వచ్చి ఆపగా, భాను ప్రకాష్‌రెడ్డి ఆపకుండా ముందుకు పోతుండగా, బాలకృష్ణ తమ్ముళ్లు రమేష్, అశోక్, సూర్యనారాయణ అను వారు మరొక మోటారు సైకిల్‌పై వచ్చి భాను ప్రకాష్‌రెడ్డి మోటార్ సైకిల్‌ను గుద్దినారు. అప్పుడు భాను ప్రకాష్‌రెడ్డి, శివారెడ్డి కింద పడగా, బాలకృష్ణ, విక్రం, సూర్యనారాయణలు తమ వద్ద ఉన్న వేట కొడవళ్లు తీసుకొని విచక్షణా రహితంగా నరికినారు. మా నాన్నను చంపొద్దని భాను ప్రకాష్‌రెడ్డి వేడుకొనగా, అతనిని కూడా చంపేందుకు బాలకృష్ణ తమ్ముళ్లు బోయ సాకే భాస్కర్, సాకే విజయ్, బాలకృష్ణ కొడుకు సాకే హరిలు వేట కొడవళ్లతో వెంటపడినారు. భాను ప్రకాష్‌రెడ్డి అరుపులు విని పక్క పొలంలో ఉన్న, భాను ప్రకాష్ చిన్నాన్న నరసింహారెడ్డి, నాగిరెడ్డి, సతీష్‌రెడ్డిలు అక్కడికి రాగానే సదరు వ్యక్తులు కేకలు వేసుకుంటూ మిమ్మల్ని కూడా చంపుతాం నా కొడకల్లారా అని అరుచుకుంటూ వేట కొడవళ్లతోపాటు మూడు మోటార్ సైకిళ్లలో పారిపోయినారు. శివారెడ్డి తీవ్ర రక్తగాయాలతో అక్కడికక్కడే చపిఓయాడు. భానుప్రకాష్ రెడ్డి ఇటుకలపల్లి పోలీస్‌స్టేసన్‌లో ఫజర్యాదు చేయగా, అది క్రైం నెంబర్ 26/2018గా ఐపిఎస్ సెక్షన్ 147, 148, 307, 302 ఆర్/డబ్ల్యూ, 149గా నమోదైంది. ఆ తర్వాత పోలీసులు కేసు దర్యాప్తు చేసి, చంపిన వారిపైన, వారికి ఆర్థికంగా సహాయం చేసి, ఆశ్రయం కల్పించిన వారిపైన మొత్తం 12 మందిపై ఐపిసి సెక్షన్ 147, 148, 120(బి), 307, 302, 109 ఆర్/డబ్ల్యూ, 149, ఆర్మ్స యాక్ట్ సెక్షన్ 25(1బి) (స్మాల్ బి) కింద చార్జి షీటు దాఖలు చేసినారు. అందులో సాకే విక్రం, సాకే హరిలు మైనర్లు కావడం వల్ల వారిపై జువైనల్ కోర్టులో కేసు నడుస్తోంది. మిగిలిన 10 మందిపై బోయ సాకే బాలకృష్ణ/ఎ1, బోయ సాకే రమేష్/ఎ3, బోయ సాకే అశోక్/ఎ4, బోయ సాకే భాస్కర్/ఎ5, బోయ సాకే విజయ్‌కుమార్/ఎ6, తలారి సూర్యనారాయణ/ఎ8, తలుపూరి మహేంద్ర/ఎ9, బోయ సాకే ఓబులమ్మ/ఎ10, బుక్కే ప్రభాకర్‌నాయక్/ఎ11, బొగ్గు ప్రసాద్/ఎ12 అను వారిపై అనంతపురం జిల్లా సెక్షన్స్ కోర్టులో ఎస్‌సి, 74/2022గా కేసునమోదై, ప్రాసిక్యూషన్ తరుపున 12 మంది సాక్షులను విచారించగా, పై వారిలో 7 మందిపై బోయ సాకే బాలకృష్ణ/ఎ1, బోయ సాకే రమేష్/ఎ3, బోయ సాకే అశోక్/ఎ4, బోయ సాకే భాస్కర్/ఎ5, బోయ సాకే విజయ్ కుమార్/ఎ6, తలారిసూర్యనారాయణ/ఎ8, తలుపూరి మహేంద్ర/ఎ9 అను వారిపై నేరు రుజువు కావడంతో వారికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శజక్ష విధిస్తూ, ఒక్కొక్కరికి 10వేలు రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సోమవారం తీర్పు చెప్పారు.

## మిస్ ఇండియా యూనివర్స్‌గా రియాసింఘా

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** ఈ యేడాది మిస్ యూనివర్స్ ఇండియా 2024 కిరీటాన్ని గుజరాత్‌కి చెందిన రియా సింఘా దక్కించుకుంది. రాజస్థాన్‌లోని జైపూర్ వేదికగా జరిగిన గ్రాండ్ ఫినాలేలో రియా సింఘా విజయకేతనం ఎగురవేశారు. ఫైనల్లో మొత్తం 51 మందితో పోటీ పడి ఈ కిరీటాన్ని సొంతం చేసుకుంది రియా. 2015లో మిస్ యూనివర్స్ ఇండియాగా కిరీటాన్ని దక్కించుకున్న ఊర్వశి రౌతేలా ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతగా వ్యవహరించడం విశేషం. ఊర్వశి చేతుల మీదుగానే 'తాజ్‌మహల్ కిరీటం' పొందింది రియా.



సోమవారం ఢిల్లీ సిఎంగా బాధ్యతలు స్వీకరిస్తున్న అతిశీ

## పక్కన ఖాళీ కుర్చీతో.. సిఎంగా బాధ్యతలు చేపట్టిన అతిశీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** ఢిల్లీ నూతన సిఎంగా ఆతిశీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సమయంలో ఆమె ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ఆయన కోసం పక్కన కుర్చీని ఖాళీగా ఉంచి, తాను వేరే సీట్లో కూర్చుని బాధ్యతలు చేపట్టారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను ఆప్ ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. ఈ సందర్భంగా ఆతిశీ రామాయణంలోని ఓ సందర్భాన్ని ప్రస్తావిస్తూ రామాయణంలో రాజ్యాన్ని వదిలిపెట్టి రాముడు వనవాసానికి వెళితే ఆయన పాదుకలకు పట్టం కట్టి పాలించిన భరతుడిలా ఢిల్లీ ప్రభుత్వ బాధ్యతలు చేపట్టానని సిఎం అదిశీ పేర్కొన్నారు. అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా నేపథ్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన అతిశీ ముఖ్యమంత్రి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గతంలో కేజ్రీవాల్ ఉపయోగించిన కుర్చీని పక్కన పెట్టుకుని తాను మరో కుర్చీలో ఆసీనులయ్యారు. ఆ కుర్చీ ఎప్పటికైనా కేజ్రీవాల్‌దేనని చెప్పారు. నాలుగు నెలల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు మరోమారు కేజ్రీవాల్‌కు పట్టం కడతారని, ఈ కుర్చీలో మరోమారు ఆయనను కూర్చోబెడతారని తనకు విశ్వాసం ఉందన్నారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ రామాయణంలో భరతుడితో తనను తాను పోల్చుకున్నారు. రాముడు వనవాసం వెళితే ఆయన తరఫున ప్రతినిధిగా పాలనాబాధ్యతలను భరతుడు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు.

ప్రస్తుతం తాను కూడా అదేవిధంగా బాధ్యతలు చేపట్టానని వివరిం చారు. నాలుగు నెలల తర్వాత కేజ్రీవాల్ తిరిగి సిఎంవోకు వస్తారని, అప్పటి వరకు పాలన కుంటుపడకుండా తాను చూసుకుంటానని అతిశీ చెప్పుకొచ్చారు.

## అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల

**విజయవాడ, సెప్టెంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని ఏపి సిఎం చంద్రబాబు అన్నారు. సోమవారం ఆయన న్యాయ శాఖపై సమీక్ష నిర్వహించారు. హైకోర్టు బెంచి ఏర్పాటు ప్రతిపాదనలను త్వరలోనే కేంద్రానికి పంపనున్నట్లు స్పష్టం చేశారు. మంత్రి వర్గ భేటీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామన్నారు. అమరావతిలో అంతర్జాతీయ న్యాయ కళాశాల ఏర్పాటు పైనా సిఎం సమీక్ష నిర్వహించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ద్వారా 100 ఎకరాల్లో న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10వేల గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియను ఏ మాత్రం ఆలస్యం కాకుండా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. జూనియర్ న్యాయవాదులకు శిక్షణ అకాడమీ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. అంతకు ముందు మైనార్టీ సంక్షేమ శాఖపై ఏపీ సిఎం చంద్రబాబు సమీక్షను నిర్వహించారు. మైనార్టీ సంక్షేమ పథకాల పునర్వ్యవస్థీకరణపై చర్చించారు. కడప హజ్ హౌస్, గుంటూరు క్రిస్టియన్ భవన్‌ను పూర్తి చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్‌లకు రూ.5వేలు గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. మైనార్టీలకు లబ్ధి జరిగేలా వక్ఫ్ భూములను అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు.

## మైనారిటీ పథకాలకు కొత్తరూపు

>> ఉండేలా చూడాలని అన్నారు. వక్ఫ్ బోర్డుకు ఆదాయం తేవడంతో పాటు భూముల అభివృద్ధి పలాలు ఆ వర్గానికే అందేలా చూడాలని సూచించారు. అదేవిధంగా నూర్ భాషా కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం అంగీకారం తెలిపారు. ప్రభుత్వ శాఖలు మత కార్యక్రమాల్లో అనవసర జోక్యం చేసుకోవద్దని వారి గౌరవాలకు భంగం కలగకుండా ప్రభుత్వ శాఖలు పనిచేయాలని సీఎం సూచించారు. ఇమామ్‌లకు మౌజంలకు నెలకు గౌరవ వూతనం కింద రూ.10వేలు, 5 వేలు ఆర్థిక సాయం హజ్ యాత్రకు వెళ్లే వారికి రూ.1లక్ష సాయం ఇచ్చే కార్యక్రమాలకు కూడా శ్రీకారం చుట్టాలని సీఎం ఆదేశించారు. క్రిస్టియన్లకు స్మశాన వాటికలు కేటాయింపు కోసం జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రక్రియ మొదలు చెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎన్ ఎండి ఫరూక్ అధికారులు పాల్గొన్నారు.

## త్వరలోనే నామినేటేడ్ పదవులు: సిఎం చంద్రబాబు

>> వినియోగించారు. ప్రజల మనో భావాలు దెబ్బతీసిందని, దోషులను వదలిపెట్టమని హెచ్చరించారు. గత ప్రభత్వం తప్పుతు సరిదిద్దుతూ వ్యవస్థలు చక్కబెడుతున్నట్లు చంద్రబాబు చెప్పా రు. ప్రజల సెంటిమెంట్‌తోను ఆడుకునే స్థాయికి వైకాంగ్రెస్ పార్టీ దిగజారింది. నేరం చేయడం, తప్పించుకోవడానికి ఎదురుదాడి చేయడం వారికి అలవాటుగా మారింది. ఇలానే వదిలేస్తే అబద్దా లను పదేపదే చెప్పి ప్రజలను మోస్తారు. అధికారం చేపట్టగానే తిరుమల నుంచి ప్రక్షాళన మొదలు పెట్టాం, తిరుమల గోవింద నామస్మరణే వినపడాలన్నారు. తిరుమల ఏ నినాదాలు వినపడకూడదని ఆదేశించామన్నారే. 2029 నాటికి తెలుగుదేశం పార్టీను తిరుగలేని శక్తిగా మారుస్తాం అన్నారు. నామినేటేడ్ పోస్టుల భర్తీ కసరత్తు చేస్తున్నాం, పార్టీ కోసం కష్టపడిన వారికి నామినేటేడ్ పదవులు, కూటమిలోని మూడు పార్టీల్లో కష్టపడ్డ నేతలకు ప్రాధాన్యం, కార్యకర్తలకు ప్రమదా బీమాను రూ.2లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచామ న్నారు. కార్యకర్తలు స్వతహగా ఎదిగేలా వారికి ఎంపవర్ మెంట్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమం తరువాత సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ నీచ రాజకీయాలను గమనించి ప్రజలు అసహ్యాపడుతన్నారన్నారు.

## నిబంధనల మేరకే బదలీలు: డి.సిఎం పవన్



**విజయవాడ, సెప్టెంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ బదిలీలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ రోజు తన పేషీ అధికారులతో సమీక్షించారు. మంగళగిరి లోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్షలో పంచాయితీరాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్స్, జిల్లా పంచాయితీ అధికారులు, జడ్పి సిఈఓ, డీఎల్‌డీఓ బదిలీల ప్రక్రియలో మాతృశాఖలో ఉన్న అధికారులకు పోస్టింగ్స్ ఇచ్చామన్నారు. బదిలీలకు సంబంధించి మార్గదర్శకాలు, నిబంధనలు పాటించడంతో ఇప్పటి వరకూ ప్రాధాన్యత లేని స్థానాల్లో ఉన్నవారికి ఇప్పుడు సరైన పోస్టింగ్ లభించినట్లు పవన్ తెలిపారు. దీనికోసం పారదర్శకంగా కసరత్తు చేసిన ఉన్నతాధికారులను ఆయన అభినందించారు. అదే విధంగా బదిలీల ప్రక్రియపై వచ్చిన ,కథనాలను., వాటిపై స్పందనను అధికారులు డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకువచ్చారు. అయితే వీటిని సమగ్రంగానే అధ్యయనం చేయాలన్నారు. నిబంధనలను అతిక్రమించి బదిలీలు చేస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతి అంవాన్ని సీరియస్ తీసుకోవాలన్నారు. పొరపాట్లుకు అవకాశాలుండకూడదన్నారు. ఒక నిబంధనను నిర్దేశించిన తరువాత ఆ పరిధి దాటకూడదన్నారు. దీని వలన మన నిబద్దతను అనుమానించే పరిస్దితులు వస్తాయన్నారు. సమాచారం పబ్లిక్‌లోకి వెళ్ళేటప్పుడు కచ్చితంగా ఉండాలన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 24-09-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
సప్తమి మ.12.39
మృగశిర రా.9.53
వర్జ్యం : లేదు
దు.ఉ.8.30-9.18,
(2) రా.11.01-11.49
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం** :రాజకీయ, పారిశ్రామిక, సినిమా రంగాలలోని వారు అనూహ్యమైన అవకాశాలు పొందుతారు.

**వృషభం** : ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. సోదరుల నుండి కీలక సమాచారం.

**మిథునం**: ఇతరుల విషయంలో జోక్యం తగదు. విద్యార్థులు అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కర్కాటకం** : కోర్టుకేసుల నుండి బయటపడతారు. ఇంటి నిర్మాణ ఆలోచనలు ముమ్మరంచేస్తారు.

**సింహం**: రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి పట్టింది బంగారంగా వుంటుంది.

**కన్య** : కాంట్రాక్టులు పొందుతారు. సాహిత్యాలపై ఆసక్తిచూపుతారు. సంతానం నూతన ప్రయత్నాలు పొందుతారు.

**తుల** : ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృశ్చికం**: ఉద్యోగాలలో చికాకులు ఎదురైనా అధికమిస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు**: కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సోదరుల నుండి ధన లాభం పొందుతారు.

**మకరం**: చిరకాల సమస్యల నుండి బయటపడతారు. ఆరోగ్య, వాహనాల విషయాలలో చాలా జాగ్రత్త అవసరం.

**కుంభం**: సంఘంలో గౌరవమర్యాదలు పొందుతారు. విలువైన వస్తు, ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**మీనం** : శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## తిరుమల లడ్డూ వివాదం.. సుప్రీంను ఆశ్రయించిన వైవి సుబ్బారెడ్డి

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టులో పిల్స్ దాఖలయ్యాయి. టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సుబ్రహ్మణ్యస్వామి విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని స్వామి కోరారు. విచారణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో గానీ, నిపుణలతో గానీ విచారణ చేయించాలని వైవీ సుబ్బారెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు తిరుమల లడ్డూపై వివాదం కొనసాగుతుండగా గత టీటీడీ పాలకమండలి నిర్ణయాలపై ఏపీ సర్కార్ విచరాణకు ఆదేశించింది. దీంతో చైర్మన్ హోదాలో తీసుకున్న నిర్ణయాలపై వివరణ ఇవ్వాలని వైవీ సుబ్బారెడ్డిని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కోరారు. దీంతో వైవీ సుబ్బారెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. టీటీడీ వ్యవహారాల్లో జోక్యం చేసుకునే అధికారం రాష్ట్ర విజిలెన్స్ విభాగానికి లేదని, టీటీడీకి స్వయం ప్రతిపత్తి ఉందని, అంతర్గత విషయాలపై విచారణ రద్దు చేయాలంటూ సుబ్బారెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. కాగా తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై తీవ్ర దుమారం చెలరేగుతోంది. లడ్డూ కల్తీపై ప్రపంచవ్యాప్తంగా భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. తిరుమల పుణ్యక్షేత్రంలో ఇంత అపచారం జరిగిందా అంటూ మండి పడుతున్నారు. అలాగే లడ్డూ కల్తీపై అటు కేంద్రం ఇటు ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. జగన్, ధర్మారెడ్డిలను శిక్షించాల్సిందేనంటూ అమిత్ షా, సుప్రీం కోర్టు సీజేకు పలువురు లేఖలు రాశారు. అంతే కాకుండా సుప్రీంకోర్టు జోక్యం కోరుతూ పలువురు పిటిషన్ దాఖలు చేశారు.

## మంత్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గుజరాత్‌లో రాష్ట్ర బృందం పర్యటన

**సచివాలయం,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పిపిపి విధానంలో రోడ్ల అభివృద్ధి, నిర్మాణం కొరకు గుజరాత్ లోని గిఫ్ట్ సిటిలోని రోడ్లను పరిశీలించనున్న రా ష్ట్ర హైలెవల్ కమిటీ బృందం వెళ్ళింది. రానున్న 6నెలల్లో ఆంధ్రలోని రహదారులను బాగుచేసే అవకాశం ఉందని ప్రభుత్వం ఇందుకు సిద్దంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో పిపిపి విధానం అమలు కు ఉన్న అవకాశాలను అధ్యయనం చేయనున్న బృందం. గుజరాత్ పర్యటనలో మంత్రితోపాటు పాల్గొన్న ఆర్ అండ్ బి శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, ఆర్ అండ్ బి శాఖ ఈఎన్‌సి నయిముల్లా, ఏపి ఆర్డీసి చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలోని స్టోర్స్ రూంలో ఉన్న నెయ్యిడబ్బాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

# నాణ్యతలో రాజీ లేదు

## రాబోవు రోజుల్లో లాబ్ ధృవీకరణతోనే అనుమతి

### ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి - వార్తకు స్పందన

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధికి కొనుగోలు చేస్తున్న సరకుల నాణ్యతకు సంబంధించి లాబ్ ధృవీకరణతోనే అనుమతిస్తామని, నాణ్యతలో రాజీ లేదని వార్త దినపత్రిక అందించిన సమాచారంతో రాబోవు రోజుల్లో అన్ని వస్తువుల్ని పరిశీలించిన తరువాతనే స్వీకరిస్తామని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం వార్త దినపత్రికలో ప్రచురితమైన 'శివయ్యకు వాసన లేని నెయ్యి' శీర్షికకు స్పందించిన ఎంఎల్ఏ ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్‌తో పరిశీలనలు జరిపించారు. సాయంత్రం ఆలయ పరిపాలనా భవనంలోని సమావేశం హాలులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ పలుమార్లు వార్తదినపత్రికను అభినందించారు. రాబోవు రోజుల్లో లడ్డులకు తయారు చేయు సరకులు శెనగపిండి, అన్నప్రసాదానికి వాడే బియ్యం, జీడిపప్పు, ద్రాక్ష, చక్కెర ప్రతి వస్తువును నాణ్యత పరిశీలించిన తరువాతనే స్టోర్స్‌కు అందించేటట్లు వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీకాళహస్తిని ఐదేళ్ళ పాటు పరిపాలించిన నాయకుని అవినీతి దాహంతో దేవస్థానం వ్యవస్థ కుప్పకూలిందన్నారు. లంచాల మయంగా మారిందన్నారు. దళారుల అడ్డాగా మారిందని ధ్వజమెత్తారు. ప్రతి ఒక్క చోట లంచాలు కాబట్టి నాణ్యత లేని సరకులను కాంట్రాక్టర్లు అందిస్తున్నారన్నారు. తాను అధికారం చేపట్టిన వంద రోజుల్లో అవినీతి పందికొక్కులను బయటకు పంపటంతో ఆలయ ఆదాయాలు నెలకు సుమారు రూ. 2కోట్లు పెరిగిందన్నారు. వార్త సూచనలతో దిట్టం పెంచామన్నారు. అంతేకాక 'ప్రసాదా లంటే భక్తి భావం కలిగేటట్లు' బ్రాహ్మణులు మడిగట్టుకొని ఉండే వారి చేత మాత్రమే తయారు చేయిస్తామన్నారు. ఇక నెయ్యిని కాంట్రాక్టర్ ద్వారా కాకుండా సరాసరి కంపెనీల నుంచి కొనుగోలు చేయగలమన్నారు. వైష్ణవి కంపెనీకి సంబంధించి తాను ఆరా తీసానని ఈ కంపెనీ ఉత్తర భారత దేశంలో ఉందన్నారు. దాని పేరుతో కొందరు పబ్బం గడుపుకుంటున్నారని తనకు సమాచారం ఉందన్నారు. ఈ కంపెనీ పేరుతో ఖమ్మంలో బ్రాంచి ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు. అయితే శ్రీకాళహస్తి దేవస్థానంకు సరఫరా చేస్తున్న నెయ్యి శ్రీకాళహస్తికి సుమారు 13 కిలో మీటర్ల దూరంలో ఉన్నట్లు తెలుసుకున్న ఎంఎల్ఏ అవాక్కయ్యారు. అంతా ప్రక్షాళన చేస్తున్నామని శ్రీకాళహస్తీశ్వరాలయం అన్నా, ఇక్కడ లడ్డు, పులిహోర ప్రసాదాలంటే భక్తి భావం కలిగేటట్లు తయారు చేయిస్తామన్నారు. కాగా తిరుపతి లడ్డుల వివాదం భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కొందరు నాయకులు వ్యవహరించారన్నారు. ప్రభుత్వం వారిని వదిలపెట్టదన్నారు.

**ఐయస్ఐ ముద్ర ఉంది:**

శ్రీకాళహస్తీశ్వరాలయ ఫుల్ అడిషనల్ చార్జి ఇఓ తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్‌మాట్లాడుతూ వైష్ణవి కంపెనీ నెయ్యిని ద్వారకా తిరుమల, కాణిపాకం, తిరుమలలో కూడా ఉపయోగిస్తున్నట్లు వివరించారు. ఈ కంపెనీకి ఐయస్ఐ ముద్ర ఉందన్నారు. ఇక్కడ ప్రత్యేకంగా లాబ్ ఏర్పాటుకు రూ. 15కోట్లు ఖర్చు అవుతుందని తరువాత దానిని నిర్వహణకు బోలెడు ఖర్చు ఉంటుందని కాబట్టి సాధ్యం కాదన్నారు. కాబట్టి లాబ్‌ల సర్టిఫికేట్లుతోనే తీసుకుంటామన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత ఐదేళ్ళ కాలంలో లంచావతారాలు తయారై భయం, భక్తి లేకుండా పోయిందని శాసనసభ్యుడు అన్నారు. ప్రస్తుతం భయం, ప్రక్షాళన దిశగా అడుగులేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు సుబ్బారెడ్డి, రంగినేని చెంచయ్యనాయుడు, ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## ప్రధాని మోడీకి మాజీ సిఎం జగన్ లేఖ

### - సిఎం చంద్రబాబు వ్యవహారాలపై ఫిర్యాదు



**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విపక్షాలను ఇబ్బంది పెట్టే రీతిలో సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారని, తిరుపతి లడ్డూ కల్తీ అంశంతో సహా అనేక తప్పుడు కేసులు తమ కార్యకర్తలపై పెడుతున్నారని ఆరోపిస్తూ ప్రధాన మంత్రికి ఏపీ సీఎం చంద్రబాబునాయుడు విషప్రచారం చేస్తున్నారని లేఖ రాసారు. ప్రజలు మధ్య సున్నిత పరిస్థితులు సృష్టించే రీతిలో కథలు అల్లుతున్నారు. ఆయ ప్రభుత్వ హయంలో జరిగిన తప్పిదాలను తమ పార్టీపై వచ్చేలాగా విష ప్రచారం చేస్తున్నారని ఈ లేఖలో రాసారు. అబద్దాలకు పక్కదోవపట్టించి, వాస్తవాలను కప్పేదుతున్నారు. నిజాన్ని నిలువునా తొక్కేస్తున్నారన్నారు. తిరుమల, తిరుపతి దేవస్థానం ప్రాంగణాన్ని రాజకీయవేదికగా చేస్తున్నారన్నారు. కల్తీ నెయ్యి అంటూ చంద్రబాబు చెబుతున్న నెయ్యి ఆయన పదవి చేపట్టిన తరువాతనే జరిగిందన్నారు. రాష్ట్రం ప్రతి అంశాన్ని రాజకీయంశాలతో ముడిపెట్టి చంద్రబాబు కుట్రులు చేస్తున్నారన్నారు. రాజకీయాల్లో భాగంగా ఎప్పుడో జరిగిన కేసుల్లో తమ పార్టీ కార్యకర్తలను 41 సీఆర్పీసీ ఇచ్చి అరెస్ట్‌చేసినా తప్పుడు కేసులు పెడుతున్నారు. తమ కార్యకర్తలపై జరుగుతున్న దాడు, అక్రమ కేసులు నమోదు, తిరుపతి లడ్డూ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలన్నారు. చంద్రబాబు అక్రమాలకు అడ్డకట్ట వేయాలన్నారు. ఈ వ్యవహారంపై తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు.

## దేవాదాయ శాఖలో 14 మంది డిప్యూటీ కమిషనర్లు బదలీ

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** దేవదాయ శాఖలో ఉప కమీషనర్లు, అదే కేడర్, వివిధ ఆలయాల ఈవోలుగా పనిచేస్తున్న 14మందిని రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. వివిధ ప్రధాన ఆలయాలకు చెందిన ఆరుగురు ఈఈలుచ ఇంకా కింద స్థాయి ఇంజినీర్లు, ఆలయ సిబ్బందిని బదిలీ చేస్తూ ఉత్తర్వుల జారీ అయ్యాయి, ఈ శాఖలో ఇతర క్యాడర్ అధికారులను బదిలీ చేస్తున్నారు, ఆ ప్రక్రియను పూర్తి చేసారు. బదిలీ అయిన వారంతా వెంటనే వారికి కేటాయించిన విధుల్లో చేరవలసి ఉంటుంది.

## 25న ఆరుద్ర నక్షత్రం: శాంతి హోమాలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** ఈ నెల 25న శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని సన్నిధిలో హోమాలు, పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ఫుల్ అడిషనల్ చార్జి ఇఓ, తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ సోమవారం తెలిపారు. బుధవారం మహాశివుని జన్మనక్షత్రం ఆరుద్ర రోజున ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

ఆ రోజు ఉదయం 9 గంటలకు అచ్చుత రాయల మండపంలో లోక కళ్యాణార్థం శాంతి హోమాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు విశేష సంఖ్యలో హాజరై స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.

## శివయ్యను దర్శించుకున్న 25వేల మంది భక్తులు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి పెరటాసి నెల రద్దీ చోటు చేసుకుంది. నాలుగురోజులుగా ఆలయంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. సోమవారం భక్తుల సంఖ్య పెరిగింది. సాయంత్రం రాహుకాల సమయంలో పూజలకు భక్తులు కదలి వచ్చారు. దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఆలయం భక్తులతో కిట కిటలాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు. ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. ఇక వరుస సెలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ వివరించారు. సోమవారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు. ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది. ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 2638 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగు వేల ఐదు వందల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 134 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 37 జరిగాయి. అర్చనలు 129, గోపూజలకు 71 మంది దీపారాధన 13 హోమాలు 8 జరిగినట్లు అధికారులు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు.

# తిరుమల సమాచారం

## సర్వదోషాల నివారణకు శాంతిహోమం

### - లడ్డూలు, నైవేద్యాలకు ఎలాంటి దోషం ఉండదు - టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,సెప్టెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం, సర్వదోషాల నివారణకు దేవదేవుని ఆలయంలో ఆగమోక్తంగా శాంతి హోమం నిర్వహించామని టిటిడి ఇఒ జె. శ్యామలరావు తెలిపారు. ఇకనుండి లడ్డూప్రసాదాలు, నైవేద్యాలకు ఎలాంటి దోషాలు ఉండవని, భక్తులు సంతోషంగా స్వీకరించ వచ్చని చెప్పారు. ఇటీవల లడ్డూలకు కల్తీ నెయ్యిలో భాగంగా జంతువుల కొవ్వునూనె వాడారనే భక్తుల్లో అపోహలు నెలకొనడంతో, భక్తుల్లో విశ్వాసం పెంచడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో సోమవారం ఉదయం ఆలయంలో మహాశాంతి హోమం, పంచగవ్య ప్రోక్షణ చేపట్టామన్నారు. లడ్డూ ప్రసాదాలపై భక్తుల్లో ఉన్న అపోహలు పక్కన పెట్టాలని ఇఒ కోరారు. లడ్డూప్రసాదాలు, ఇతర నైవేద్యాల పవిత్రత, దైవత్వాన్ని పున రుద్దరింపజేసేందుకు సోమవారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని బంగారుబావిచెంత ఉన్న యాగశాలలో వైఖానస ఆగమోక్తంగా శుద్ధి, శాంతి హోమాలను టిటిడి నిర్వహించింది. ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆగమసలహాదారుడు మోహనరంగాచార్యులు, 8మంది ఆగమపండితులు, రుత్వికులతో ఈ శాంతి హోమం ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు చేపట్టారు. యాగశాలలో సంకల్పం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, వాస్తు హోమం, కుంభప్రతిష్ట, పంచగవ్య ఆరాధన తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం కుంభప్రోక్షణ నిర్వహించి, విశేష నైవేద్యం సమర్పించారు. సాయంత్రం 6గంటలకు దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు తమతమ ఇళ్ళల్లో దీపారాధనచేసి క్షమామంత్రాలైన "ఓంనమో నారాయణాయ, ఓంనమో భగవతే వాసుదేవాయ, ఓం నమో వేంకటేశాయ" అంటూ పఠించి శ్రీవారి అనుగ్రహం పొందారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ప్రధాన అర్చకులు గోవింద రాజదీక్షితులు, కృష్ణశేషాచలదీక్షితులు, ఆగమ సలహాదారులు రామకృష్ణదీక్షితులు, సీతారామదీక్షితులు, వేదపారాయణదారులు పాల్గొన్నారు. అనంతరం ఆలయం వెలుపల బూందీపోటు, లడ్డూపోటు, లడ్డూవితరణశాల, నెయ్యినిల్వ ట్యాంకర్లు, ఉగ్రాణంలో పంచగవ్యప్రోక్షణ చేసి గత తప్పిదాలను దోషాలను పోగొట్టాలని వేడుకున్నారు.

## నేను తప్పుచేసి ఉంటే..

### దేవుని చెంత మాజీ చైర్మన్ కరుణాకరర్‌రెడ్డి ప్రమాణం

### - అడ్డుకున్న పోలీసులు



**తిరుమల,సెప్టెంబర్ 23ప్రభాత వార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ప్రియ భక్తుడిగా.... దైవచింత కలిగిన సేవకుడిగా టిటిడి బోర్డులో రెండు సార్లు చైర్మన్‌గా, మూడు సార్లుపాలకమండలి సభ్యుడుగా సేవలందిం చాననని, తానుగానీ తప్పుచేసి ఉంటే నేను నాకుటుం బం సర్వనాశనం అయిపోవాలని మాజీ టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఉత్కంఠ నడుమ ప్రమాణం చేశారు. పవిత్ర లడ్డూప్రసాదం తయారీలో తప్పు జరిగి ఉంటే సర్వనాశనం అయిపోతాం అని ఘాటుగా వ్యాఖ్యానించారు. స్వామిచెంత సేవకుడిగానే తాను సే వలందించానని, సామాన్యభక్తులకే అదిక ప్రాధాన్యతనిచ్చానన్నారు. ఇటీవల లడ్డూప్రసాదాల తయారీలో నెయ్యికల్తీ జంతువుల కొవ్వునూనె వాడారనే వివాదంపై ఆయన సోమవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. తన అనుచరులతో కలసి జోరువానలోనూ స్వామివారి పుష్కరిణిలోకి దిగి స్నానమాచరించారు. తడిబట్టలతోనే ఆలయం ముందు వచ్చి శ్రీవారికి నమస్కరించారు. తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి, కుమారుడు భూమన అభినయ్‌రెడ్డి, వైసిపి కార్యకర్తలతో కలసి వచ్చిన ఆయన అక్కడ నుండి అఖిలాండం వద్దకు చేరుకున్నారు. కొబ్బరికాయకొట్టి చేతిలో కర్పూరహారతితో స్వామివారి ఆలయం ఎదురుగా నిలబడి ప్రమాణం చేశారు. మహామూర్తి శరణాగతి తండ్రి... సర్వ జగద్రక్షకుడు అయిన వేంకటేశ్వరస్వామి లడూ ప్రసాదాలపై వస్తున్న ఆరోపణలపై కొద్ది రోజులుగా నా మనసు కలతచెందింది. ఇక్కడ క్షుద్రరాజకీయాలు మాట్లాడటం నిషేధం, అపచారం. అయితే ఆలయంలో అత్యంత పవిత్రమైన ప్రసాదాలు, లడ్డు విషయంలో కలంకితమైనది అని కలుషితరాజకీయ మనుష్యులు అత్యంత దారుణంగా ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించడంతో అక్కడే ఉన్న తిరుమల పోలీసులు వెంటనే స్పందించారు, రాజకీయ వ్యాఖ్యలు చేసిన కరుణాకర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. తిరుమల డిఎస్పీ విజయశేఖర్, 1టౌన్ సిఐ విజయకుమార్, పోలీసులు, టిటిడి విజిలెన్స్ అధికారులు కరుణాకర్‌రెడ్డిని అక్కడ నుండి పంపివేశారు. ఆయన గోవిందా...గోవిందా అంటూ అక్కడ నుండి అనుచరులతో కారులో వెళ్ళిపోయారు. చివరకు తిరుపతి అలిపిరి గరుడవిగ్రహం వద్ద మీడియాతో మాట్లాడటానికి పోలీసులు అనుమతించలేదు. తీరా ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఈరోజు సాయంత్రం స్వామివారికి తప్పులు ఉంటే నాశనం అయిపోవాలని వేడుకున్నానని, ఎలాంటి రాజకీయవ్యాఖ్యలు చేయలేదని అన్నారు. అయితే కల్తీనెయ్యి ఆరోపణలపై కరుణాకర్‌రెడ్డి సెంటిమెంట్‌గా ప్రమాణం చేశాడనేది భక్తుల్లో వ్యాఖ్యలు వినిపించాయి.

## డాక్టర్ పైడిపాల రచించిన అక్షరశిల్పి ఆత్రేయ ఆవిష్కరణ



డాక్టర్ పైడిపాల రచించిన అక్షరశిల్పి ఆత్రేయ ఆవిష్కరణ దృశ్యం

**విజయవాడ.సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత రచయిత, విమర్శకుడు డాక్టర్ పైడిపాల మనస్సు కవి ఆత్రేయపై రచించిన అక్షర శిల్పి ఆత్రేయ పుస్తకావిష్కరణ విజయవాడ ఐలాపురం సభా ప్రాంగణంలో జరిగింది. పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, చలనచిత్ర దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, పుస్తక స్వీకర్త డాక్టర్ యండ్లూరి రామసుబ్బారెడ్డి, రెంటాల జయదేవ్, కొల్లూరు పాల్గొని ఆత్రేయ రచన పటిమను శ్లాఘించారు. ఆత్రేయ సాహిత్యాన్ని విశ్లేషిస్తూ వ్యాససంపుటి రాసిన పైడిపాలను ప్రసంసించారు. ఆత్రేయ రచనల్లో ఆర్ద్రత, అభ్యుదయం, విరహం, ప్రేమతో పాటు అనేక నవ్యాంశాలుంటాయన్నారు. ఆయనపై పైడిపాల లోతైన పరిశీలన చేసారన్నారు. ఆయన రచనల్లో అభ్యుదయంశాలు అంతర్లీనంగా ఉంటుం దన్నారు.

ఆత్రేయ రచన లెన్నింటినో శ్రీశ్రీ రాసారనే అభిప్రాయపడిన సందర్భాలున్నాయన్నారు. ఆత్రేయ కవిత్వం అజరా మరం అన్నారు. ఆత్రేయ రాసిన అనేక గీతాలు ఇప్పటికి పాటల పెదాలపై పల్లవిస్తుంటాయన్నారు. న ˇవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ, కందికొండ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యత్వం మాటున చీకటిలోకి నెట్టేసారు

### - మాజీ ఎంపి మోపిదేవి వెంకటరమణ - టిడిపిలో చేరతామని వెల్లడి

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజ్యసభ సభ్యత్వంపై తనకు ఆసక్తి లేదని మాజీ ఏంపీ మోపిదేవి వెంకటరమణ స్పష్టం చేసారు. తనను మాజీ సీఎం జగన్ నాలుగేళ్ళు రాజ్యసభ సభ్యత్వం మాటున చీకటిలోకి నెట్టెసారన్నారు. కనీసం నియోజకవర్గం ప్రజలకు కుడా అభివృద్ధి పనులు చేయలేకపోయానన్నారరు. నలుగురికి సీట్లు ఇప్పించే స్థాయి నుంచి గత ఎన్నికల్లో సీటు తెచ్చుకోలేని స్థితికి వైకాంగ్రెస్ పార్టీలో దిగజార్చారన్నారు. విజయవాడలోని ఓ ప్రైవేటు సభా ప్రాంగణంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మత్స్యకార సామాజిక వర్గ నేతలతో ఆత్మీయ సమావేశ: నిర్వహించారు. ఈ సమావేశంలో మోపిదేవి మాట్లాడుతూ ఇన్నేళ్ళు బాధ్యతగా రాజకీయాలు చేసానన్నారు. పార్టీ మారే నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని ఊహించలేదన్నారు. మాజీ సీఎం జగన్‌తో నా ప్రయాణం ఏలా సాగిందో అందరికి తెలుసు, కొన్ని సందర్భాల్లో అధికారంలో ఉన్నమా ? ప్రతిపక్షంలో ఉన్నామో అని ప్రశ్నించుకున్నాను. ఇంత వరకు ఒకరితో వేలెత్తి చూపించు కోవడంలేదు, ఎన్నికల్లో టికెట్ ఇవ్వలేదన్నారు. రాజ్యసభ సభ్యత్వంపై నాకతం ఆసక్తి లేదు, ప్రజల్లో ఉండా ల నుకున్నాను. జగన్‌తో ఇంత దూరం ఏర్పడిన తరు వాత ఆయన నాయత్వంలో పని చేయడం సరికాదని ఎన్నికల ముందే పార్టీ మార దమను కున్నాను. పార్టీకి ద్రోహం చేసినట్లు అవుతుందని ఆగాను. పార్టీ నిల బెట్టిన అభ్యర్ధి కోసం ఎన్నికల్లో కష్టపడ్డాను, కష్టపడి ఈ స్థాయికొచ్చాక రాజకీయాల్లోంచి వైదోలగడం సరికాదని ఆలోచించుకొని తెలుగుదేశం పార్టీలో చేరతానని ఢిల్లీలో చెప్పాను, మీ నిర్ణయం చెప్పాలనా ఈ సమావేశం నిర్వహించామన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మత్స్యకారుల పిల్లల కోసం గురుకులాలు, 55 ఏళ్ళకు పింఛన్ ఇప్పించిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. మత్స్యకార సామాజిక వర్గాన్ని స్వర్ణయుగంలోని తీసుకెళ్తామన్నారు. అమరావతిలో ఎకరం స్ధలంలో మత్స్యకార భవనాన్ని నిర్మిస్తామన్నారు. వైకాంగ్రెస్ పార్టీలో శాసనమండలి పదవి ఇచ్చినా సమస్యలు తీర్చే అవకాశం మాత్రం ఇవ్వలేదని మాజీ ఎంఎల్‌సీ కర్రి పద్మశ్రీ అన్నారు. ఈ సమావేశంలో మోపిదేవి వెంకటరమణను ఘనంగా సత్కరించారు.



మాజీ ఎంపీ మోపిదేవి వెంకటరమణను సన్మానిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

## మానవ అక్రమ రవాణాపై 26,27 తేదీలలో విజయవాడలో సదస్సు

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త ప్రతినిధి:** మానవ అక్రమ రవాణాపై ఈ నెల 26,27 తేదీలలో నేషనల్ కన్సల్టేషన్ ఆన్ సైబర్-ఎనేబుల్డ్ హ్యూమన్ ట్రాఫికింగ్ అంశంపై రెండు రోజుల పాటు సదస్సు నిర్వహించనున్నట్లు రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ప్రజ్వల స్వచ్ఛంధ సంస్థ సంయుక్త అధ్వర్యంలో విజయవాడ నోవాటెల్ హోటల్‌లో ఈ నెల 26,27 తేదీలలో నిర్వహించే ఈ సదస్సుకు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరుకాను న్నారు. మానవ అక్రమ రవాణా నిరోధక చర్యలపై పోలీస్, ప్రాసిక్యూటర్స్, జ్యుడిషియల్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు వారి వారి అభిప్రాయాలను ఈ సదస్సులో తెలియచేసి, కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నారని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్వల్ప మార్పులతో తెలుగు రాష్ట్రాల రైల్వే వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ల బదలీలు

### - పెండింగ్ కేసులతో సహా అప్పగించాలని..

### - తక్షణమే రిలీవ్ చేయాలని సంబంధిత ఉన్నతాధికారులకు ఆదేశం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** తెలుగురాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వేలో వివిధ డివిజన్లలో పని చేస్తున్న పలువురు చీఫ్ స్టాఫ్ వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్లను బదిలీ చేస్తూ సంబంధిత జోనల్ ఉన్నతాధజకారులు ఉత్తర్వులు జారీ చేశారు. వారి ఆధీనంలో ఉన్న, పరిష్కారం అయిన, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను, ఫైళ్లను సైతం స్వాధీనం చేసుకుని తక్షణం బదిలీ అయిన వారిని రిలీవ్ చేయాలని ఆదేశించారు. బదిలీలైన చీఫ్ స్టాఫ్ వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్లు.. జోనల్ ప్రధాన కేంద్రంలో పిసిపిఓ కార్యాలయంలో చీఫ్ ఎస్‌డబ్ల్యూఐగా పని చేస్తున్న వి. సుబ్రహ్మణ్యంను సికింద్రాబాద్ డివిజన్‌కు, పని చేస్తున్న పి.నాగవర్ధనిని హైదరాబాద్ డివిజన్‌కు బదిలీ చేశారు. గుంతకల్లు సీనియర్ డిపిఓ కార్యాలయంలో పనిచేస్తున్న నాందేడ్ డివిజన్‌కు బదిలీ అయిన మీనాకుమారి, ఖాదర్ వలీలను ప్రస్తుతం విజయవాడ డివిజన్‌కు బదిలీ చేసి సర్దుబాటు చేశారు. జోనల్ కేంద్రంలోని రైల్వే శిక్షణా సంస్థలో పని చేస్తున్న సిహెచ్ పద్మ రాజును సికింద్రాబాద్ డివిజన్‌కు, నాందేడ్ డివిజన్‌లో పని చేస్తున్న రవీంద్ర గైక్వాడ్‌ను గుంతకల్లు డివిజన్‌కు, సికింద్రాబాద్ డివిజన్‌లో పని చేస్తున్న పి.శ్రీనివాసులును జోనల్ రైల్వే శిక్షణా సంస్థకు, పద్మరాజు, రవీంద్ర గైక్వాడ్, పి.శ్రీనివాసులుల బదిలీని డిసెంబర్‌లో జరగనున్న రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల వరకు వీరిబదిలీని నిలుపుదల చేస్తారు.

వార్త

జీవితంలో విజయం సాధించాలంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.

-ఖలీల్ జీబ్రాన్

# పెరుగుతున్న ఆత్మహత్యలను నిరోధించలేమా?

***ఆత్మహత్యల ద్వారా మరణించే వ్యక్తులలో 50 నుండి 90 శాతం మంది ఒత్తిడి, ఆందోళన, బైపోలార్ డిజార్డర్ వంటి మానసిక వ్యాధులతో కూడా బాధపడుతున్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి. భారతదేశం తన జాతీయ ఆత్మహత్య నిరోధక వ్యూహాన్ని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ 21నవంబర్ 2022న మొదటి ఆత్మహత్యనిరోధక విధానాన్ని ప్రారంభించింది. 2025నాటికి సమర్థవంతమైన నిఘాయంత్రాంగాలను ఏర్పాటు చేయడం, 2027 నాటికి ప్రతి జిల్లాలో మానసిక ఆరోగ్య కార్యక్రమం ద్వారా ఆత్మహత్య నిరోధక సేవలను ఏర్పాటు చేయడం, అన్ని విద్యాసంస్థలలో 2030నాటికి మానసిక ఆరోగ్యపాఠ్యాంశాలను చేర్చడంద్వారా 2030నాటికి ఆత్మహత్య మరణాలను 10శాతం తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది.***

**దుంగ జయరాం**

మహారాష్ట్ర థానేలో 28యేళ్ల సివిల్ సర్వీసెస్ ఔత్సాహికుడు భవనంలోని ఎనిమిదో అంతస్తుల నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడనే వార్త అందరిని కలచివేసింది. నేడు భారతదేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద ప్రజారోగ్య సంక్షోభం ఆత్మహత్య యువతలో మరణానికి ఇది ప్రధాన కారణం. ఆత్మహత్య అనేది సంక్లిష్టమైన మానవ ప్రవర్తన. మనదేశంలో ప్రతి యేడాది లక్షల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశ చరిత్రలో 2022లో అత్యధికంగా 1,70,924 ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఈ విషయాన్ని 4 డిసెంబరు 2023న జాతీయ నేర గణాంక సంస్థ (నేషనల్‌క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) విడుదల చేసిన తాజా నివేదిక తెలిపింది. 2021తో పోలిస్తే ఇది4.2శాతంఅధికం. ఇదేకాలంలో ఆత్మహత్యల రేటు కూడా 3.3శాతం పెరిగింది. సంవత్సరంలో ప్రతి లక్ష జనాభాకు ఆత్మహత్యలు చేసుకున్న వారి సంఖ్యను ఆత్మహత్యల రేటుగా పిలుస్తారు. ఇది 2022లో 12.4గాఉంది. ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో విద్యార్థులు, రైతులు కూడా ఉంటున్నారు. 2022లో వ్యవసాయ రంగంలో 5,207 మంది రైతులు, 6,083 మంది వ్యవసాయ కార్మికులు మన దేశంలో ఆత్మహత్య చేసుకున్నారు. దేశంలోని మొత్తం ఆత్మహత్య బాధితుల్లో వీరి శాతం 6.6శాతంగా ఉంది. 22,746 (13.3శాతం) ఆత్మహత్యలతో మహారాష్ట్ర మొదటిస్థానంలో ఉండగా తమిళనాడు 19,834 (11.16శాతం), మధ్యప్రదేశ్ 15,386 (9.0శాతం) కర్ణాటక 13,606 (8.0శాతం) పశ్చిమబెంగాల్ 12,669 (7.4 శాతం)లతో తరువాత నాలుగవ స్థానాలలో నిలిచాయి. సగానికిపైగా ఈ ఐదు రాష్ట్రాలలో నమోదవ్వగా మిగిలిన సగం23 రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాల ఖాతాల్లోకి వెళ్లాయి. మన తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ 9980 (5.8శాతం)తో ఏడవ స్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ 8908 (5.2 శాతం)తో 9వ స్థానంలోఉంది. ఆత్మహత్యల రేటులో 43.1మంది మరణాలతో సిక్కిం ప్రథమ స్థానంలో ఉండగా అండమాన్ నికోబార్ 42.8, పుదుచ్చేరి రెండవ, మూడవ స్థానాలలోను, తెలంగాణ 26.3, ఆంధ్రప్రదేశ్ 16.8మరణాలతో వరుసగా ఆరు, పధ్నాలుగు స్థానాల్లో ఉన్నాయి. చివరిస్థానంలో బీహార్ 0.6తో ఉంది. 2022లో జరిగిన మొత్తం ఆత్మహత్యలలో 18నుండి30 సంవత్సరాల వయస్సుగల యువకులు 35శాతం ఉన్నారు. ఇది అత్యధిక వాటా 30నుండి45సంవత్సరాల వయస్సుగల పెద్దలు 32 శాతం ఉన్నారు. 2021నుండి 2022 మధ్యకాలంలో ఆత్మ



హత్యలు మిజోరంలో 54.5శాతం అత్యధికంగా పెరిగాయి. తరువాత జమ్మూకాశ్మీర్‌లో 30.8శాతం, జార్ఖండ్‌లో 19.5 శాతం పెరిగాయి. ఈ శాన్యప్రాంతంలోని పొరుగున ఉన్న మణిపూర్‌లో అత్యధికంగా 46.9శాతం క్షీణత నమోదైంది. పెద్ద రాష్ట్రాలలో హిమాచల్‌ప్రదేశ్‌లో నివేదించబడిన ఆత్మహత్యలలో గణనీయమైన తగ్గుదల ఉంది. 2021 నుండి 2022మధ్య 28శాతం తగ్గింది. బీహార్, పశ్చిమ బెంగాల్, పంజాబ్‌లలో ఆత్మహత్యలు వరుసగా 15శాతం, 6.2శాతం, 6.1శాతం తగ్గాయి. మొత్తం ఆత్మహత్యల సంఖ్య యేటా రెండు శాతం పెరిగితే, విద్యార్థుల ఆత్మహత్యలు నాలుగు శాతం పెరిగాయని ప్రతిష్టాత్మక ఐసి3 సంస్థ తెలిపింది. 2022లో బలవంతంగా ప్రాణాలు తీసుకున్న విద్యార్థుల సంఖ్య 13,044గా ఉంది. ఈ సంఖ్య ముందరి యేడాది 6,654, అత్యధిక విద్యార్థుల ఆత్మహత్యలతో మహారాష్ట్ర 1764అగ్రస్థానంలో ఉండగా, తమిళనాడు 1416, మధ్యప్రదేశ్ 1340, ఉత్తరప్రదేశ్ 1060, జార్ఖండ్ 824 తర్వాతిస్థానాల్లో ఉన్నాయి. దేశంలో జరిగిన మొత్తం విద్యార్థుల ఆత్మహత్యల్లో ఏకంగా 49 శాతం ఈ ఐదురాష్ట్రాలలో జరగడం గమనార్హం. అపఖ్యాతిపాలైన కోటా కోచింగ్ సిటీతో రాజస్థాన్ 571మంది విద్యార్థుల ఆత్మహత్యలతో పదోస్థానంలోఉంది. 31.7శాతం కుటుంబ సంబంధిత సమస్యలు, 18.4 శాతం శారీరక మానసిక ఆరోగ్య సమస్యలు, 4.8 శాతం వివాహ సంబంధిత ఆందోళనలు, 4.5 శాతం ప్రేమ వ్యవహారాలు, 4.1 శాతం రుణభారం దివాలా, 1.9 శాతం ఉపాధి లేమి, 1.2 శాతం పరీక్షలలో వైఫల్యం, 1.2 శాతం వృత్తిపరమైన సమస్యలు, 1.2శాతం ఆప్తుల మరణాలు, 1.1 శాతం ఆస్తి తగాదాలు, 0.8 శాతం పేదరికం, 0.5 శాతం సామాజిక అపఖ్యాతి, 0.5 శాతం అక్రమ సంబంధాలు, 0.2 శాతం నపుంసకత్వం లేదా వంధ్యత్వం, 10.4శాతం తెలియని, 10.7శాతం ఇతర కారణాలతో తనువు చాలిస్తున్నారు. వరకట్న సంబంధిత కారణాల వల్ల స్త్రీలలో ఆత్మహత్య మరణాలు పురుషుల కంటే ఎక్కువగా ఉన్నాయి. మొత్తం ఆత్మహత్యలలో దాదాపు 77శాతం వృత్తిపరమైన వర్గాలలో జరుగుతున్నాయి. ఆత్మహత్యల ద్వారా మరణించే వ్యక్తులలో 50 నుండి 90 శాతం మంది ఒత్తిడి, ఆందోళన, బైపోలార్ డిజార్డర్ వంటి మానసిక వ్యాధులతో కూడా బాధపడుతున్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి. భారతదేశం తన జాతీయ ఆత్మహత్య నిరోధక వ్యూహాన్ని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమమంత్రిత్వశాఖ 21నవంబర్ 2022నమొదటి ఆత్మహత్యనిరోధక విధానాన్ని ప్రారంభించింది. 2025నాటికి సమర్థవంతమైన నిఘాయంత్రాంగాలను ఏర్పాటు చేయడం, 2027 నాటికి ప్రతి జిల్లాలో మానసిక ఆరోగ్య కార్యక్రమం ద్వారా ఆత్మహత్యనిరోధక సేవలను ఏర్పాటుచేయడం, అన్ని విద్యాసంస్థలలో 2030నాటికి మానసిక ఆరోగ్య పాఠ్యాంశాలను చేర్చడం ద్వారా 2030నాటికి ఆత్మహత్య మరణాలను 10శాతం తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. ●

# రాక్షసక్రీడను నియంత్రించలేమా?


ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. వికృతరూపం దాల్చిన ఈ ర్యాగింగ్‌కు ఎందరో అమాయక విద్యార్థులు బలైపోతున్నారు. వీటిలో కొన్ని మాత్రమే వెలుగులోకివస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక, వారిలో వారు కుమిలిపోతుంటే మరికొందరు ఆత్మహత్యలు చేసుకోవడానికి వెనుకాడడం లేదు. ఇన్నేళ్లుగా ఇంతగా సాగుతున్నా ర్యాగింగ్ కారకులపై పాలకులు నిర్దిష్టమైన చర్యలు తీసుకొని నిరోధించలేకపోతున్నారు. ఇలాంటి సంఘటనలు స్పష్టమైనసాక్ష్యాలతో వెలుగుచూసినప్పుడు కూడా వాటిని న్యాయస్థానం ముందుపెట్టి కారకులకు శిక్ష వేయించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతున్నది. ర్యాగింగ్ భూతాన్ని అణచివేసేందుకు నాలుగైదు దశాబ్దాల క్రితమే చట్టం తీసుకువచ్చినా అది కాగితాలకే పరిమితమవుతున్నది. చట్టాలకు సామాన్యులు లోకువ అయితే సమర్థులకు చట్టాలు లోకువ అవుతున్నాయి. ఈ కారణంగా నిందితులు ఏదోరకంగా బయటపడగలుగుతున్నారు. అందులోనూ నిందితుల్లో ఎక్కువ శాతం రాజకీయ అండదండలున్న లక్ష్మీప్రసన్నుల పుత్రులు కావడం అధికారులు వారిజోలికి వెళ్లడానికి వెనుకాడుతున్నారే మోననిపిస్తున్నది. దీంతో ఎవరు ఏం చేసినా, ఎన్ని హెచ్చరికలు చేసినా భయం లేకుండాపోయి నిరాటంకంగా ర్యాగింగ్ జరుగుతున్నది. సీనియర్ల వేధింపులపై 2019- 21 మధ్యకాలంలో విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యుజిసి)కి అందిన ఫిర్యాదులు కొద్దిగా తగ్గినట్టు కన్పించినా అది కొవిడ్ విజృంభణ వల్లనేనని తెలుస్తు న్నది. 2022లో యుజిసికి దాదాపు పదకొండువందల ఫిర్యాదులు అందితే 2023 నాటికి అది పన్నెండువందల నలభైకి చేరుకుంది. ఫిర్యాదులు అంది నమోదు చేసిన ఈ ర్యాగింగ్ సంఘటనలు మాత్రమే యుజిసికి అందు తున్నాయి. తమ కాలేజీ గౌరవం కోసం, ఇతర కారణాల వల్లనో యాజమాన్యాలు ర్యాగింగ్ సంఘటనలను కప్పిపుచ్చుతున్నారనే ఆరోపణలను కొట్టివేయలేం. గతంలో విద్యాసంవత్సరం ఆరంభంలోనే ఇవి జరిగేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. యేడాదంతా ఎప్పుడుపడితే అప్పుడు జరుగుతూనే ఉన్నట్లు సమాచారం. అంతెందు కు వరంగల్ కాకతీయ వైద్యకళాశాల విద్యార్థిని ఆత్మ హత్య, వయనాడ్‌లోని వెట్నరి వైద్యవిద్యార్థి సిద్ధార్థ బలవన్మరణం జనవరి, ఫిబ్రవరి నెలలో జరిగినవే. ర్యాగింగ్ నియంత్రణ విషయంలో విద్యాసంస్థల యాజ మాన్యాలు, ప్రభుత్వాలు అంత కఠినంగా వ్యవహరించ డం లేదనిపిస్తోంది. గత ఆరేళ్లలో దేశంలో రెండు డజన్ల మందికిపైగా మెరికల్లాంటి విద్యార్థులు ఈ రాక్షస క్రీడకు బలయైపోయారు. కొందరు ఏకంగా చదువులకు స్వస్తి చెప్తున్నారు. ఈ ర్యాగింగ్ అనేది ముందుగా కేవలం ఇంజినీరింగ్, మెడికల్ లాంటి ప్రొఫెషనల్ కాలేజీల్లో 19వ శతాబ్దం ఆరంభంలోనే మొదలైనట్లు చెప్తారు. ఇది రానురాను అన్ని కళాశాలలకు పాకింది. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ కాలేజీలో అడుగు పెట్టిన విద్యార్థులకు బెరుకు భయం పోగొట్టుకోవడానికి చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం. ఆరంభ దశలో అంతవరకే పరిమితమైనా అది శృతిమించి కొందరి విద్యార్థులకు ప్రాణాంతక విద్యుత్‌కేళిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేత మనుసులు తట్టుకోలేకపోతున్నాయి. అశ్లీలసాహిత్యం నీలిచిత్రాలు, మత్తు పదార్థాలు, ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమానుషత్వం పరాకాష్ఠకు చేరుకున్నది. తెలుగు రాష్ట్రాల్లో కూడా మెరికల్లాంటి విద్యార్థులు ఎందరో దీనికి బలైపోయారు. అకారణంగా ఎంతో భవిష్యత్ ఉన్న తమపిల్లలను కోల్పోయిన ఆ కుటుంబాలకు గర్భశోకం ఎలా తీరుతుందో ఒక్కసారి ఆలోచించాలి. వివేచణ, విచక్షణాజ్ఞానం కోల్పోయి అరాచక అకృత్యాలకు పాల్పడుతూ ర్యాగింగ్ పేరుతో హింసించే వారిని విద్యార్థులంటే విద్యా ర్థుల లోకానికే అగౌరవం. ర్యాగింగ్‌ను అదుపు చేయడాని కి ప్రభుత్వం ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. చర్చలు, తర్జనభర్జనలు ఎన్నోసార్లు జరిగాయి. మితిమీరుతున్న ఈ విషసంస్కృతిని నిరోధించేందుకు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకు వచ్చింది. 1997 మార్చి 18న రాష్ట్ర శాసనసభ ఆమో దించిన ఈ ర్యాగింగ్ చట్టం ప్రకారం వేధింపులకు గురి చేసినవారికి ఆరునెలలు జైలుశిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధించవచ్చు. కిడ్నాప్ చేసినా, లేక ఇతర అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువు అయినా ఐదేళ్ల జైలుతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. మరణానికి కారకులైనా, ఆత్మహత్యకు ప్రేరేపించినా జీవితకాలం లేదా పదేళ్ల జైలుతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. వీటన్నింటిని మించి ర్యాగింగ్ చేసిన విద్యార్థులను ఆయావిద్యాసంస్థల నుంచి తొలగించడమేకాక, వారిని మరొక చోట ఎక్కడా చేర్చుకోరాదని ప్రకటనలో పేర్కొంది. చట్టమైతే చేశారు. కానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలు చేసే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లోపించింది. దేశమంతా ఇదే పరిస్థితి ఉంది. అందుకే ఈ రాక్షసక్రీడ యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. శిక్షల శాతాన్ని పరిశీలిస్తే ఏమేరకు చట్టం అమలవుతున్నదో స్పష్టమవుతుంది. రాజకీయాలకు అతీతంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకోగలిగితేనే ర్యాగింగ్‌కు పాల్పడిన వారికి, ప్రోత్సహించేవారికి తిరుగులేని హెచ్చరికలు అందించగలుగుతాం. ఈ ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలగలుగుతాం. ఆ దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు, కేసులు అన్నీ నిష్ప్రయోజనమే.

దూరంగా ఏముందో ఆలోచన చేయనివారికి, సమీపంలోనే ప్రమాదం కాచుకుని ఉంటుంది.



హెచ్.లాంగ్‌ఫెలో

నీవెవరినో చూసి అనుకరించాలనుకునే కంటే నీకు నీవు సహజంగా ఉండటం ఎంతో శ్రేయోదాయకం.



బెర్నార్డ్ షా

# అతిశీ సమర్థతకు దక్కిన అరుదైన గౌరవం



డాక్టర్ తిరుణహరి శేషు

ఎమ్మెల్యే అయిన నాలుగు సంవత్సరాలకి, మంత్రి అయిన 18 నెలలకే ఢిల్లీఎనిమిదవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 43 సంవత్సరాల ఉన్నత విద్యావంతురాలు అతిశీ మర్లేనా సింగ్ దేశవ్యాప్తంగా వార్తలలో నిలిచారు. దక్షిణ ఢిల్లీలోని కల్కాజి శాసనసభ నియోజకవర్గం నుండి 2020లో ఆమ్ ఆద్మీపార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన అతిశీ ఢిల్లీ లిక్కర్ కుంభ కోణంలో అరెస్టు అయిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా స్థానంలో విద్యాశాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే తన పనితీరుతో అటు ప్రజల్లోనూ, ఇటు పార్టీలోను కీలకనేతగా ఎదిగారు. అదే లిక్కర్ కుంభకోణంలో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కూడా అరెస్ట్ అయి తీహార్ జైల్లో ఉన్న సందర్భంలో ప్రభుత్వ పాలనలో కీలకంగా వ్యవహరించిన అతిశీ తన సమర్థతను నిరూపించుకున్నారు. లిక్కర్ కుంభకోణంలో కేజ్రీవాల్‌కి సుప్రీంకోర్టు బెయిల్ ఇస్తున్న సందర్భంలో పెట్టిన కండిషన్స్‌తో కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా కొనసాగలేని నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ కేజ్రీవాల్ స్థానంలో అతిశీని లెజిస్లేటివ్ పార్టీనేతగా ఎన్నుకోవడం అతిశీ ఢిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం తన సమర్థతకు దక్కిన అరుదైన గౌరవంగానే భావించాలి. అతిశీ ఆమ్ ఆద్మీపార్టీలో కార్యకర్తస్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారు. ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీలో 2015లో రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అతిశి అప్పటి విద్యాశాఖ మంత్రి మనీష్ సిసోడియాకి సలహాదారుగా పని చేసే సమయంలోనే ఢిల్లీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో సంస్కరణలు ప్రారంభించింది. ఢిల్లీలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఆరోగ్య రంగంలో మొహల్లా క్లినిక్‌లు(బస్తీ దవాఖానలు) మురికివాడలలో ప్రజలకు మౌలిక వసతులకల్పన,



ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ

మహిళలకి ఆర్టీసీబస్సులలో ఉచిత ప్రయాణం, మహిళలకు నెలకి వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయంలాంటి పథకాల రూపకల్పనలో అతిశీ క్రియాశీల కంగా వ్యవహరించారు. ఢిల్లీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనలో అతిశీ భాగస్వామ్యమే తనని ఒక పాపులర్ నాయకురాలుగా నిలబెట్టింది. ఢిల్లీమోడల్ దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందటంలో అతిశీ కృషితనని ఒకసమర్థవంతమైన నాయకురాలుగా నిలబెట్టింది. విద్యా, ప్రజాపనులు, పర్యాటక, స్త్రీ శిశుసంక్షేమంలాంటి కీలకమైన శాఖల నిర్వహణలో అతిశీ తనదైన ముద్రవేసిందనేచెప్పాలి. పోటీచేసిన మొదటి ఎన్నికలలోనే 2019తూర్పు ఢిల్లీ లోక్‌సభ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి గౌతమ్ గంభీర్ చేతిలో ఓటమి ఎదురైనా 2020శాసనసభ ఎన్నికలలో విజయంసాధించి అంచెలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఆమె సమర్థత, పనితీరుకి నిదర్శనం. సునీతా కేజ్రీవాల్, గోపాల్ రాయ్, కైలాష్ గెహ్లాట్, సోమనాథ్‌భారతి లాంటి వాళ్లని కాదని ముఖ్యమంత్రిగా అతిశీకి అవకాశం ఇవ్వటంతో కేజ్రీవాల్ బిజెపికి గట్టిసవాలే విసిరారని చెప్పాలి. గతంలో నితీష్ కుమార్ బీహార్‌లో జితిన్ రామ్‌మాంజితో చేసిన ప్రయోగం హేమంత్ సోరెన్ జార్ఖండ్‌లోచంపయ్ సోరెన్‌తో చేసిన ప్రయోగం విఫలమైన నేపథ్యంలో అతిశీతో ఢిల్లీలోకేజ్రీవాల్ చేసిన ప్రయోగం ఎంతవరకు విజయవం తమవుతుందనే చర్చ రాజకీయవర్గాలలో జరుగుతుంది. షెడ్యూల్ ప్రకారంగా 2025ఫిబ్రవరిలో ఢిల్లీశాసనసభ ఎన్నికలు జరిగే వరకు అంటే మరొక నాలుగు నెలలు అతిశీ ఢిల్లీకి ముఖ్యమంత్రిగా పనిచేసే అవకాశం ఉంటుంది. ప్రజాసమస్యలపైన తక్షణమే స్పందిస్తారనే పేరున్న అతిశీ ఈ నాలుగునెలలో తనమార్క్ పాలనను అందిస్తారనటంలో సందేహంలేదు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాతపార్టీకి విధేయురాలుగా కేజ్రీవాల్‌కి నమ్మినబంటుగా మళ్లీ కేజ్రీవాల్‌ని ఢిల్లీకి ముఖ్యమంత్రిగా చేయటమే మా కర్తవ్యం అనిచెబుతూ ఢిల్లీ ప్రజలకు మరింత మంచిపాలన అందిస్తామనే హామీని కూడా ఇచ్చారు. దేశంలో ఉన్న 28రాష్ట్రాలలో మమత బెనర్జీ, అతిశీలు మాత్రమే మహిళా ముఖ్యమంత్రులుగా పనిచేస్తున్నారు. షీలా దీక్షిత్, సుష్మాస్వరాజ్ తర్వాత ఢిల్లీ పాలనా పగ్గాలు చేపట్టిన అతిశీకి రాబోయే రోజులలో అనేక సవాళ్లు ఎదురుకాబోతున్నారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంతో ప్రతిష్ట మసకబారిన ఆమ్‌ఆద్మీపార్టీని రాబోయేశాసనసభ ఎన్నికలలో గెలిపించే పాలనాపరమైన నిర్ణయాలు తీసుకోవడంతోపాటుప్రతిపక్షాల నుండి వచ్చే విమర్శలను సమర్థవంతంగా ఎదుర్కొని పార్టీప్రతిష్టను నిలబెట్టే బాధ్యతఇప్పుడు అతిశీపైనే ఉన్నది. ఆక్స్‌ఫర్డ్‌లాంటి అత్యున్నత విద్యాసంస్థలో చదువుకున్న ఉన్నత విద్యావంతురాలైన అతిశీకిసవాళ్లు ఎదుర్కోవటంపెద్ద కాష్టంకాదనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ●

# ప్రజావాక్కు



## ఒక దేశం ఒకే ఎన్నిక

కేంద్రప్రభుత్వం ఒకదేశం, ఒకే ఎన్నికల విధానానికి అంగీకారం తెలిపింది. అది చట్టమై, కార్యరూపం దాల్చడానికి మొదటిగా అవసరమైన కేబినెట్ ఆమోదం పొందింది. అయితే ఈదిశగా ఇది మొదటి అడుగు మాత్రమే. వాస్తవ రూపం పొందాలంటే చాలాదూరం, సమయం, కృషి అవసరమవుతాయి. నిజానికి దేశమంతా, రాష్ట్రాల, స్థానిక సంస్థలు సహాఎన్నికల్ని ఒకేసారి పూర్తి చేయాలనుకోవడం ఒక ఆదర్శం. అది ఆచరణలో పెట్టడానికి మాత్రం ఇప్పుడున్న వాతావరణం కానీ, సంసిద్ధత గానీ సరిపోదు. ఉదాహరణకి ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు. జమ్మూ కాశ్మీర్, హర్యానా, మహారాష్ట్రలకు ఒకేసారి జరపొచ్చు. కానీ పండుగలు, భద్రత పేరుతో మహారాష్ట్ర ఎన్నికల్ని ఎన్నికల సంఘం వెనక్కి పెట్టింది. మూడు రాష్ట్రాల ఎన్నికల నిర్వహణకే ముప్పయిసార్లు ఆలోచించాల్సి వస్తే దేశమంతా ఒకేసారి చేయగలగడం ఆలోచించగలమా?

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలి

ప్రకృతి వైపరీత్యాలకు తోడు ఫార్మాకంపెనీల్లో అకస్మాత్తుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వీటి దుష్పలితాలు భయంకరంగా ఉంటున్నాయి. ప్రాంతంఏదైనా కార్మికుల సంఖ్యను బట్టి లోపల ఫైర్ సేఫ్టీ పరికరాలు, అంబులెన్స్ అత్యవసర వైద్యం ఖచ్చితంగా ఉండాలి. ప్రమాదాల నివారణకు విధుల నిర్వహణలో ప్రత్యేక నిపుణత గలిగేటట్లు జాతీయ స్థాయి శిక్షణ ఇవ్వాలి. పరిహారం ఎంత ఇచ్చినా ప్రాణం కోల్పోయిన కార్మికుడి లోటు ఎవ్వరం తీర్చలేరు. కనుక యాజమాన్యాలు తగిన చర్యలు ఏర్పాటు చేసుకోవాలి.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## గెజిటెడ్ హోదా కల్పించాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఇటీవల కాలంలో గురుకులాలలో జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్‌పోస్టులను భర్తీ చేసింది. వీరికి గెజిటెడ్ హోదా ప్రభుత్వం కల్పించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్‌లకు గెజిటెడ్ హోదాకల్పించారు. కానీ గురుకులాలలో జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్స్‌కు కల్పించలేదు. గురుకుల లెక్చరర్స్‌లలో చాలా మంది డాక్టరేట్ పట్టభద్రులున్నారు. వారికికూడా గెజిటెడ్ హోదా కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

## నిరుపయోగంగా 'ఇ-దర్శన్' కేంద్రాలు

దేశవ్యాప్తంగా సుమారు 100కుపైగా ముఖ్య ప్రాంతాల్లో టిటిడీ ఆధ్వర్యంలో నిర్వహించబడిన 'ఇ-దర్శన్' కేంద్రాల ద్వారా ఆఫ్‌లైన్ విధానంలో దర్శనం, సేవ టికెట్‌లు, వసతి గదులు భక్తులు సులభంగా పొందేవారు. గత ఐదు సంవత్సరాలుగా వీటిని పూర్తిగా మూసివేయడం వలన భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. తిరుమల శ్రీవారిదర్శనానికి సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనం, ఆర్జిత సేవ టికెట్‌లు, వసతి గదులు బుకింగ్‌లను మూడు నెలల ముందుగానే ఆన్‌లైన్‌లో కేటాయించడంతో సామాన్యభక్తులు శ్రీవారి దర్శనానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. టిటిడి అధికారిక వెబ్‌సైట్, యాప్ ద్వారా స్వయంగా టికెట్‌లు బుక్ చేసుకోలేని భక్తులు బయట ఇంటర్నెట్ కేంద్రాలను సంప్రదించి అధికమొత్తంలో డబ్బులు చెల్లించి దర్శన టికెట్‌ల కోసం తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## ఊపిరిపీల్చుకుంటున్న శ్రీలంక

శ్రీలంక మళ్లీ ఊపిరిపీల్చుకుంటోంది. మళ్లీ కొత్త అడుగులు వేస్తోంది. లాటిన్ అమెరికా దేశాలలో లాగే ఇక్కడ కూడా ఎర్ర సూరీడు అందలం ఎక్కబోతున్న నేపథ్యంలో కొత్త ఆశలతో కొత్త ఆలోచనలతో తన ప్రయాణం సాగించడానికి శ్రీలంక ఎదురుచూస్తోంది. ఉక్కిరిబిక్కిరి అయిన ఆర్థికవ్యవస్థను, అందు వల్ల వచ్చిన జనబాహుళ్య వ్యతిరేకతను తిరిగి నమ్మకంగా మలుచుకోవడం అతిపెద్ద సవాల్. చైనా ఇచ్చిన అప్పుల ఊబిలో పడిన శ్రీలంక ఓడరేవును 99 యేళ్లపాటు లీజుకు ధారాదత్తం చేసి ఇప్పుడు బిత్తర చూపులు చూస్తోంది. ప్రజల నిర్ణయాల ఆధారంగా మాత్రమే ప్రభుత్వ పాలసీలు రూపకల్పన జరగాలి తప్ప విశృంఖల విచ్చలవిడితనం పనికిరాదు.

-భారత అవినాష్, జనగామ

## పెరిగిన మాతాశిశు మరణాలు

తెలంగాణ రాష్ట్రంలో మాతా శిశు మరణాలు అధికమైనవి అని వివిధ వర్గాలు తెలుపుతున్నాయి. దీనిపై ప్రభుత్వం నివేదిక తయారు చేసి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు నిర్లక్ష్యం వహించకుండా చూడాల్సిన బాధ్యత ఉంది. రవాణా సౌకర్యం లేని మారుమూల ప్రాంతాలకి వైద్యులను కేటాయించి గర్భిణీ స్త్రీలకు వైద్యపరమైన సూచనలుచేస్తూ నాణ్యమైన, వైద్యసదుపాయాలు కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం మాతాశిశు మరణాలరేటు తగ్గించేవిధంగా చర్యలు తీసుకోవాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

# ప్రకృతి విపత్తులు నేర్పుతున్న పాఠాలు



బోరెడ్డి అయోధ్యరెడ్డి

కొద్దిరోజుల క్రితం కురిసిన వర్షాలతో తెలుగు రాష్ట్రాలు వరదలతో అతలాకుతలం అయ్యాయి. కనీవినీ ఎరుగని రీతిలో ఒకేరోజు 40 నుంచి 50సెంటీమీటర్ల వరకు వర్షాలు కురిసి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలను ముంచెత్తడంతో పాటుగా, విజయవాడలో ప్రళయం సృష్టించాయి. ఈ వరదల కారణంగా లక్షలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఈ కుంభవృష్టి కారణంగా బుడమేరు పొంగి విజయవాడలో 2.76లక్షల మందిని ముంచివేసింది. ప్రజలు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారు. ఒక్కో కుటుంబం లక్ష నుంచి 10 లక్షల రూపాయల వరకు నష్టపోయింది. భద్రాచలం, మహబూబాబాద్‌లు ముంపు బారినపడి తెలంగాణలో రూ.9వేల కోట్లు నష్టం జరిగినట్టు తేలింది. దీనికి ప్రధాన కారణం అక్రమ కట్టడాలే. బుడమేరు కట్ట నుంచి వంద అడుగుల వరకు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టడంతో, నీరు ప్రవహించే దారిలేక విజయవాడ వరదలపాలైంది. సిడ్నీ, బెర్లిన్, న్యూయార్క్, లండన్ వంటి నగరాలు నదుల ఒడ్డునే ఉన్నా అక్కడ ఎప్పుడూ వరదలు రాలేదు. అందుకు కారణం అక్కడ నదులను ఆక్రమించి నిర్మాణలు చేపట్టకపోవడమే. మనిషి స్వార్థంతో ప్రకృతి నాశనమవుతున్నది. ఆ ప్రకృతి మనిషిపై తిరగబడి ప్రతీకారం తీర్చుకుంటున్నది. దాని ఫలితమే అతివృష్టి, అనావృష్టి. వాతావరణంలో విపరీతమైన మార్పులు విపరీతమైన వేడికి కారణమవుతున్నాయి. విచ్చలవిడిగా చెట్లు నరకడం, దానికి తోడు కాలుష్యాన్ని పెంచడం మనిషి చేస్తున్నాడు. ఇసుక దోపిడీ, గనుల దోపిడీ, విచ్చలవిడిగా భూకబ్జాలు పెరిగిపోయాయి. చెరువులు, నదులు, అడవుల కబ్జాలకు పాల్పడి ప్రకృతి వనరులను దోచుకుంటున్నారు. మానవుడి స్వార్థానికి అంతులేకుండా పోయింది. దీనికితోడు వాహనాలు, ఫ్యాక్టరీల ద్వారా విపరీతమైన కాలుష్యాన్ని వాతావరణంలోకి వదులుతున్నారు. దీని కారణంగా గ్లోబల్ వార్మింగ్ సంభవించి కరవు కాటకాలు ఏర్పడుతున్నాయి. ప్లాస్టిక్ కాలుష్యమనేది ప్రపంచానికి పెనుసవాల్‌గా తయారైంది. వాతావరణ మార్పుల కారణంగా దేశంలోని తీరప్రాంత నగరాలకు రానున్న కాలంలో భారీ ముప్పు పొంచి ఉన్నదని బెంగుళూరుకు చెందిన సెంటర్ ఫర్ స్టడీ సైన్స్ టెక్నాలజీ అండ్ పాలసీ (సీఎస్‌టీఈపీ) తెలిపింది. ఈ అధ్యయనం ప్రకారం 2030 నాటికి ముంబై 10శాతానికి పైగా మునిగిపోతుంది. కొచ్చిన్, ఉడిపి, మంగళూరు, విశాఖ, పూరీ నగరాలకు ముంపు ముప్పు ఉన్న దని ఈ అధ్యయనం తెలిపింది. పట్టణీకరణ పెరిగిన తరు వాత నగరాలలో భూకబ్జాలు విపరీతంగా పెరిగిపోయాయి. భూముల ధరలు విపరీతంగా పెరగటంతో స్మశానాలు, పార్కులు, నదులు, చెరువులు, ప్రభుత్వ భూములను ఇష్టానుసారం ఆక్రమించి అక్రమ నిర్మాణాలు కట్టడం ఎక్కువైపోయింది. ఎన్ని చట్టాలున్నా వాటిని పట్టించుకోకుండా నాలాలను ఆక్రమించి హైదరాబాద్ నగరంలో విపరీతంగా నిర్మాణాలు చేశారు. చెరువుల బఫర్‌జోన్ల ఆక్రమించి కట్టడంవల్ల వర్షాలు కురిసినప్పుడు ఆ నీరు చెరువుల్లోకి పోకుండా అడ్డంకులు ఏర్పడుతున్నాయి. దీని కారణంగా నగరంలో వర్షం పడితే రోడ్లు చెరువులుగా మారుతున్నాయి. అందుకే ఆక్రమణలతో నాశనమైపోయిన హైదరాబాద్ నగరాన్ని పున



రుద్ధరించటానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నడుం బిగించారు. రాజధాని నగర విస్తరణకు అనుగుణంగా ప్రజలకు విస్తృత సేవలందించేలా, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ (హైడ్రా)ను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జీహెచ్‌ఎంసీతో పాటు ఔటర్ పరిధివరకు దాదాపు 2050చదరపు కిలోమీటర్లు, 27 మున్సిపాలిటీలు, 33 పంచాయతీలతో పాటు స్వయం ప్రతిపత్తితో హైడ్రా పేరిట మహానగరంలో కొత్త వ్యవస్థను ప్రభుత్వం తెచ్చింది. ఈ సంస్థ కమిషనర్‌గా ఐజీ స్థాయి అధికారి ఏవీ రంగనాథ్‌ను ప్రభుత్వం నియమించింది. చెరువులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వాటిపై హైడ్రా చర్యలకు ఉపక్రమించింది. చెరువు ఆక్రమణలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడం ప్రారంభించింది. బడాబాబులకు చెందిన కట్టడాలు, ఫామ్ హౌస్‌లు, ఇళ్లను కూల్చివేయటంతో వారి వెన్నులో వణుకు ప్రారంభమైంది. రెండున్నర నెలల వ్యవధిలో పలు ప్రాంతాల్లోని చెరువులు, పార్కుల్లో 262 నిర్మాణాలను నేలమట్టం చేసింది. 111.72 ఎకరాల స్థలం స్వాధీనం చేసుకుంది. 8 వరకు చెరువులు, పార్కులు రోడ్లపై ఆక్రమణలు తొలగించారు. నగరంలో నాలాలను ఆక్రమించుకోవటం వల్ల వర్షం దిగువకు వెళ్లలేని ప్రదేశాలను గుర్తించి అక్కడ కూల్చివేతలు చేపడతామని హైడ్రా కమిషనర్ తెలిపారు. నగరంలో పెద్ద నాలాలు 390కి.మీ. పొడవున ఉంటే వాటికి అనుబంధంగా మరో 1200 కి.మీ. పొడవున నాలాలున్నాయి. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో దాదాపు70శాతం నాలాలపై అక్రమనిర్మాణాలు వెలిశాయి. నాలాలను కాపాడాలని 300 కాలనీలకు చెందినవారు హైడ్రాకు ఫిర్యాదులు చేశారు. జంట జలాశయాల పరిధిలో అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఇప్పటివరకు50 ఫిర్యాదులు అందాయి. ఇవేకాదు, అక్రమ నిర్మాణాలకుఅనుమతులిచ్చినఅధికారులపై ప్రభుత్వం చర్యలకు దిగింది. అటువంటి అధికారులపై క్రిమినల్ కేసులు నమోదుచేసింది. బడాబాబులు, రాజకీయ నాయకులకు చెందిన ఫామ్‌హౌస్‌లు కూల్చివేయడంతో ప్రతిపక్షాలు గగ్గోలుపెడుతున్నాయి. అక్రమ కట్టడాల కూల్చివేతలపై ప్రతిపక్షాలు మొసలి కన్నీరు కార్చడంమానాలి. కూల్చివేతలకు తాము అనుకూలమని చెబుతూనే విమర్శలు చేయటం తగదు. అక్రమ కట్టడాల కూల్చివేతల వల్ల కొంతమందికి తాత్కాలికంగా నష్టం కలిగినా, లక్షలాది మంది ప్రజలకు ఇది మేలు చేస్తుంది. విచ్చలవిడిగా భూ కబ్జాలు జరుగుతున్నాయని, చెరువులు, నదులు ఆక్రమణలకు గురవుతున్నాయని దశాబ్దాలుగా నిరంతరం చర్చలు, విమర్శలు చేసుకుంటూ వస్తున్నారు. పత్రికల్లో వీటిపై పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. అయినా ఆక్రమణలు ఎక్కడా ఆగడం లేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎకరాలకు ఎకరాలు ఆక్రమించి అమ్మి సొమ్ము చేసుకొని వెళ్తున్నారు. ఆక్రమణలపై చర్యలకు ఎవరూ ఉపక్రమించటం లేదు. పిల్లిమెడలో ఎవరు గంట కట్టాలనేది ఇన్నాళ్లూ నడుస్తున్న చర్చ. దీనికి చెక్ పెడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రాను రంగంలోకి దింపి అక్రమ కట్టడాల అంతు తేలుస్తున్నారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఇళ్లు ఉన్న వాటిలో ఇప్పటికే నివాసం ఉంటున్నట్లయితే ఆ ఇళ్లను కూల్చబోమని హైడ్రా కమిషనర్ పేదలకు భరోసా ఇచ్చారు. భారతదేశంలో 85 శాతానికి పైగా జిల్లాలు వరదలు, అనావృష్టి, తుఫానుల వంటి ప్రకృతివైపరీత్యాలు ఎదుర్కొంటాయని ఐపీఇ గ్లోబల్, ఎస్రీ ఇండియా అధ్యయనం తేల్చింది. 2036 నాటికల్లా 147 కోట్ల మంది భారతీయులు వాతావరణ వైపరీత్యాలను ఎదుర్కొంటారని ఈ నివేదిక హెచ్చరించింది. భూతాపం, కర్బన ఉద్గారాల వల్ల 2100 నాటికి ఎవరెస్టు శిఖరంపై 70.99 శాతం హిమనీనదాలు అదృశ్యమవుతాయని అంచనా. ప్రకృతిని మనం ఇదేవిధంగా నాశనం చేసుకుంటూపోతే మన వినాశనాన్ని మనమే తెచ్చుకున్నట్లవుతుంది. కనుక ఈ విధ్వంసాన్ని ఆపటానికి అందరూ నడుం బిగించాలి. ప్రకృతి వనరులను కాపాడటానికి ప్రభుత్వం చేస్తున్న ఈ చర్యలను అన్ని పార్టీలు, ప్రజలు స్వాగతించాలి. నాకెందుకంటే.. నాకెందుకంటూ బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించకుండా ఈ నగరం మనదంటూ అందరూ ముందుకొచ్చి నగర పరిరక్షణ కోసం కృషి చేయాలి. ●

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# క్వాడ్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదు



## మేం కోరుకునేది నియమాల ఆధారిత పాలన, సార్వభౌమ త్వాలను గౌరవిం చాల్సిందే: భారత్ పిఎం నరేంద్ర మోడీ

### జోబైడెన్, కిషిద సేవలకు కూటమి నేతల ప్రశంసలు

**విల్మింగ్టన్, సెప్టెంబరు 23:** క్వాడ్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదని భారత ప్రధాని నరేంద్రమోడీ స్పష్టం చేశారు. నియమాల ఆధారిత అంత ర్జాతీయ పాలనకు, ఇతర దేశాల సార్వభౌ మత్వాన్ని గౌరవించడానికి మాత్రం ఇది కట్టుబడి ఉంటుందని చెప్పారు. అమెరికాలోని విల్మిం గ్టన్‌లో క్వాడ్ శిఖరాగ్ర సదస్సులో ఆయన ప్రసం గిస్తూ పరోక్షంగా చైనాను ఉద్దేశించి ఈ వ్యాఖ్య చేశారు. 'ప్రపంచాన్ని ఉద్రిక్తతలు, సంఘర్షణలు చుట్టుముట్టిన పరిస్థితిలో భాగస్వామ్య విలువల ఆధారంగా క్వాడ్‌తో కలిసి పనిచేయడం మొత్తం మానవాళికి చాలా ముఖ్యం. అన్ని అంశాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి. ఆరోగ్య భద్రత, అధునాతన సాంకేతికతలు, వాతావరణ మార్పులు, సామర్థ్య పెంపు వంటి రంగాల్లో సమ్మిళిత చొరవలకు మేం అనేక సానుకూల చర్యలు చేపట్టాం' అని మోడీ వివరించారు.

**సహకారం.. తదుపరి అడుగులపై చర్చలు**

కూటమిలో భాగస్వాముల మధ్య సహకారం, భవిష్యత్తులో వేయాల్సిన అడుగులపై సద స్సులో నేతలు సమగ్రంగా చర్చించారు. సము ద్రయాన భద్రత, లాజిస్టిక్స్ వ్యవస్థ, మానవతా సాయాన్ని బలోపేతం చేయడం, విపత్తుల సమ యంలో పునరావాస చర్యల్లో సహకరించు కోవడం పైనా చర్చించుకున్నారు. ఉత్తర కొరియా పోకడపైనా ప్రస్తావనకు వచ్చింది. త్వరలో పదవీకాలాలు ముగియబోతున్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, జపాన్ ప్రధాని ఫుమియొ కిషిద ఈ కూటమికి అందించిన సేవలను నేతలు శ్లాఘించారు. 2025లో క్వాడ్ సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇవ్వనుండటం సంతోషకరంగా ఉందని మోడీ చెప్పారు. ఆయన విడివిడిగా జపాన్ ప్రధాని ఫిమియొ కిషిద, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్‌లతో సమావేశమయ్యారు. మౌలిక సదుపాయాలు, సెమీకండక్టర్లు, రక్షణ, హరిత ఇంధనం సహా మరిన్ని రంగాల్లో పర స్పర సహకారం గురించి చర్చించారు. భారత్-జపాన్‌ల సంబంధాలు ప్రపంచ శ్రేయస్సుకు తోడ్పడతాయని అన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాం త శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు.

**సంయుక్త ప్రకటన విడుదల**

సదస్సు సందర్భంగా 'విల్మింగ్టన్ డిక్లరేషన్' పేరుతో సభ్యదేశాల నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. నాలుగు దేశాల కూటమి బలం మునుపటి కంటే పెరిగిందని క్వాడ్ పేర్కొంది. మంచికి ఇదొక శక్తిగా నిలుస్తోందని, ఇండో-పసిఫిక్ ప్రాంతానికి సానుకూల ఫలితాలను అం దిస్తుందని తెలిపింది. దాపరికం లేని అంతరా ్జతీయ వ్యవస్థ, మానవ హక్కుల పరిరక్షణ, చట్ట బద్ధ పాలన, ప్రజాస్వామ్య విలువలు, సార్వభౌ మత్వం, ప్రాదేశిక సమగ్రతలకు కట్టుబడి ఉంటా మని, ఐరాస సహా ఎలాంటి ప్రపంచ వేదికల ద్వారా బలప్రయోగానికి పాల్పడబోమని పేర్కొంది. కేన్సర్‌పై మూకుమ్మడి పోరుకు సహకరించుకుంటామని తెలిపింది. ఇండో- పసిఫిక్ విద్యార్థుల కోసం 5లక్షల డాలర్ల ఉపకార వేతనాలు ఇస్తామని భారత్ ప్రకటించింది.

**సదస్సులో తడబడిన యుఎస్ ప్రెసిడెంట్ బైడెన్**

క్వాడ్ సదస్సులో మోడీని పరిచయం చేసే క్రమంలో బైడెన్ తడబడ్డారు. 'నేను మీ అందరికీ కృతజ్ఞతలు చెబుతున్నాను. ఇప్పుడు ఎవరిని పరిచయం చేస్తున్నాను..?' అంటూ ఒక్క క్షణం ఆగిపోయారు. తదుపరి ఎవరు? అంటూ తన సిబ్బందిని గట్టిగా మరోసారి అడిగారు. ఇబ్బం దికర పరిస్థితి నుంచి బయటపడేందుకు వారు తంటాలు పడ్డారు. 'చైనా మనల్ని పరీక్షిస్తోంది' అంటూ మైక్ ఆన్‌లో ఉండగా ఆయన ఇతర నేత లతో చేసిన వ్యాఖ్య కూడా చర్చకు తావిచ్చింది.



# శ్రీలంక కొత్త అధ్యక్షుడుగా దిసనాయకే ప్రమాణం

**కొలంబో, సెప్టెంబరు 23:** శ్రీలంక నూతన అధ్యక్షుడిగా అనురాకుమార్ దిసనాయకే ప్రమా ణస్వీకారం చేశారు. రాష్ట్రపతి సచివాలయంలో ప్రధాన న్యాయమూర్తి జయంత జయసూర్య ఆయనతో ప్రమాణం చేయించారు. కాగా శ్రీలంకకు అనురాకుమార్ దిసనాయకే తొమ్మిదో అధ్యక్షుడు. గత ఎన్నికల్లో కేవలం మూడు శాతం ఓట్లు మాత్రమే సాధించిన ఆయన.. ఈ ఎన్నికల్లో మార్పు, అవినీతి వ్యతిరేక సమాజ నిర్మాణం వంటి నినాదాలతో విస్తృతంగా ప్రచా రం చేసి అపూర్వ జనాదారణ పొందారు. ఎన్ని కల ప్రసంగాల్లో గత పాలకుల అవినీతి, వైఫల్యా లను ఎత్తిచూపుతూనే జవాబుదారీతనం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.

శ్రీలంక ఆర్థిక సంక్షోభం, రాజపక్సే రాజీనామా వంటి పరిణామాలతో ఏర్పడిన నాయకత్వ శూన్యత, ప్రజల్లో నిరుత్సాహం కమ్ముకొని ఉన్న పరిస్థితుల్లో వ్యవస్థలో మార్పు రావాలని కోరుకుంటున్న యువతను.. అవినీతి వ్యతిరేక వైఖరితో ఆకట్టుకున్నారు. ఆవిధంగా అవినీతిపై పోరాటమే ప్రచార అస్త్రంగా చేసుకొని 42.31 శాతం ఓట్లు సాధించి, సమీప ప్రత్యర్థి సాజిత్ ప్రేమదాస సమగి జనవేగయ (ఎస్‌జెబి)పై సంచలన విజయం సాధించారు. శ్రీలంక అధ్యక్ష ఎన్నికల పోలింగ్ శనివారం జరగగా ఆదివారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. మొదట తొలిప్రాధాన్య ఓట్లను లెక్కించినప్పటికీ అందులో విజయానికి అవసరమైన 50 శాతానికిపైగా ఓట్లు ఓ అభ్యర్థికీ రాలేదు. దీంతో గెలుపును నిర్ధారించేందుకు రెం డో రౌండ్‌కౌంటింగ్ చేపట్టారు. ఇందులో కుమార దిసనాయకే విజయం సాధించారు. మొత్తం 1.7 కోట్లమంది నమోదిత ఓటర్లలో 75 శాతాని కిపైగా ప్రజలు ఓట్లు వేశారు. ఈసారి అధ్యక్ష ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొంది.


**1987లో రాజకీయాల్లోకి..**

దిసనాయకే 1987లో మార్క్సిస్టు ప్రభావిత జనతా విముక్తి పెరమున (జెవిపి)లో చేరి, రాజ కీయాల్లో ఆరంగేట్రం చేశారు. 1998 నాటికి పొలిట్‌బ్యూరోలో చోటు దక్కించుకున్నారు. 2000లో ఎంపిగా బాధ్యతలు చేపట్టారు. 2004లో శ్రీలంక ఫ్రీడమ్ పార్టీతో కలిసి జెఎన్‌పి ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర పోషిం చారు. చంద్రికా కుమారతుంగ ప్రభుత్వంలో మంత్రిగా సేవలందించారు.

# ప్రపంచ ఘర్షణల పరిష్కారంలో మీ కృషి ప్రశంసనీయం

## నరేంద్రమోడీ ఉక్రెయిన్ పర్యటనకు జోబైడెన్ కితాబు

## భద్రతామండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఉండాలి: అమెరికా



### యుఎస్ ప్రెసిడెంట్ నివాసంలో ఇరువురు నేతల చర్చలు

**విల్మింగ్టన్, సెప్టెంబరు 23:** యుద్ధ కల్లోలిత ఉక్రెయిన్‌సహా ప్రపంచవ్యాప్త సవాళ్లకు పరిష్కార విషయంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చూపిస్తున్న చొరవను అమెరికా అధ్యక్షుడు జో బైడెనన కొనియాడారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిని సంస్కరించి భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించడం సహా అలాంటి సంస్థల్లో భారత్ అభిప్రాయం ప్రతిఫలించేలా మార్పులు చేసేందుకు అమెరికా అండగా నిలుస్తుందని ప్రకటించారు. అమెరికా పర్యటనకు వచ్చిన మోడీకి విల్మింగ్టన్‌లోని తన వ్యక్తిగత నివాసంలో ఆతిథ్యం ఇచ్చిన బైడెన్ ఆయనతో జరిపిన చర్చల సారాంశాన్ని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్‌మిస్రీ విలేకరులకు వెల్లడించారు. ఉక్రెయిన్ ఉద్రిక్తత చల్లార్చడం సహా అనేక ముఖ్యమైన అంశాలపై వేర్వేరు వ్యక్తులతో భారత్ సంప్రదింపులు జరుపుతోందని చెప్పారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి శాంతియుత పరిష్కాం వైపే భారత్ నిలుస్తోందని మోడీ ఈ సందర్భంగా తెలిపారు. సంక్షోభాన్ని కొలిక్కి తీసుకువచ్చేందుకు వ్యక్తిగతంగానూ తగినంత కృషి చేసేందుకు సిద్ధమని చెప్పారు. సెమీకండక్టర్లు, శుద్ధ ఇంధనం, రక్షణ రంగాల్లో సహకారానికి వారు ప్రతిన బూనారు.

**భారత్ చొరవపై ప్రశంసల జల్లు**

ప్రధానంగా ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు నేత లు చర్చలు జరిపినా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో పరిస్థి తులు చైనా ఆధిపత్య యత్నాలు వంటివీ ప్రస్తా వనకు వచ్చాయని ఈ భేటీ అనంతరం విడు దలైన వాస్తవాల పత్రం (ఫ్యాక్ట్‌షీట్) వెల్లడిం చింది. ఈ సందర్భంగా ప్రపంచ వేదికలపై భారత్ చొరవపై బైడెన్ అత్యంత సంతృప్తితో అభినందనలు తెలి పారని పేర్కొంది. జి-20, క్వాడ్ వంటి కూట ముల ద్వారా సుసంపన్నమైన ఇండో-పసిఫిక్ ప్రాంతం కోసం ఎలాంటి దాపరికం లేనిరీతిలో భారత్ పోషిస్తున్న పాత్రను కొనియాడారు. పోలండ్, ఉక్రెయిన్‌లలో మోడీ పర్యటించి శాంతి సందేశం ఇవ్వడాన్ని, ఉక్రెయి న్‌కు మానవతా సాయం అందించడాన్ని బైడెన్ పలుమార్లు కొనియాడారని తెలిపింది. మాస్కో, కీవ్‌లలో చేసిన పర్యటనపై అగ్రరాజ్యాధిపతికి మోడీ వివ రించినట్లు సమాచారం. ఉక్రెయిన్ విషయంలో భారత్ ఏమైనా శాంతి ప్రతిపాదన చేసిందా అనే ప్రశ్నకు మిస్రీ సమాధానమిస్తూ- అనేక రకాల మధ్యవర్తులతో సంప్రదింపులు కొనసాగుతున్నా యని చెప్పారు. సెమీకండక్టర్ల తయారీ విభాగం ఏర్పాటు, దేశ భద్రత, తదుపరి తరం టెలికమ్యూనికేషన్లు, హరిత ఇంధన అనువర్తనా లపైనా మోడీ, బైడెన్ చర్చించుకున్నారు. ఫోర్డు మోటార్ కంపెనీకి చెన్నైలో ఉన్న కర్మాగారాన్ని విదేశీ ఎగుమతులకు వినియోగించుకోవడం సహా పలు అంశాలను నేతలిద్దరూ ఆహ్వానించారు. అమెరికా నుంచి 30ఎంక్యూ-9బిడ్రోన్లను భారత్ కొనగోలు చేసే విషయంలోనూ సానుకూల అడుగులు పడుతున్నాయని బైడెన్ తెలిపారు. త్వరలో పదవీకాలం ముగియబోతున్న బైడెన్‌తో ఇదే చివరి సమావేశం కావడంతో కొంత భావోద్వేగపూరిత వాతావరణం నెలకొంది. గత నాలుగేళ్లుగా ఇద్దరి మధ్య స్నేహబంధం కొనసా గింది.


ఇండో- పసిఫిక్ ప్రాంతంలో గర్భాశయ ముఖద్వార కేన్సర్‌పై పోరుకు 75 లక్షల డాలర్లు అంద ్జేసేందుకు మోడీ హామీ ఇచ్చారు.

**మన భాగస్వామ్య బంధం బలమైనది**

భారత్‌తో అమెరికా భాగస్వామ్యం ఎంతో బల మైనది, సన్నిహితమైనది. చరిత్రలో ఎన్నడూ లేనంత గతిశీలమైనది కూడా. నేను, మోడీ ఎప్పుడు కలిసి కూర్చొన్నా సరికొత్త రంగాల్లో సహకారానికి ప్రయత్నిస్తుంటాం. ఈరోజు కూడా అదే జరిగిందని బైడెన్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

**మరింత పరిపుష్టత దిశగా అడుగులు**

పరస్పర ప్రయోజనకర అంశాల్లో భాగస్వా మ్యాన్ని పరిపుష్టం చేసుకునే దిశగా చర్చలు ఎంతో ఫలప్రదంగా సాగాయి. నాకు చక్కని ఆతి థ్యం లభించింది. ఇండో-పసిఫిక్ ప్రాంతంతో పా టు ప్రపంచదేశాల సంబంధిత విషయా లపైనా ఇరువురం అభిప్రాయాలు వ్యక్తం చేసుకున్నామని మోడీ 'ఎక్స్'లో పోస్టు చేశారు.



# అంతరిక్ష కేంద్రం కమాండర్‌గా వ్యోమగామి సునీతా విలియమ్స్ మళ్లీ ఎంపిక

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌లో సునీతా విలియమ్స్ చిక్కుకున్న విషయం తెలిసిందే. 8 రోజుల మిషన్ కోసం వెళ్లిన ఆమె బోయింగ్ స్టార్‌లైనర్‌స్పేస్‌క్రాఫ్ట్ సమస్య వల్ల 8 నెలలుగా అక్కడే ఉండిపో యారు. ఇప్పుడు ఆ స్పేస్ స్టేషన్‌కు కమాం డర్‌గా మారింది సునీతా విలియమ్స్. రష్యా కాస్మోనాట్ ఓలెగ్ కోనెనెంకో ఆ కమాండ్‌ను సునీతాకు అప్పగించినట్లు నాసా ప్రకటించింది. కమాండర్ బాధ్యతలు అప్పగింత సమయంలో స్పేస్ స్టేషన్‌లో ఓ సెర్మనీ కూడా జరిగింది. కోనె నెంకో స్పేస్ స్టేషన్‌కు వెళ్లి ఏడాది కావస్తోంది. అతనితో పాటు ట్రేసీ డైసన్, నికోలయి చుబ్‌లు కూడా త్వరలో భూమికి తిరిగిరాను న్నారు. స్పేస్ స్టేషన్‌లోని మైక్రోగ్రావిటీ ల్యాబ్‌లో సునీతా వర్క్ చేస్తున్నది. మానవ, రోబోటిక్ మిషన్స్‌కు చెందిన టెక్నాలజీపై ఆమె సైంటిఫిక్ స్టడీ చేస్తున్నది. స్పేస్ స్టేషన్ కమాండ్‌ను సునీతా స్వీకరించడం ఇది రెండోసారి. 12 ఏళ్ల క్రితం కూడా ఆమె ఆ బాధ్యతలు నిర్వర్తించారు. స్పేస్ స్టేషన్‌లో భద్రతను చూసుకోవడమే ఆమె కీలక బాధ్యత అవుతుంది.

# పని ఒత్తిడిపై నిర్మలాసీతారామన్ వ్యాఖ్యలు వివాదాస్పదం



## ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్, శివసేన

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** ఆర్థికమంత్రి నిర్మలాసీ తారామన్ వివాదంలో చిక్కుకున్నారు. యర్నెస్ట్ అండ్ యంగ్ ఇండియా ఉద్యోగి మరణాన్ని ఉద్దేశిస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. విద్యార్థులకు చదువుతో పాటు పని ఒత్తిడిని జయించడం గురించి కూడా విద్యా సంస్థలు బోధించాల్సిన అవసరం ఉందంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు విమర్శలకు తావిచ్చాయి. దీంతో కాంగ్రెస్ సహా విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. చెన్నైలోని ఓ కళాశాలలో జరి గిన కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ మాట్లా డారు. విద్యార్థులకు మంచి విద్య అందించడం, వారికి కొలువులు వచ్చేలా సన్నద్ధత చేయడంతో పాటు వారికి పనిఒత్తిడి నిర్వహణ మీదా బోధన జరగాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. సిఎ చదివిన ఓ యువతి పని ఒత్తిడి తాళలేక మరణించారన్న వార్త తనను కలచివేస్తుందని పేర్కొన్నారు. అయితే కంపెనీ పేరు గానీ, ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగి పేరు గురించి ప్రస్తావించకుండా ఆమె మాట్లాడారు. దైవత్వాన్ని నమ్ముకుంటే పని ఒత్తిడిని జయించొచ్చు. దేవుడి మీద నమ్మకంఉంచితే దేవుడి అనుగ్రహం ఉంటే సహజంగానే క్రమశిక్షణ అలవడుతుంది. అప్పుడే ఆత్మశక్తి పెరుగుతుంది. తద్వారా మనోబలం సమకూరుతుంది అని నిర్మలాసీతారామన్ అన్నారు. విద్యా సంస్థలు దైవత్వాన్ని, ఆధ్యాత్మి కతను బోధిస్తే పిల్లలు మనోబలంతో వృద్ధిలోకి రాగలరని తాను విశ్వసిస్తానని పేర్కొన్నారు. క్షీణిస్తున్న పని పరిస్థితుల గురించి మాట్లాడ కుండా పని ఒత్తిడి జయించడం గురించి మాట్లా డటం పట్ల పలువురు సోషల్ మీడియా యూ జర్లు సైతం నిర్మలా సీతారామన్‌ను నిందిస్తు న్నారు. కార్పొరేట్లకు ఇబ్బంది వచ్చినప్పుడు మాత్రమే ఆర్థికమంత్రి పట్టించుకుంటారని, కార్పొరేట్ శ్రమదోపిడీకి గురైన అన్నా సెబాస్టి యన్ వంటి బాధలు పట్టవంటూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బాధితురాలికి అండగా నిలవా ల్సిందిపోయి ఆమెదే తప్పన్నట్లు మాట్లాడటం సరికాదని వ్యాఖ్యనించారు. క్లిష్టమైన కోర్సుల్లో ఒకటైన ఛార్టర్డ్ అకౌంటెన్సీ డిగ్రీని పూర్తి చేసిన అమ్మాయికి పని ఒత్తిడి గురించి చెప్పాల్సిన అవసరం వీలైతే పని విధానం, సుదీర్ఘ పని గంటలు వంటి అంశాల గురించి చర్చించండి. లేదంటే సున్నిత అంశాల జోలికెళ్లకుండా ఉం డండి అంటూ శివసేన నేత ప్రియాంక చతుర్వేది పేర్కొన్నారు.

# కంగనవి నిరాధార ఆరోపణలంటూ మండిపడిన కాంగ్రెస్

## క్షమాపణ చెప్పాలని డిమాండ్

**సిమ్లా, సెప్టెంబర్ 23:** కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు భారీగా అప్పులు చేసి, ఆ మొత్తాన్ని సోనియాగాంధీకి సమర్పిస్తున్నాయని బిజెపి ఎంపి కంగనా చేసిన ఆరోపణలను రుజువు చేయాలని లేదంటే నిరాధార ఆరోపణలు చేసినందుకు సోనియాకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించింది. కంగనా చేసిన వ్యాఖ్యలు ఆమె మానసిక స్థితిని తెలియజేస్తు న్నాయి. ఆమెకు పెద్దగా జ్ఞానం లేదని ఆమె వ్యాఖ్యల్లోనే తెలుస్తోంది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రా లు భారీగా అప్పులు చేసి, ఆ మొత్తాన్ని సోనియాగాంధీకి సమర్పిస్తున్నాయని చెప్పడం కంటే తెలివితక్కువ ప్రకటన మరొకటి ఉండదు. కనీసం ఒక్క రూపాయి దారి మళ్లించినట్లు నిరూపించాలి. లేదా ఇటువంటి నిరాధారమైన, అనవసరమైన ఆరోపణలు చేసినందుకు సోని యాగాంధీకి క్షమాపణ చెప్పాలి. లేదంటే కం గనాపై పరువునష్టం దావా వేస్తాం అని కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర మంత్రి విక్రమాదిత్య సింగ్ సవాల్ విసిరారు. ఎమర్జెన్సీ సినిమాకు సెన్సార్ బోర్డు అనుమతి ఇవ్వకపోవడంతో బాధలో ఉన్న ఆమె ఈ తరహా వ్యాఖ్యలు చేసి ఉండవచ్చని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. హిమాచల్‌లోని మండీ ఎంపిగా ఉన్న కంగనారనౌత ఆ రాష్ట్ర ప్రభుత్వంపై ఇటీవల తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు భారీగా అప్పులు చేసి, ఆ మొత్తాన్ని సోనియాగాంధీకి సమర్పిస్తున్నాయని ఆరోపిం చారు. ఆ డబ్బులతోనే ఎన్నికల్లో కాంగ్రెస్ ధారాళంగా ఖర్చుపెడుతోందని ఆక్షేపించారు. ఈ చర్యలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోయిందని వ్యాఖ్యా నించారు. ఇలా కంగనా చేసిన వ్యాఖ్య లను ఖండించిన కాంగ్రెస్ వాటిని నిరూపిం చాలని సవాల్ విసిరింది.





# 'కుల గణన' పేరు చెప్పడానికే భయపడుతున్న ప్రధాని

## ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపాటు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిజెపిపై మండిపడ్డారు. బిజెపి బహుజన వ్యతిరేకి అని ఆయన ఆరోపించారు. కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా రిజర్వేషన్లను కాపాడుకుంటామన్నారు. కులగణన పేరుచెప్పడానికే ప్రధాని భయపడు తున్నారని, బహుజనులు వారి హక్కులను పొం దడం బహుశా ఇష్టం లేదేమోనని సోషల్ మీడ ియా వేదికగా ఆరోపించారు. బహుజన వ్యతిరేక బిజెపి ఎన్నిక అబద్ధాలు వ్యాప్తి చేసినా రిజర్వే షన్లకు నష్టం జరగనివ్వం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి సమగ్ర కులగణన జరిపి ప్రతి వర్గానికి హక్కులు, వాటా, న్యాయం జరిగేవరకు ఆగబోము అని రాహుల్ అన్నారు. కులగణన అనేది దేశంలోని రాజకీయ సమస్య మాత్రమే కాదని, వెనుకబడిన వర్గాల వారికి న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొ న్నారు. రాహుల్‌గాంధీ ఇప్పటికే పలుమార్లు రిజర్వేషన్ల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. ఇటీవల అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ రిజర్వేషన్ల అంశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఒబిసిలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్‌గాంధీ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం అంతంత మాత్రంగానే ఉందన్నారు. దేశంలో అన్ని వర్గాల వారికి పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందని వ్యాఖ్యా నించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రాహుల్‌పై విమ ర్శలు వచ్చాయి. దీంతో ఆయన తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# మహారాష్ట్రలో లోయలో పడిన బస్సు నలుగురు మృతి

**ముంబయి, సెప్టెంబర్ 23:** మహారాష్ట్రలో ఘోర రోడ్డుప్రమాదం సంభవించింది. అమరావతికి సమీపంలోని మేలేఘాట్ వద్ద ప్రయాణికులతో వెళుతున్న బస్సు లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోగా, పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయాలపాలయ్యారు. ప్రాథమిక సమాచారం ప్రకారం అమరావతికి అత్యంత సమీపంలో ఉన్న మేలేఘాట్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు ప్రయాణికులతో అమరావతి నుంచి ధరణివైపు వెళుతోంది. ఉదయం 8:30 గంటల ప్రాంతంలో సేమడోహ్ సమీపంలోని భూత్‌ఖోరా ప్రాంతంలో ప్రమాదకరమైన వంపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో బస్సు అదుపుతప్పి వంతెనపై నుంచి లోయలోకి పడిపోయింది. ప్రమాదసయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వారిలో నలుగురు ప్రాణాలు కోల్పోగా, 30 మందికిపైగా గాయాలపాలయ్యారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూటీమ్ వెంటనే ఘటనాస్థలికి చేరుకు న్నారు. క్షతగాత్రులను హుటాహుటిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తు న్నారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.



# కలెక్టర్ హామీతో చిత్తూరు.. తచ్చూరు సర్వీసు రోడ్డు ఉద్యమం విరమణ



తచ్చూర చిత్తూరు అధికారులతో చర్చలు జరుపుతున్న సిపిఐ నారాయణ

**నిండ్ర, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** నిండ్ర మండలంలో సోమవారం పాదిరి వద్ద జరిగిన చిత్తూరు తచ్చూర సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయాలని గత రెండు రోజులు జరుగుతున్న ఉద్యమం చిత్తూరుజిల్లా కలెక్టర్ జోక్యంతో ఉద్యమం విరమిస్తున్నట్లు సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు. తచ్చూరు చిత్తూరు హైరోడ్డుకి స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులకు సర్వీసురోడ్డు ఏర్పాటు చేయాలని గత కొంత కాలంగా నిరసన తెలిపిన సంబంధిత అధికారులు పట్టించుకోలేదని నారాయణ విమర్శించినారు. అధికారులు మొండివైఖరికి నిరసనగా హైవేపై వంట వార్పు కార్యక్రమం చేపట్టా మని అన్నారు. తచ్చూరు చిత్తూరు హైవేకి రైతుల నుంచి కారు చౌకగా భూములు కొట్టేయలని ప్రయత్నం చేస్తే సిపిఐ రైతు సంఘాల ఆద్వర్యంలో పోరాడిన ఫలితంగా ఎకారాకి 18లక్షల రుపాయిలు పొందగలిగారు అన్నారు. రోడ్డు పక్కన ఎత్తైన గోడలు నిర్మిస్తే రైతుల పంట పోలాలకి దున్నేందుకు, నాటడం, నూర్పిడి కోసం ఎలా వెళ్ళాలని ప్రశ్నించినారు. బ్రిడ్జికట్టాల్సి నటు వంటి అవసరం ఉన్నా దానిని విస్మరించడం కూలీల బతుకు కొట్టడమేనని ఆరోపించారు. రోజూ అడవి వైపున వున్న భూమిలో సాగు చేసుకోవాలని కట్టేలు, పశువుల మేతకు వారికి దినదిన గండమవుతుందని తెలియజేసారు. సత్వరం కరూర్ వద్ద బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేసారు. రైతాంగ సమస్యలు పరిష్కరం అయ్యే వరకు ఉద్యమం కొనసాగిస్తామని రహదారి బంద్ పాటిస్తామని హెచ్చరించినారు.

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నేషనల్ హైవే అథార్టీ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు డైరెక్టర్, తహాశీల్దారు, హైవే అధికారులు ఉద్యమం చేస్తున్న శిబిరం వద్దకు చేరుకొని నారాయణతో సుదీర్ఘం చర్చలు జరిపి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు రామానాయుడు, సిపిఐ చిత్తూరు కార్యదర్శి నాగరాజు, రైతు నాయకులు చిరంజీవినాయుడు, భాస్కర్‌రెడ్డి, సిపిఐ తిరుపతి జిల్లా సమితి సభ్యులు మహేష్, నగరి కౌన్సిల్ సభ్యులు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# సడెన్‌గా గేర్ మార్చిన పవన్! - షాక్‌లో చంద్రబాబు?

**ఒంగోలు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 23:** ఏపీలో టీడీపీ కూటమిలో పవన్ ప్రాధాన్యం భాగానే ఉంది. అదే సమయంలో ఆయన కీలకమైన శాఖలనే చూస్తున్నారు. ఇదిలా ఉంటే కూటమిలో టీడీపీలో చేరికలు ఎక్కువగా సాగుతున్నాయి. వైసీపీ నుంచి వస్తున్న వలసలు అన్ని సైకిల్ ఎక్కేస్తున్నాయి. జనసేనలోకి పెద్దగా రావడం లేదు అన్న మాట. దీంతో ఇప్పుడు పవన్ గేర్ మార్చి స్పీడుపెంచారని పలువురు విశ్లేషకులు అంటున్నారు. టీడీపీలో కూటమిలో ముఖ్య భాగస్వామిగా ఉంటూనే కీలకమైన జిల్లాలో బలం పెంచుకునే వ్యూహాన్ని పవన్ కళ్యాణ్ అమలు చేస్తున్నట్లు సమాచారం. గోదావరి జిల్లాలో ఇటీవల ఒక జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జనసేనలోకి వెళ్తామని చెప్పి ఆ తరువాత సైకిలెక్కేశారు. దీంతో పవన్ కూడా కొంత అలర్ట్ అయ్యారు. మిత్రులుగా ఎంత ఉన్నా సరే ఎవరి రాజకీయం వారిదే అని అంటున్నారు. వైసీపీ నుంచి వస్తున్న నాయకులను తాము ఎందుకు చేర్చుకోకూడదు అనే ఆలోచనలో పవన్ ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో జనసేనాని గేర్ మార్చి గేట్లు ఎత్తేశారు అంటున్నారు. దీని ఫలితంగానే ప్రకాశం జిల్లాలో బిగ్‌షాట్‌గా ఉనన బాలినేని శ్రీనివాసరెడ్డిని జనసేనలోకి వచ్చారని చెప్తున్నారు. పైగా ఆయన జగన్‌కు సమీప బంధువు. దీంతో వన్‌షాట్.. టూ బర్డ్స్ అన్నట్లు వైసీపీని వీక్ చేయడం మోరల్‌గా కూడా దెబ్బతీయడం జరిగిందంటున్నారు. దాంతో పాటు కృష్ణా జిల్లాలో కూడా మరో కీలక నేతను జనసేన తనవైపు తిప్పుకుంది. సామినేని ఉదయభానువైసీపీని వీడి జనసేన కండువా కప్పుకోనున్నారు. దీంతో ఆ జిల్లాలో జనసేన జోష్ పెరిగింది. జనసేన ఎందుకు ఇలా ఒక్కసారి తన స్ట్రాటజీని మార్చుకుంది అంటే ముందస్తువ్యూహామే అంటున్నారు విశ్లేషకులు. రేపటి రోజున ఎటు నుంచి ఎటు పోయినా తన బలాన్ని పెంచుకుంటే దానికి తగ్గట్లుగా రాజకీయ వాటా ఉంటుందనే ఆలోచనతో ఇదంతా చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల సార్వత్రిక ఎన్నికల ముందు పవన్ ఒక మాట చెప్తూ ఉండేవారు. మన బలం ఎంతో తెలిస్తే వచ్చే సరికి మరింత డిమాండ్ చేయగలుగుతామని, ఇప్పుడు 21 సీట్లు గెలుచుకునే సామర్థ్యం ఉందని చెప్పారు. అందుకు వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే పవన్ పార్టీని సిద్ధం చేస్తున్నారని పలువురు విశ్లేషకులు అంటున్నారు. అందుకోసం జిల్లాలో బలమైన నాయకులను వైసీపీని వీడి వస్తున్న వారిని పార్టీలో చేర్చుకునేందుకు సముఖత వ్యక్తం చేస్తున్నారని పలువురు అంటున్నారు. ఏదీ ఏమైనా ప్రకాశం జిల్లాలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వంటి నాయకుడు జనసేనలోకి వెళ్ళడం ఆ పార్టీకి జిల్లాలో బలోపేతం కానున్నది అన్న దాంట్లో ఎలాంటి సందేహం లేదు.

# స్వర్ణాంధ్ర 2047 మిషన్‌లో భాగస్వాములు కండి

## - క్యూ ఆర్ కోడ్ ద్వారా ఆలోచనలు,సలహాలను పంచుకోండి

## - ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పిలుపు

**విజయవాడ,సెప్టెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్ర 2047 దార్శనికత పత్రం, ఆర్థిక, సామాజిక అభివృద్ధితో పాటు వాతావరణ సుస్థిరతపై దృష్టి సారిస్తూ 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారత్‌కు ఓ పెద్ద వృద్ధ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించే ప్రణాళిక అని, నవంబర్ 1న ఈ పత్రాన్ని ఆవిష్కరించేందుకు ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోందని, ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజనప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ జి.సృజన ,సిపీఓ వై శ్రీలతతో కలిసి స్వర్ణాంధ్ర 2047 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు సంబంధించి ప్రజలతో పాటు వివిధ భాస్వామ్య పక్షాల నుండి సూచనలు, సలహాలు, స్పందనను తీసుకోవడం జరుగుతోందన్నారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అక్టోబర్ 5వ తేదీ వరకు ప్రజలు తమ ఫీడ్ బ్యాకను అందంచాలని సూచించారు. స్మార్ట్ ఫోన్ నుండి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాలు పంచుకోవాలని కోరారు. అధిక వివుల కల్గిన వ్యవసాయ, ఆహార శుద్ధి పవర్ హౌస్‌గా మార్చడం, స్థిరమైన వృద్ధితో కూడిన ఆర్థిక వ్యవస్థ, సుస్థిర ప్రభుత్వం, డిజిటల్ సుపరిపాలన వాతావరణం ప్రాధాన్యతగా అభివృధ్ధ విధానం, సాంకేతికతో కూడిన అందుబాటులో వైద్యం, నై పుణ్యం, పెంపుదల తదితర అంశాలు ప్రాధాన్యతగా దార్శనిక పత్రం రూపొందుతోందని వివరించారు. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు, వ్యాపార ,వాణిజ్య అసోసియేషన్ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు ఇలా వివిధ వర్గాలకు అవగాహన కల్పించి, అభిప్రాయాలు పంచుకొనేలా పోస్టర్లతో అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ సృజన తెలిపారు.



స్వర్ణాంధ్ర 2027 విజన్ ప్రచార పత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

# పవిత్రమైన పుష్కరిణి అపవిత్రం

## - కరుణాకర్‌రెడ్డి ప్రమాణంపై టిడిపి నేతల ప్రతిస్పందన



**తిరుపతి,సెప్టెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఛైర్మన్‌గా గతంలో చేసిన పాపాలన్నీ చేసేసి లడ్డూప్రసాదాల నెయ్యిలో జంతువుల కొవ్వునూనె వాడేలా చేయడంతో బాటు భక్తుల మనోభావాలు దెబ్బతీసిన మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి పవిత్రమైన పుష్కరిణిలో స్నానంచేసి అపవిత్రం చేశాడని టిడిపి నేతలు విమర్శించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి పుష్కరిణిని శుద్ధిచేసి స్వచ్ఛమైన పవిత్రతీర్థాలను నింపిన అందులో సోమవారం సాయంత్రం కరుణాకర్‌రెడ్డి స్నానం చేసి అపవిత్రం చేశాడన్నారు. గతంలో ఛైర్మన్‌గా ఉన్నపుడు స్వామివారి నిధులు పక్కదారిపట్టించి, దాని ద్వారా కమీషన్లు దండుకోవడం బడ్జెట్లో కేటాయించని కాంట్రాక్టు పనులను ఇష్టారాజ్యంగా దేవుని సొమ్ము ఖర్చుచేయడం పాపం కాదా అని టిడిపి నేతలు నరసింహయాదవ్, సుగుణమ్మ, ఆర్‌సి మునికృష్ణ, శ్రీధర్‌వర్మ, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, ఈతమాకుల హేమంత్‌యాదవ్, మధు తదితరులుతో కలసి అలిపిరి గరుడ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో లెక్కకు మించి పదవులను కేటాయించి ఎవరిష్టానుసారంగా దేవుని దర్శనాల టిక్కెట్లను అమ్ముకుని వ్యాపారకేంద్రంగా మార్చేశారన్నారు.

నిధులను పక్కదారిపట్టించి రాజకీయం చేయాలేదా అని ప్రశ్నించారు. స్వామివారికి పాపం చేస్తే ఏమవుతుందో చూస్తారని అన్నారు. అటు వైపిసి నేతలు ఇటు టిడిపి నేతలు గరుడవద్దకు చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. చివరకు పోలీసులు ఇరువర్గాలను సంయమనంతో పంపేశారు.

# వాల్తేరు రైల్వే డివిజన్ కమిటీ సమావేశంలో కీలక అంశాలపై చర్చ

**విశాఖపట్నం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ కమిటీ సమావేశం సోమవారం నొవొటెల్ హోటల్ లో జరిగింది. డివిజనల్ కమిటీ సమావేశం లో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, డివిజన్ పరిధిలో ఎంపీలు పాల్గొని పలు అంశాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. విజయనగరం, చీపురుపల్లిలో అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధి పనుల పురోగతి, మన్యం జిల్లా పార్వతీపురం నుండి అంతర్ రాష్ట్ర రహదారిపై పార్వతీపురం కొమరాడ గ్రామం మద్యనాలుగు లెవెల్ క్రాసింగ్లు మూసివేతస్థితి, చీపురుపల్లి స్టేషన్ వద్ద కోణార్క్ ఎక్స ప్రెస్ ఫలుక్‌నామా ఎక్స్‌ప్రెస్ , యశ్వంతపూర్ ఎక్ స్ప్రెస్ బి.బి.ఎస్, టిపిటీ, ఎక్స్‌ప్రెస్ కోసం స్టాపులు అవసరమని చర్చించారు. జి.సిగడమ్ స్టేషన్లో బ్రహ్మపూర్ ఇంటర్సిటి ఎక్స్‌ప్రెస్ ను అపడం పై చర్చ ,తిరుమల, గోదావరి ఎక్స్‌ప్రెస్ లు విజయగరం, వరకూ పొడిగింపు, చీపురుపల్లి ,రాజాం, పాలకొండ , పలాస, ప్రతిపాదిత లైన్ స్టేటస్ ఆఫ్ డిపిఆర్, విశాఖపట్నం నుండి విజయగరం వరకు ప్రస్తుతం నడుపుతున్న డియం పాసింజరు ట్రైన్ సాలూరు వరకు, పొడిగింపుపై చర్చించారు. వందేభారత్ (విశాఖపట్నం–రాయపూర్) బొబ్బిలి కూడలిలో హాల్ట్ పాత టైమింగ్ పునరుద్ధరించాలని కోరారు. పాసింజర్ ట్రైన్ విజయగనరం నుండి రాయగడ వరకు ఉదయం 6 గంటలకు వేయాలని కోరారు ఈ సమావేశం వాల్తేరు డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

# 'కల్తీ'నెయ్యి వ్యవహారంలో ఏం జరగనుంది?



## - ఆరోపణలు, సవాళ్లతో వీడని ఉత్కంఠ

## -ఐజి స్థాయి అధికారితో విచారణకు 'సిట్'

**ప్రభాతవార్త ప్రతినిధి - తిరుమల:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూల తయారీకి జంతువుల కొవ్వు, చేపనూనె, పలు రకాల శాఖాహారపదార్థాల నూనెలతో కలసిన "కల్తీనెయ్యి" ఉపయోగించారనే వివాదంలో ప్రస్తుతం ఏం జరగబోతోందనే ఉత్కంఠ ప్రతిఒక్కరిలోనూ నెలకొంది. గత ఐదురోజులుగా ఈ వివాదంపై అటు టిటిడి అధికారులు, ప్రభుత్వం ఇటు గత ధర్మకర్తలమండలి పెద్దలు తీవ్రంగా ప్రతిస్పందిస్తున్నారు. స్వామివారి లడ్డూప్రసాదాలను పవిత్రంగా తయారుచేశామని, తామెలాంటి తప్పులు చేయలేదని ప్రమాణం చేస్తున్నారు. మరీ ఏకంగా పూర్వధర్మకర్తలమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఏకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించి సిట్టింగ్ జడ్జితో విచారణకు ఆదేశించాలని పిటిషన్ దాఖలు చేశారు. తిరుమల పోటులో ప్రతిరోజూ 3లక్షల వరకు లడ్డూలు తయారుచేసేందుకు వినియోగించిన నెయ్యిలో ఎలాంటి కల్తీ లేదని, పనిగట్టుకుని గత వైసిపి ప్రభుత్వంపై తప్పులు చెబుతున్నారనేది మాజీ ఛైర్మన్ల వాదనలు. మరీ దీనిపై ఇప్పటికే అధికారంలో ఉన్న రాష్ట్రప్రభుత్వం, టిటిడి అధికారులు లడ్డూలకు జంతువుల కొవ్వు, ఇతరత్రా నూనెలు కలసిన కల్తీ నెయ్యి వినియోగించారనేది ల్యాబ్ రిపోర్టుల ఆధారాలతో వెల్లడించడం విశేషం. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగానే గాక ప్రపంచంలోని శ్రీవారి భక్తులు తిరుమల వివాదంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వం కూడా అంతే వేగంగా కల్తీనెయ్యితో లడ్డూల తయారీపై ఐజి స్థాయి అధికారితో "సిట్"ఏర్పాటుచేసి గత కొంతకాలంగా తిరుమలలో ,లడ్డూపోటులో ఏం జరిగిందనే కోణంలో విచారణ చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో దేవుని లడ్డూప్రసాదాల వ్యవహారం గత టిటిడి అధికారులకు, పూర్వ టిటిడి బోర్డు ఛైర్మన్లు, కొనుగోళ్ళుకమిటీలో సభ్యులకు చిక్కులు తప్పవనే చర్చ మొదలైంది. లడ్డూల నాణ్యతపై వెల్లువెత్తిన ఫిర్యాదులపై స్పందించకపోవడం, దానికితగ్గట్లు కల్తీ నెయ్యి బాగోతం వెలుగుచూడటంతో టిటిడిలో ఏం జరగనుందనేది మాత్రం ప్రతి ఒక్కరిలోనూ ఆసక్తికరంగా మారింది. ఇదే సమయంలో గత రెండురోజులుగా టిటిడి మాజీ ఛైర్మన్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి కూడా నెయ్యికల్తీపై తీవ్రంగానే స్పందించారు. తమ బోర్డు పాలనలో ఎలాంటి తప్పులు చేయలేదని, దేవుని ప్రసాదాల తయారీలో పవిత్రతకు భంగం కలిగించలేదని, తాము పొరబాట్లు చేయలేదని సోమవారం సాయంత్రం తిరుమలకు చేరుకుని స్వామివారి పుష్కరిణిలో స్నానంచేసి తడిబట్టలతో వెంకన్న ఆలయం ముందు అఖిలాండం వద్ద కొబ్బరికాయకొట్టి కర్పూరహారతినిచ్చి ప్రమాణం చేయడం మరింత సంచలనంగా మారింది. తాము తప్పుచేసి ఉంటే నేను నాకుటుంబం సర్వనాశనం అయిపోవాలని ,నెయ్యిలో తప్పు జరిగిఉంటే సర్వనాశనం అయిపోతాం అని వ్యాఖ్యానించారు. అంతేగాక దీనిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే టిటిడి అధికారులు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికల ఆధారంగా నెయ్యికల్తీ జరిగిందని, జంతువుల కొవ్వు కల్తీ చేశారనే పాపంలో నెయ్యిసరఫరాచేసి బ్లాక్‌లిస్టులో ఉన్న కాంట్రాక్టర్లతో బాటు కల్తీనెయ్యిసరఫరా చేసిన సంస్థల కాంట్రాక్టర్లుతో బాటు ఇప్పుడు గత రెండు టిటిడి బోర్డుల్లో ఎంతమంది సమాధానాలు చెప్పాల్సి వస్తుందనేది మాత్రం అంతుబట్టడం లేదు. నిజంగా ఇంతటి దారుణాలకు పాల్పడటం, గత బోర్డులో కొందరు సభ్యులు కూడా స్వామివారికి అపచారం చేశారనేది భక్తుల్లో కొత్తచర్చ మొదలైంది. ఈ వివాదాలకు తాత్కాలికంగా సోమవారం ఆలయంలో టిటిడి ఆలయ అధికారులు, ఆగమశాస్త్ర పండితులు, అర్చకులు మహాశాంతి హోమం, పంచగవ్యప్రోక్షణ చేసి భక్తుల్లో విశ్వాసం పెంపొందింపజేశారు.

భక్తులు నిస్సందేహంగా స్వామివారి లడ్డూలు స్వీకరించచవ్చని, ఇప్పుడు నాణ్యతతో కూడిన ఆవునెయ్యితో లడ్డూప్రసాదాలు తయారుచేసి విక్రయిస్తున్నామని టిటిడి వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

అంతేగాక ఇప్పటికే రోజువారీగా 3లక్షల వరకు లడ్డూలు విక్రయాలు జరుగుతుంటాయి. సుమారు 80వేలమంది భక్తులు దర్శనం చేసుకుంటే సరాసరి 3లక్షలు లడ్డూలు టిటిడి అందించినట్లు గణాంకాలు వెల్లడించారు.

# పేదల కడుపు నింపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## - రూ.5కే రుచికరమైన టిఫెన్, భోజనం - మంత్రి మండిపల్లి



**రాయచోటి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎవరూ ఆకలితో అలమటించకుండా పేదల కడుపు నింపాలన్నదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో నూతనంగా ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద వారి ఆకలి తీర్చడానికి రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తిరిగి అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో అన్నా క్యాంటీన్లకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని అలాంటి అన్నా క్యాంటీన్లను గత ప్రభుత్వం తీసివేయడం జరిగిందన్నారు. తిరిగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటటీన్ ప్రారంభించి పేదలు, కూలీల కడుపు నింపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలి విడతలో వంద క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని రెండో విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 75 అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంటీన్లలో రూ.5కే ఉదయం ఇడ్లీ, పూరీ, ఉప్మా, పొంగల్, చట్నీ, సాంబర్, మధ్యాహ్నం, రాత్రికి అన్నం, కూర, పపప్పు, సాంబర్, పెరుగు, పచ్చడి ఇస్తారన్నారు. ప్రతి క్యాంటీన్ వద్ద పూటకు 400 మందికి, రోజుకు 1200 మందికి టిఫిన్, భోజనం ఉంటుందన్నారు. సీఎం పేద ప్రజలు ఎవరూ ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో తిరిగి అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో ప్రతి పేద వాడు మూడు పూటలా భోజనం చేసి సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. ఇక నుంచి రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆకలి కేకలనేటివి ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మున్సిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను తక్షణమే రద్దు చేయాలి

## -ఉక్కును సెయిల్ లో విలీనం చేయాలి - అఖిలపక్ష యూనియన్ ధర్నా

**గాజువాక, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం 44కార్మిక చట్టాలను 4కోడ్‌లుగా మార్చి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న దని ఉక్కు అఖిల పక్ష కార్మిక సంఘాలు ఆరోపించాయి. ఉక్కు ప్రధాన పరిపాలన భవనం వద్ద సోమవారం కార్మిక సంఘాలు ధర్నా నిర్వహించారు. ధర్నా నుదేశించి కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులకు గురవుతుందని అన్నారు కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి ప్రభుత్వ రంగాన్ని నాశనం చేస్తున్నదని విమర్శించారు. విశాఖ ఉక్కు కర్మాగారం నష్టాలకు కారణం కేంద్ర ప్రభుత్వ విధానాలే అని ఆరోపించారు. ఉక్కు కార్మాగారాన్ని తక్షణమే సెయిల్ లో విలీనం చేయాలని అలాగే పూర్తి సామర్థ్యం తో ఉక్కును నడపాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో స్టీల్ ఏ ఐ టి యూసి అధ్యక్షులు కెఎస్‌ఎన్‌రావు అధ్యక్షతన జరిగన ఈ ధర్నాలో కార్మిక సంఘాల నేతలు డి ఆదినారాయణ జె అయోధ్యారామ్, మసేన్ రావు, సె రామకృష్ణ నీరుకొండ రామచంద్రరావు కె రాజబాబు, నరేష్ కుమార్, జి ఆనంద్, డి దేముడు, వై టి దాస్, యు రామస్వామి, వరసాల శ్రీనివాసరావు, దొమ్మేటి అప్పారావు మహాలక్ష్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డిపై కేసు నమోదు

**తిరుమల,సెప్టెంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో సోమవారం సాయంత్రం ఆలయం ఎదురుగా అఖిలాండం వద్ద టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రమాణం చేయడం, భక్తులమనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారని తిరుమలలో పోలీసు కేసు నమోదు చేశారు. ఐదు సెక్షన్‌ల క్రింద ఆయనపై కేసు నమోదైంది. లడ్డూలనెయ్యి కల్తీ వివాదంపై ఆయనపై వచ్చిన ఆరోపణలపై కరుణాకర్‌రెడ్డి మాజీ ఛైర్మన్ హోదాలో ఆలయం ముందు వచ్చారు. అక్కడ ప్రమాణంచేశారు. ఇదీ కాస్త ప్రభుత్వానికి తలనొప్పి వ్యవహారంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రమాణంసమయంలో భక్తుల మనోభావాలు దెబ్బతీశారని, కులమతాలు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారని పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా సోమవారం సాయంత్రం ముందుగానే తిరుమల పోలీసులు కరుణాకర్‌రెడ్డి నుండి రాజకీయవ్యాఖ్యలు చేయబోనని అంగీకారపత్రం కూడా తీసుకున్నారు. అయితే నిబంధనలు ఉల్లంఘించారనే కోణంలో పోలీసులు ముందుకు కదిలారు.

# విజయవాడ ధర్నా చౌక్‌లో ఏపిపిహెచ్‌సి వైద్యుల నిరసన



**విజయవాడ, సెప్టెంబర్ 23, ప్రభాత'వార్త' :** వైద్య విద్య పిజి కోర్సుల్లో ఇన్సర్వీస్‌కోటా కుదింపుకు సంబంధించిన జీవో నెం.85ను వెంటనే రద్దుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పిహెచ్‌సి)ల వైద్యులు డిమాండ్‌చేశారు. విజయవాడ అలంకార్‌సెంటర్‌లోని ధర్నాచౌక్‌లో జరిగిన నిరసన ప్రదర్శనలో డాక్టర్లు మాట్లాడుతూ గత శనివారం ప్రభుత్వానికి తమ సంఘం లేఖ రాసిందని, జూలై 23న వైద్య శాఖ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం ఇచ్చామని, తరువాత సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్‌లకు తమ బాధను వెల్లడించామని తెలిపారు. ఇన్‌సర్వీస కోటాను కుదిస్తూ జిఓ 85ను ప్రభుత్వం జారీ చేసిందని, ఇప్పటివరకు తమకు ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రానందున ఆందోళన బాటపట్టామన్నారు.

# కాంతిరాణాపై తొందరపాటు చర్యలు వద్దు : హైకోర్టు

**విజయవాడ,సెప్టెంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ముంబయి నటి కాదంబరి జత్వాని వేధించిన కేసులో ఏపీ హైకోర్టులో విజయవాడ మాజీ పోలీసు కమీషనర్ కాంఇరాణ దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌పై సోమవారం విచారణ జరిగింది. విచారణను ఈ నెల 24కు ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. మంగళవారం వరకు కాంతి రాణా తాతపై ఎటువంటి తొందరపాటు చర్యలు వద్దని ఆదేశించింది. ఈ రోజు విచారణ సందర్భంలో ఈ కేసుల్లో పూర్తి వివరాలు సమర్పించేందుకు స్వల్ప సమయం కావాలని అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాసరావు కోర్టును కోరారు. అలా చేయని పక్షంలో తక్షణమే పిటిషనర్‌ను అరెస్ట్ చేసే ప్రమాదం ఉందని మధ్యంతర ముందస్తు బెయిల్ ఇవ్వాలని పిటిషనర్ తరపు న్యాయవాది శ్రీరామ్ కోరారు. ఇప్పటికే ఈ కేసులో కుక్కల విద్యాసాగర్‌ని అరెస్ట్ చేసారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. వాదనలు విన్న న్యాయమూర్తి విచారణను రేపటికి వాయిదా వేసారు. అప్పటి వరకు ఆయనపై ఎలాంటి తొంతరపాటు చర్యలు వద్దని ఆదేశించారు,.దర్యాప్తు కాంతి రాణా తాత సహకరించాలని ఆదేశించింది.

# దుర్గమ్మకు బంగారు కాసులపేరు కానుక



**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 23, ప్రభాత'వార్త' :** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మవారికి గుంటూరుకు చెందిన కె కిరణ్‌బాబు వారి కుటుంబసభ్యులు 53 గ్రాముల బరువైన బంగారు లక్ష్మి కాసుల పేరును సోమవారం దుర్గమ్మకు కానుకగా సమర్పించుకున్నారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయానికి జరుగుతున్న స్వర్ణతాపడం పనులకు సోమవారం విజయవాడకు చెందిన డి మధు, వారి కుటుంబసభ్యులతో కలిసి రు.1,01,116ల విరాళాన్ని అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయంలో సోమవారం శ్రీ నటరాజ నృత్యాలయంకు చెందిన నాట్యాచార్యులు రాయన శ్రీనివాసరావు నేతృత్వంలో వారి శిష్యబృందం శ్రావణి, దీత్య, భార్గవి, హన్విన్, నాగదుర్గ, వేదిత, హాసని తదితరులు దశావతారాలు, అలరింపు, జతి, థిల్లానా, వినాయక కౌతం, సంధ్యాప్రస్తుతి లకు అనుగుణంగా నృత్యరీతులను అభినయించి భక్తులను ఆకట్టుకున్నారు. దుర్గమ్మ ఆలయంలో సోమవారం కర్ణాటక సంగీత గాత్ర కచేరి భక్తజనాన్ని ఆనంద పరవశులను చేసింది. విశాఖపట్నానికి చెందిన ఎన్‌విఎల్ ప్రసన్న , నామ తీర్థాల కృష్ణ ప్రియ సోదరీమణులు అంబవాణి, శారదే కరుణానిదే, వల్లభ నాయకస్య, శివే పాహిమాం, సరస్వతి నమోస్తుతే, మాతే తదితర కీర్తనలను శ్రావ్యంగా ఆలపిస్తూ అమ్మవారికి నీరాజనాలందించారు వయోలిన్‌తో సుబ్రహ్మణ్యం రాజు, మృదంగంతో సిహెచ్ సూర్య వారి గాత్రానికి ముచ్చటైన సహకారమందించి ఆహుతుల మన్ననలందుకున్నారు.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
**వార్త**

7 | 24 సెప్టెంబర్ 2024 | మంగళవారం




# పనులు త్వరగా పూర్తిచేయండి - కలెక్టర్ ప్రశాంతి

**సీతానగరం సెప్టెంబర్ 23 ప్రభాతవార్త.**

క్రీడావికాస కేంద్రంలో పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అర్ అండ్ బి అధికారులను కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. క్రీడా వికాస కేంద్రం దెబ్బతిని వర్షం కురుస్తోంది. వర్షం కురవడం క్రీడలకు అనుకూలంగా లేకపోవడంతో కలెక్టర్ పరిశీలించారు. క్రీడలు అభివృద్ధి, క్రీడాకారుల్లో సామర్థ్యం పెంచడం కోసం క్రీడా వికాస కేంద్రాలు అవశ్యకత ఎంతైనా ఉందని కావున తక్షణమే మరమ్మత్తులు చేపట్టి అందుబాటులో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. కాంట్రాక్టర్ మరమ్మత్తు పనుల విషయంలో అంచనాలు సిద్ధం చేసి నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట అర్ అండ్ బి అధికారి ఎస్ బి వి రెడ్డి, జిల్లా క్రీడా వికాస కేంద్ర అధికారి డివివి శేషగిరి, ఎంపిడీఓ రమేష్ బాబు, తహశీల్దార్ శ్రీనివాస్, అర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.





# జనసేన ప్రాయశ్చిత పూజలు

**అమలాపురం,సెప్టెంబరు23,ప్రభాతవార్త**

తిప్రాయశ్చిత పూజ రుమల శ్రీవారి లడ్డూ అపవిత్రత ని నిరశిస్తూ అమలాపురం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రాయశ్చిత పూజ నిర్వహించారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు శ్రీవారి ప్రసాదం అపవిత్రత కి ప్రాయశ్చితంగా జనసేన శ్రేణులు,శ్రీవారి భక్షులు సమక్షంలోఈ పూజలు నిర్వహించారు. స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ అర్చకులు పండు ఇతర ఆచార్యులు ప్రాయశ్చిత పూజా నిర్వహించారు.అనంతరం శ్రీవారి భక్తులతో కలసి జాతీయ రహదారి పై దోషులు ఎవరైనా కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ నాయకులు నల్లా శ్రీధర్ పర్యవేక్షణ లో నిర్వహించారు. ఇసుకపట్ల రఘుబాబు,ఏడిద శ్రీను,లింగొలు పండు,ఆకుల సూర్య నారాయణ మూర్తి,పోలిశెట్టి బాబులు ఇతర నాయకులు,వీర మహిళలు, జనసైనికులు శ్రీవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజల ముంగిట సంక్షేమ పాలన

**శంకవరం సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

ప్రజలకు మేలు చేయాలని సంకల్పంతో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల్లో మంచి పరిపాలన అందించి మంచి ప్రభుత్వంగా గుర్తింపు పొందిందని టిడిపి నేతలు పేర్కొన్నారు శంఖవరం మండలంలోని కత్తిపూడి పంచాయతీలో 16వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం పోస్టర్లను ఇంటింటికి అంటించారు ఈ సందర్భంగా టిడిపి నేతలు కేలంగి జనార్ధన్ గాబు శివ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని, ప్రజలకు ఏ సమస్య తలెత్తినా.. వాటిని పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం అందుబాటులో ఉంటుందని సూచించారు. ముందుగా ప్రజలకు ఈ వంద రోజుల్లో ప్రభుత్వం ఏం చేసింది.. ఇంకా రాబోయే రోజుల్లో ఏం చేస్తే బాగుంటుందనే విషయాన్ని ప్రజల నుంచి తెలుసుకునే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. దీనిలో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులు నేరుగా ప్రజలతో ఇంటరాక్ట్ అయ్యేలా స్థానిక శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ ప్రజావేదిక సభలు నిర్వహిస్తున్నారని. ఈ సభలను సద్వినియోగం చేసుకుని ప్రజలు తమకు ఉన్న సమస్యలు, ప్రభుత్వ పరంగా అందాల్సిన పథకాల కోసం అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# వెలుగు బినా మీ సంఘాలపై పిజిఆర్ఎస్లో ఫిర్యాదు

**రౌతులపూడి, సెప్టెంబర్ 23( ప్రభాతవార్త):** రౌతులపూడి మండలం వెలుగులో పనిచేస్తున్న వివో ఏలు బినామీ సంఘాలు సృష్టించి లక్షల రూపాయలు దోచేసారని పత్రికలో వచ్చిన కథనాలతో సోమవారం జిల్లా కలెక్టర్ నిర్వహించిన పిజిఆర్ఎస్లో ఫిర్యాదు చేశారు. వివిధ జిల్లా, మండల, గ్రామమహిళా సభ్యులతో సంఘాలను ఏర్పాటుచేసి సొమ్ములు దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చర్యలకు ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు సెర్ప్ సీఈవో వీర పాండ్యన్ ఉత్తర్వులు జారీ చేశారు. రౌతులపూడి మండలంలోని వివో ఏ లు బి నా మీ సంఘాలతో తుని ఇండియన్ బ్యాంకులో లక్ష ల రూపాయలు కాజేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ఇచ్చిన నోటీసుతో వివో ఏలు ఓటీఎస్ ద్వారా బినామి రుణాలు చెల్లించారని పిర్యాదు దారు సత్యనారాయణ తెలిపారు. బినామీ సంఘాలు, రుణాలపై విచారణ చేసి వివో ఏలపై చర్యలు తీసుకోవాలన్నారు.




# పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమంలో 39 అర్జీల స్వీకరణ

## -జిల్లా ఎస్పీ డి. నరసింహా కిషోర్

**రాజమహేంద్రవరం, ప్రభాత వార్త, సెప్టెంబర్ 23:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని ఎస్పీ నరసింహ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి, వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చారు. జిల్లా ఎస్పీ కిషోర్ మాట్లాడుతూ అర్జీలకు నాణ్యతతోపాటు నిర్దేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో చట్ట పరిధిలో వాటినీ పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీసు "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమానికి 39 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, దొంగతనం కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ (ఎస్.బి) అనసూరి శ్రీనివాసరావు, సబ్ ఇన్స్పెక్టర్ అలీ ఖాన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చదువు, క్రీడల్లో ఆకాశమే హద్దుగా విద్యార్థులు రాణించాలి

## - నెలరోజుల్లో నిడదవోలులో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తానన్న మంత్రి దుర్గేష్

**నిడదవోలు, సెప్టెంబర్ 23,ప్రభాతవార్త :**

మారుమూల ప్రాంతాల్లోని మట్టిలో మాణిక్యాలను వెలికితీసి, అంతర్జాతీయస్థాయిలో రాణించేలా ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందిస్తామని క్రీడాకారులనుద్దేశించి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం ఉదయం నిడదవోలు పట్టణంలో గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ నందు ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిడదవోలు నియోజకవర్గం స్థాయి అండర్-14,17 బాల బాలికల క్రీడా సెలక్షన్స్ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి కాసేపు ఆటల్లో పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు మంత్రి కందుల దుర్గేష్ ను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుతూనే క్రీడల్లో శిక్షణ పొంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు 1954లో ప్రారంభించిన క్రీడాకారుల సెలక్షన్స్ కార్యక్రమం నేటికీ కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తద్వారా మారుమూల గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని, ఆకాశమే హద్దుగా క్రీడల్లో ప్రతిభ కనబర్చాలని సూచించారు. దేశస్థాయిలోనే కాదు అంతర్జాతీయ స్థాయిలో ఎదిగే శక్తిసామర్థ్యాలు ప్రతి ఒక్కరిలోనూ ఉన్నాయని, ప్రతిభకు మరింత పదునుపెట్టాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. నిడదవోలు నియోజకవర్గంలో ప్రతిభ కలిగిన క్రీడాకారుల సమాచారాన్ని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీడీల ద్వారా తెలియజేస్తే రాష్ట్ర ప్రభుత్వం తరపున సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ప్రధానంగా పాల్గొనడం ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండే క్రీడాస్ఫూర్తి పెంపొందించుకోవాలని సూచించారు. తద్వారా భవిష్యత్ లో ఏ రంగంలోనైనా ఉన్నత స్థాయిలో ఉండేందుకు ఉపకరిస్తుందని విద్యార్థులకు సూచించారు. నెలరోజుల్లో నిడదవోలులో మినీ స్టేడియం ఏర్పాటు చేయబోతున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. కార్యక్రమంలో గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గురునాథ్, విద్యా కమిటీ ఛైర్మన్ సూరభ్, మండల పీడీలు, ఉపాధ్యాయులు, పట్టణ జనసేన అధ్యక్షులు రంగా రమేష్, బీజేపీ మండల అధ్యక్షులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాయశ్చిత దీక్ష చేపట్టిన ఎమ్మెల్యే నానాజీ...

## - సంఘీభావం తెలిపిన కూటమి నేతలు

**కాకినాడ రూరల్, సెప్టెంబర్ 23(ప్రభాతవార్త):** స్థానిక ఆర్ ఎం సి గ్రౌండ్ లో ఈనెల 21వ తేదీన రంగరాయ వైద్య కళాశాల క్రీడా సంచాలకులు డాక్టర్ ఉమామహేశ్వరరావు పై జరిగిన గొడవకు ప్రాయశ్చిత్తంగా కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ తన స్వగృహం వద్ద సోమవారం ప్రాయశ్చిత దీక్ష చేపట్టారు. దీక్షకు సంఘీభావంగా కూటమి నేతలు హాజరై ఎమ్మెల్యే నానాజీ కి సంఘీభావం తెలిపారు. అదే రోజు సదరు డాక్టర్ కు కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీల సమక్షంలో నానాజీ క్షమాపణ సైతం చెప్పారు. అయితే ఈ ఘటనపై ఆదివారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పంతం స్పందిస్తూ ఎవరో గత ప్రభుత్వ పాలకులు తిరుమల విషయంలో చేసిన తప్పుకు తమ అధినాయకుడు పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్ష చేస్తున్నారని ఆ పార్టీలో ఉన్న నేను ఒక తప్పు చేశానని తన తప్పుకు క్షమాపణగా ప్రాయశ్చిత్తం కోరుతూ ఒకరోజు ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్నానని, ఆదివారం పంతం ప్రకటించారు. ఈ మేరకు ప్రాయశ్చిత్త దీక్షా ప్రారంభించారు.దీక్ష శిబిరానికి పలువురు ఉద్యోగులు, అధికారులు చేరుకుని తమ సంఘీభావం తెలుపుతూ నానాజీ కి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా పలువురు కూటమి పార్టీల నాయకులు మాట్లాడుతూ తప్పులు చేయడం మానవ సహజమని తమ తప్పు తెలుసుకుని క్షమాపణ కోరి ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్న నానాజీ పలువురికి ఆదర్శంగా నిలుస్తారని వారు అంటున్నారు. ఈ సందర్భంగా నానాజీ మీడియాతో మాట్లాడుతూ నేను అనుకోకుండా చేసిన తప్పు.. అందుకే బహిరంగా దళిత సంఘులకు..డాక్టర్ కి క్షమాపణ చెప్పాను అన్నారు.

తనను భారీ మెజారిటీతో గెలింపించారు అంటే అన్ని వర్గాల ప్రజలు నన్ను అభిమానించడం వలన అని, వైసీపీ పార్టీ హయాంలో మామిడికాయలు కోసినందుకు.. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ని.. డ్రైవర్ సుబ్రహ్మణ్యం లాంటి దళితులను చంపారని వైసీపీ ప్రభుత్వం హయాంలో. తిరుపతి లడ్డు తయారీలో నెయ్యి జంతువులకు సంబందించివి ఉంటే మా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టినారు. వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పుకి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేస్తే.. నేను అనుకోకుండా చేసిన తప్పుకి ఇక్కడ దీక్ష చెపట్టినన్నారు నాకు దళితులు అంటే గౌరవం అభిమానం ఉందను అందుకే తక్షణమే క్షమాపణ చెప్పనన్నారు. ఈ ఘటనపై కొంతమంది రాజకీయ లబ్ది కోసం రాజకీయం చెయ్యాలి అని చూస్తున్నారని గత వైసీపీ హయాంలో ఎమ్ ఎల్ సి అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య జరిగినప్పుడు.. సుబ్రహ్మణ్యం కుటుంబనికి అండగా ఉండి పోరాడానని తాను ఎప్పుడూ దళితులకు వెనుకబడిన వర్గాలకు అధికారులకు గౌరవం ఇస్తానని తొందరపాటు చర్య వలన జరిగిన ఈ తప్పుకు బహిరంగ క్షమాపణ సైతం కూడా చెప్పానని అన్నారు. దీక్ష శిబిరంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, పార్లమెంటరీ కన్వీనర్ రంబాల వెంకటేశ్వరరావు, టిడిపి మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి , కో కో ఆర్డినేటర్ కటకం శెట్టి బాబి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, మాతా లక్ష్మణ్, శ్రీనివాస్ బాబా, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కె. గోవిందు , మాదారపు తాతాజీ, పాంద్రంకి రాజు, సిరంగు శ్రీనివాస్, నందిపాటి త్రిమూర్తులు అధిక సంఖ్యలో జనసేన పార్టీ కార్యకర్తలు ,వీర మహిళలు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

## - ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్య ప్రభ
## - పెదమల్లాపురంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే



**శంఖవరం సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

ఇది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ఈ వందరోజుల పాలనలోనే రుజువైందని, ప్రజలు కూడా 'ఇది మంచి ప్రభుత్వం' అని చెబుతున్నారని ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ అన్నారు. కూటమి ప్రభుత్వ పాలన వందరోజులు పూర్తయిన సందర్భంగా శంఖవరం మండలం పెదమల్లాపురం గ్రామంలో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ హాజరయ్యారు. ముందుగా గిరిజనులు వద్దకు వెళ్లి.. కూటమి ప్రభుత్వ పనితీరు ఎలా ఉందంటూ ఆరా తీశారు. ఇంటింటికి వెళ్లి వారిని పలకరించి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటి వద్ద 'ఇది మంచి ప్రభుత్వం' స్టిక్కర్ను అతికించారు. అనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ.. ఈ వందరోజుల్లో ప్రభుత్వం ఎన్నో కార్యకలాపాలు చేపట్టిందన్నారు. ముఖ్యంగా పింఛన్ల సొమ్ము పెంపు, అన్న క్యాంటీన్ల ప్రారంభం, డీఎస్సీ నోటిఫికేషన్ ఇలా చెప్పుకొంటూ పోతే అధికారం చేపట్టిన అతి కొద్ది రోజుల్లో చేపట్టామన్నారు. కూటమి ప్రభుత్వంతో ప్రజలు సంతోషంగా ఉన్నారో లేదో తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇంటింటికీ తిరిగి ప్రతి ఒక్కరి సమస్యలు వినడమే కాదు.. వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై దిష్టి సారించి గిరిజన గ్రామాల అభివృద్ధి కృషి చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రభుత్వం 'ఇది మంచి ప్రభుత్వం ' కార్యక్రమాన్ని ప్రభుత్వం గ్రామ, పట్టణ, నగర స్థాయిల్లో నిర్వహిస్తోందని, ఈ ప్రజా వేదిక వార్డు ప్రజలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వంద రోజులే కాదు.. రాబోయే రోజుల్లో కూడా ప్రభుత్వం ఏం చేస్తే బాగుంటుందనే సలహాలను ప్రజల నుంచి తీసుకునేందుకు ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. . టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ మాట్లాడుతూ జగన్ పాలనలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసారని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేరుస్తుందన్నారు. ప్రజలు తమకు మంచి చేసిన ప్రభుత్వాన్ని ఎన్నటికీ మరువరన్నారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు కార్యక్రమంలో తహశీల్దార్ పోతురాజు, ఎంపీడిఓ శివ రామకృష్ణయ్య, టిడిపి నేతలు కీర్తి సుభాష్, బద్ది రామారావు, ఉల్లి వీరభద్రరావు, ఈగల దేవుళ్ళు, మాజీ జెడ్పీటిసి బచ్చల గంగ, కె అప్పలకొండ, జి బుల్లెమ్మ, బుజ్జి, జట్లా శ్రీను, బొర్రా వాసు, రౌతు శ్రీను జనసేన నాయకులు కరణం సుబ్రహ్మణ్యం గాబు సుభాష్ అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఆకట్టుకున్న ఎల్లో డే

**అమలాపురం, సెప్టెంబరు23, ప్రభాతవార్త**

సర్ సివి రామన్ స్కూల్లో ఉత్సాహంగా ఎల్లో డే నిర్వహించారు.పాఠశాలలో రంగులలో శుభానికి సూచికంగా చెప్పే ఎల్లో డే జరిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ఎల్లో డ్రెస్సుల లో అలరించారు.టీచర్స్ ఎల్లో కలర్స్ ఫ్లవర్స్,ఆర్టికల్స్,ఆహార పదార్థాల తో తరగతి గదిని అందంగా ముస్తాబు చేశారు.విద్యార్థినీ విద్యార్థులతో రైమ్స్ పాటలు చెప్పించి ఎల్లో కలర్ ప్రాముఖ్యత ను తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ రవణం వేణుగోపాలరావు,ప్రిన్సిపాల్ ఎన్ శ్రీనివాస్,వైస్ ప్రిన్సిపల్ కే పెద్ది రాజు ఆయా తరగతుల టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్, టీచర్స్ ని డైరెక్టర్ అభినందించారు.



## కరాటేలో సత్తాచాటిన విద్యార్థులకు అభినందనలు



**అమలాపురంరూరల్ ప్రభాతవార్త సెప్టెంబర్ 23**
అమలాపురం వడ్డిగూడెం శ్రీవాగ్దేవి స్కూల్ విద్యార్థులు కాకినాడ పి.ఆర్. కళాశాలలో ఇండియన్ పవర్ షాట్కన్ కరాటే అసోషియేషన్స్ ఆధ్వర్యంలో జరిగిన ఎ.పి స్టేట్ లెవెల్ ఇన్విటేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ -2024లో ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు . ఈ కరాటే కాంపిటీషన్స్ లో 4 బంగారు పతకాల్ని, 4 రజత పతకాల్ని విద్యార్థులు సాధించారు. 8వ తరగతి చదువుతున్న డి.హరిత్, 7వ తరగతి చదువుతున్న ఎ.హర్షమణికంఠ, బి.యస్వంత్, యమ్. పరిణీత్ లు బంగారు పతకాలు సాధించగా, 8వతరగతి చదువుతున్న జి.యస్. సత్యదీప్, 7వతరగతి చదువుతున్న ఆర్.జీవన్, 6వతరగతి చదువుతున్న బి.వి.యస్ మణికంఠ వర్మ, డి.వి.హవన్ లు రజతపతకాలు కైవసం చేసుకున్నారు. ఈసందర్భంగా సోమవారం శ్రీవాగ్దేవి స్కూల్లో విద్యార్థులకు డైరెక్టర్ పరసా భరత్ , ప్రిన్సిపల్ డా? శ్రిష్టి శ్రీరామచంద్రమూర్తి, హెచ్ఎమ్ పిచ్చిక సుబ్రహ్మణ్యం లు విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల అభిరుచిని, ప్రతిభను ప్రోత్సహిస్తూ, పాఠశాలలో విధిగా కరాటే శిక్షణా తరగతుల్ని నిర్వహిస్తున్నందుకు గాను శ్రీవాగ్దేవి పాఠశాలను అభినందినందిస్తూ కరాటే అసోసియేషన్ వారు షీల్డును బహుకరించారు.

## ఆకు ఎండు తెగులు నివారణకు చర్యలు చేపట్టాలి

### - డాక్టర్ నందకిషోర్



**అంబాజీపేట,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త..**
వరి చేలల్లో బాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశించిందని దాని పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి నివారణ చర్యలు చేపట్టాలని అమలాపురం ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విద్యాలయం,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యవసాయ సాంకేతిక సలహా (ఏరువాక) కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త, కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం.నందకిషోర్ అన్నారు. నందకిషోర్ తో పాటు జిల్లా వనరుల కేంద్ర సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ ఎ.వి.ఎస్.రాజశేఖర్ లు మండలంలోని చిరతపూడి, ఇసుకపూడి గ్రామాల్లో సోమవారం పర్యటించి వరి పంటలో ఎండాకు తెగులు ఆశించినట్లు గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ తెగులు ఎంటీయు 1318 రకంలో ఎక్కువుగా ఆశించినట్లు గమనించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓలు సీహెచ్.డి.విజయ్ కుమార్, జె.మనోహర్, ఏఈవో డి.దుర్గారావు, వీఏఏలు ఎం.రవితేజ, వంశీ, రైతులు పాల్గొన్నారు.

## జగన్ దుశ్చర్య... తిరుమల లడ్డూ అపవిత్రం

### - భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా గత ప్రభుత్వం నిర్ణయం

### - రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, ప్రభాత వార్త, సెప్టెంబర్ 23 :**
హిందువులకు అతి పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ విషయంలో జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) మండిపడ్డారు. తిరుమల లడ్డూలో జరిగిన కల్తీని నిరసిస్తూ స్థానిక ఆజాద్ చౌక్‌లో టీడీపీ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో జగన్ ఫ్లక్స్ దగ్ధం చేయడం జరిగింది. దీనికంటే ముందుగా వేద పండితులు టీటీడీ పవిత్ర కోసం వేద మంత్రాలు చదివారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తిరుమల లడ్డూలో జరిగింది అపచారమని స్పష్టం చేశారు. తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పే అని అన్నారు. వ్యాపార సంస్థగా, రాజకీయ పునరావాస కేంద్రంగా, వారికి కావలసిన పనులు చేయించుకునేందుకు టీటీడీని ఉపయోగించుకున్నారన్నారు. ఏద్కెనా మళ్లీ ప్రజల మనోభావాలను కాపాడే బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీసుకున్నారన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే ఇష్టానుసారంగా టీటీడీ బోర్డు సభ్యులను నియమించారన్నారని ఆరోపించారు. కనపడిన వారందరినీ ఎక్స్‌అఫిషియో సభ్యులుగా నియమించారని ఆక్షేపించారు. 'శ్రీవారి దర్శనం టికెట్లను ఇష్టారీతిగా విక్రయించుకున్నారని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం టీటీడీని వినియోగించారని విమర్శించారు. 'వాళ్లు రాగానే నెయ్యి, ఇతర సరుకుల సరఫరాకు సంబంధించి రివర్స్ టెండర్ల పేరుతో నిబంధనలు మార్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, బ్రాహ్మణులు, అధిక సంఖ్యలో హిందువులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు మెరుగైన వైద్య సేవలు...



**ప్రత్తిపాడు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త::**
ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో పారిశుద్ధ కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించే దిశగా వైద్య శిబిరాన్ని ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ ఆదేశానుసారం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మరియు సేవ పక్షోత్సవాల ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని స్వచ్ఛత సేవ పక్షోత్సవాలు అక్టోబర్ రెండవ తేదీ గాంధీ జయంతి వరకు నిర్వహిస్తామని తెలియజేశారు. అలాగే నియోజకవర్గంలో గల ప్రత్తిపాడు ,ఏలేశ్వరం, రౌతులపూడి మండలాల పారిశుద్ధ కార్మికుల కుటుంబాలు అందరికీ కూడా వైద్య సేవలు అందించి రోగులకు వాటర్ బాటిల్స్, రొట్టెలు అందజేశారు. కార్యక్రమంలో సిహెచ్సి సూపరిటెండ్ డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ మన ప్రధానమంత్రి పారిశుద్ధ్య కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని దీనిని పారిశుద్ధ్య కార్మికులందరూ వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు వైద్య సిబ్బంది డా. సత్యసాగర్, డా.వినయ్, డా.కిరణ్ ,డా.శ్వేత, డా.వినీల, ఏలేశ్వరం సిహెచ్సి నుండి డా.కే లావణ్య రౌతులపూడి సిహెచ్సి నుండి డా.పావని వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు, ప్రత్తిపాడు నియోజకవర్గ కన్వీనర్ సింగిలిదేవి సత్తిరాజు, బిజెపి మండల ఉపాధ్యక్షులు ఊట వీరబాబు, రామకుర్తి సూర్యనారాయణ, ఊట భాస్కర్ , నాగిపల్లి శ్రీనివాస్, కడారి నాగేశ్వరరావు, దొంతం శెట్టి చంద్రశేఖర్, మదినె బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



## నదులను పరిరక్షించుకోవాలి

**రాజమహేంద్రవరం, ప్రభాత వార్త, సెప్టెంబర్ 23:**
నదులను పరిరక్షించుకోవాలని లయన్ క్లబ్ అధ్యక్షులు మద్దుల విప్ శ్రీరామ గుప్త పేర్కొన్నారు. ప్రపంచ నదుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పుష్కర ఘాట్ లో గోదావరిమాత కు పుష్ప మాల సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం సభ్యులందరు గోదావరి నదిలోకి దిగి ఎందరికో ప్రాణాధార అవసరాలు తీరుస్తున్న గోదావరి నదిని పరిరక్షించు కోవాలని, నది కాలుష్యాన్ని నివారించాలని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమాని కి ముఖ్యఅతిధి గా విచ్చేసిన పూర్వపు గవర్నర్ లయన్ గ్రంధి వెంకటేశ్వర రావు క్లబ్ సభ్యుల అందరితో గోదావరి నదిని పరిరక్షించడానికి, కాలుష్యాన్ని నివారించడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. లయన్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ మన మానవ జీవనాధారానికి అవసరమైన జలాన్ని అందిస్తున్న నదులను పరిరక్షించుకోవాలసిన అవసరముందని అన్నారు. నదీ జలాలు సముద్రం పాలు కాకుండా నదుల అనుసంధానాన్ని కొనసాగించాలని, మానవ జల అవసరాలు తీర్చుకోవడానికి నదీ జలాలు ఉపయోగించుకోవాలసిన అవసరాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ వెన్నా కుమార స్వామి, అడ్మిన్ లయన్ గ్రంధి వసంత కుమారి, ట్రెజరర్ లయన్ రాఘవరావు, లయన్ బుచ్చిరాజు, లయన్ మాధవరావు, లయన్ భాస్కర రావు, లయన్ మృత్యుంజయం, లయన్ సురేష్, లయన్ సాయిరామ్, లయన్ దాసరి గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి నుండి ప్రజలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు

### - ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్.



**నిడదవోలు, సెప్టెంబర్ 23,ప్రభాతవార్త :**
పేద ప్రజల కంట కన్నీరు తుడిచేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. కూటమి ప్రభుత్వ పాలన 100 రోజుల పూర్తయిన సందర్భంగా సోమవారం ఉదయం నిడదవోలు రూరల్ మండలం డి. ముప్పవరం గ్రామంలో ఏర్పాటు చేసిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమానికి మంత్రి దుర్గేష్ హాజరయ్యారు. నేరుగా ప్రజల వద్దకు వెళ్లిన మంత్రి గడిచిన 100 రోజుల్లో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల సంతృప్తి స్థాయిని తెలుసుకొని ప్రజామోదం తర్వాత ఇంటిపై ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను మంత్రి అతికించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులు, నేతలు వచ్చి ఇది మంచి ప్రభుత్వం అని చెప్పడం కాదు సాక్షాత్తు గ్రామ ప్రజలే ఇది మంచి ప్రభుత్వం అని మెచ్చుకున్నారన్నారు. "ఇది మంచి ప్రభుత్వం" అని ప్రజలు విశ్వసించారు కాబట్టే భారీ సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారని మంత్రి కందుల దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పనితీరు బాగోలేదు కాబట్టే, ప్రజలను వంచించింది కాబట్టే ఇంటికి పంపించారని విమర్శించారు. గత ప్రభుత్వం 5 ఏళ్ల పాలనా కాలంలో చేయని పనులను కూటమి ప్రభుత్వం కేవలం నెల రోజుల్లోనే చేసి చూపించిందన్నారు. చేయాల్సిన కార్యక్రమాలు చాలా ఉన్నాయని, ప్రజలు చిరునవ్వుతో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎక్కడ స్త్రీ ఆనందంగా ఉంటుందో ఆ ఇళ్లు, ఆ గ్రామం, ఆ ప్రాంతం, ఆ రాష్ట్రం అద్భుతంగా విరాజిల్లుతుందన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను 3 వేల నుండి 4వేలకు పెంచిందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఏప్రిల్, మే, జూన్ నెల బకాయిలతో కలిపి జూలై 1వ తేదీన ప్రజలకు ఇంటి వద్దనే రూ.7000 పెన్షన్ అదించామన్నారు. వాలంటీర్లు లేకపోయినా గ్రామ సచివాలయ ఉద్యోగులతో ఆగస్టు, సెప్టెంబర్ లో గుమ్మం వద్దనే ఒకటో తేదీనే పెన్షన్లు అందించామని గుర్తుచేశారు. ఒక్కో సందర్భంలో ఒకటో తేదీ ఆదివారం వస్తే ముందురోజే అందించామన్నారు. గత ప్రభుత్వం చిల్లి గవ్వ కూడా వదలకుండా ఖజానాను ఖాళీ చేసి రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిందన్నారు. టిడ్కో ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని వివరించారు. ప్రజల్లో వెలుగులు నింపేందుకు దీపావళి రోజు నుండే ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు. 100 రోజుల్లో చాలా మంచి పనులు చేశాం. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి పనులు చేసి ప్రజల మన్ననలు పొందుతాం. అందుకే ఇది మంచి ప్రభుత్వం అని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.కార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, ఎంపీటీసీ ఎస్.సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి దుర్గేష్, ఎంపీడీవో శామ్యూల్, తహసిల్దార్ బి. నాగరాజు నాయక్, సర్పంచ్ నాగిరెడ్డి నాగదేవి, ఉప సర్పంచ్ బి. బ్రహ్మాజీ, స్థానిక నాయకులు వి సూర్యారావు, ఎం దుర్గారావు, రంగా రమేష్, పాల వీరాస్వామి, మేడిచర్ల మాధవరావు, పెన్నాడ యజ్ఞేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆర్థికసహాయం అందచేసిన మంత్రి దుర్గేష్




**నిడదవోలు, సెప్టెంబర్ 23,ప్రభాతవార్త :**
భారీ వర్షాలు, వరదల ముంపుకు గురైన 394 మంది. వరద బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి రూ.3వేల ఆర్థిక సాయాన్ని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అందించారు. సోమవారం నిడదవోలు రూరల్ మండలం తాళ్లపాలెం గ్రామంలో వరద బాధితుల వద్దకు స్వయంగా వెళ్లి ప్రభుత్వం తరపున చెక్ లను అందించారు. అదే విధంగా ఇటీవల దేవరపల్లి మండలం చిన్నాయగూడెంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించిన నిడదవోలు మండలం ఉనకరమిల్లి గ్రామానికి చెందిన బొక్కా ప్రసాద్ కుటుంబానికి ప్రభుత్వం ప్రకటించిన 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెక్కును బాధిత కుటుంబానికి మంత్రి అందజేశారు. అంతే కాకుండా వ్యక్తిగతంగా బాధిత కుటుంబానికి మంత్రి దుర్గేష్ రూ.25 వేలు సాయం అందించి పెద్ద మనసు చాటుకున్నారు. ఎవరూ అధైర్యపడవద్దని చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని అభయమిచ్చారు. తమ వంతు సాయంగా అందజేసిన ఆర్థిక సాయం పిల్లలు చదువుకోవడానికి, కుటుంబానికి ఆసరాగా ఉంటుందని సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఇటీవల ఎర్రకాలువ పొంగి పంట నష్టం సంభవించినప్పుడు, కొన్ని గ్రామాల్లో మోకాల్లోతు నీళ్లు వచ్చినప్పుడు తాము స్వయంగా పర్యటించామన్నారు. ప్రజల కష్టాలు కళ్లారా చూశామన్నారు. తొలుత ఎన్యూమరేషన్ చేసినప్పుడు 174 మందిని ఎంపిక చేశామని, అనంతరం కలెక్టర్ తో కలిసి మరో 220 మందిని ఎన్యూమరేషన్ జాబితాలో చేర్చి మొత్తం 394 మందికి బాధితులు నష్టపోయారని గుర్తించామన్నారు. ఒక గ్రామంలో ఇంచుమించు చాలా మందిని ఎంపికచేశామన్నారు. ఇటీవల జంగారెడ్డిగూడెం సమీపంలో రోడ్డు ప్రమాదంలో 7 గురు మృతి చెందగా, ఆయా బాధిత కుటుంబాలకు సత్వరమే ఎక్స్ గ్రేషియా అందించామని గుర్తుచేశారు.ప్రజలకు కష్టం వచ్చినప్పుడు మేమున్నామని ఆదుకునే, భరోసానిచ్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్రం నుండి సహకారం అందిస్తున్న ప్రధాని నరేంద్రమోదీ ప్రజల వద్దకు కష్టం రానీయకుండా చూస్తున్నారన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ అందించామన్నారు. గత ప్రభుత్వం 5 ఏళ్ల కాలంలో చేయలేని పనులు కేవలం 100 రోజుల్లోనే కూటమి ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వరద బాధిత కుటుంబాలకు వ్యక్తిగతంగా తన కష్టార్జితం, సినిమాల ద్వారా సంపాదించిన సొమ్ము రూ.6 కోట్ల ఆర్థిక సాయం చేయడం గొప్ప విషయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు అహర్నిశలు శ్రమించి విజయవాడ నగరాన్ని 9 రోజుల్లోనే యథాస్థితికి తీసుకురావడం మామూలు విషయం కాదన్నారు. నిడదవోలు నియోజకవర్గాన్ని అత్యుత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. అదే విధంగా తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం డి.ముప్పవరం గ్రామంలో 1 సెప్టెంబర్ నుండి 30 సెప్టెంబర్ దాకా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్వంలో జరుగుతున్న పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సీమంతాల కార్యక్రమానికి హాజరైన మంత్రి కందుల దుర్గేష్ మహిళలను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బూర్గుల శేషారావు, మండల తహసిల్దార్ బి నాగరాజు నాయక్, స్థానిక నాయకులు పి. వెంకటరత్నం, పాల వీరస్వామి, రమేష్, సతీష్, పి బాబి, కే సుబ్బారావు, కే నాగమణికంఠ, పి చిరంజీవి, ఎం ప్రసాద్, సర్పంచ్, పి శివరామకృష్ణ, బండి సత్యనారాయణ, సింగంశెట్టి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కళలు, సాంస్కృతిక వారసత్వానికి పెద్దపీట

### -రాబోయే రోజుల్లో సాంస్కృతిక కార్యక్రమాలను మరింత ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం నిర్ణయం

### -ఆనం కళా కేంద్రంలో కూచిపూడి నాట్య ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం, ప్రభాత వార్త, సెప్టెంబర్ 23 :**
రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళలు, సాంస్కృతిక వారసత్వానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం సాయంత్రం రాజమహేంద్రవరంలోని ఆనం కళా కేంద్రంలో శ్రీ లలిత కళ నృత్యనికేతన్ ఆధ్వర్యంలోని భారతీయ నృత్యోత్సవం-13 కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. పోటా పోటీగా అద్భుతంగా కూచిపూడి నృత్యం చేసిన చిన్నారులను మంత్రి అభినందించారు. శుభాశీస్సులు అందించారు. ఆద్యంతం నృత్యోత్సవాన్ని మనసారా తిలకించారు. చిన్నారులతో కలిసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు మంత్రి కందుల దుర్గేష్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మన భాష మన కళా సంస్కృతి ప్రాభవం కోల్పోతున్నామన్న నేపథ్యంలో వందలాది మంది చిన్నారులు కూచిపూడి నృత్య ప్రదర్శన చేస్తుంటే మన కళ శాశ్వతంగా అజరామరంగా నిలిచిపోతుందన్నారు. ఇలాంటి సాంస్కృతిక కళలను ప్రోత్సహించడం ద్వారా యువతను మంచి మార్గంలో తీసుకువెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇలాంటి కళలకు ప్రభుత్వం తరఫున సాయం అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. వ్యయప్రయాసల కోర్చి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులకు, వేలాది మంది చిన్నారులకు తర్ఫీదునిస్తున్న గురువులను మంత్రి ప్రత్యేకంగా అభినందించి, ధన్యవాదాలు తెలిపారు. అద్భుత కళాకారుడిగా ఎదిగి రాజమహేంద్రవరం ప్రాంతానికి కళలు, సాంస్కృతిక పరంగా పేరు తెస్తున్న కళా సేవ విభూషణ్, నాట్య గురువు ఆరవ ఆంజనేయులును మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కళలకు అత్యంత ప్రాధాన్యమిచ్చే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్వతహాగా కళాకారుడైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో కళలకు పెద్దపీట వేయాలని ఆలోచిస్తున్నారన్నారు. సాంస్కృతిక రాజధాని, కళలకు కాణాచి, కళా సాంస్కృతిక వారసత్వం అందించిన రాజమహేంద్రవరంలో పుట్టడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.. అలాంటి ప్రాంతానికి, ఇలాంటి కార్యక్రమాలకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రిగా అతిథిగా రావడం ఆనందాన్ని ఇస్తుందన్నారు. కార్యక్రమంలో నృత్య గురువులు, కార్యక్రమ నిర్వాహకులు, సంగీత నృత్య కళాశాలల అధ్యాపకులు, కూచిపూడి కళాకారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమం సుపరి పాలన దిశగా కూటమి ప్రభుత్వం

### - ఎమ్మెల్యే బత్తుల.



**సీతానగరం సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**
రాష్ట్రంలో సంక్షేమ సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తున్నదని ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ అన్నారు. మండలంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలో చిన కొండేపూడి, గ్రామాల్లో తెదేపా రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం లడ్డు తయారీలో క్షమించరాని తప్పు చేసిందనీ గత ప్రభుత్వం రాక్షస ప్రభుత్వమని ప్రస్తుత కూటమి ప్రభుత్వం దేవతల ప్రభుత్వమని అన్నారు. నియోజక వర్గంలో కూడా 11 రోజులపాటు 108 మందితో ప్రాయచిత్త దీక్షలు చేస్తున్నామని అన్నారు. ఐదేళ్ల పాలనలో ప్రజలు అన్నీ చూసి ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని అన్నారు. గంగాలమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రత - ప్రతి ఒక్కరి బాధ్యత

### -పవర్ గ్రిడ్ డి.జి.ఎమ్ పవన్ కుమార్




**గండేపల్లి సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):**
నేటి వేగవంతమైన ప్రపంచంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది ప్రజారోగ్యానికి, పర్యావరణ సుస్థిరతకు సమాజ శ్రేయస్సుకు మూలస్తంభం లాంటిదని, ప్రతి ఒక్కరు భాధ్యత తీసుకుని పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సమాజ శ్రేయస్సుకు తోడ్పాటునందించాలని పవర్ గ్రిడ్ డి జి ఎమ్ పవన్ కుమార్ తెలిపారు.సూరంపాలెపవర్‌గ్రిడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వచ్ఛత హి సేవ (స్వచ్ఛతే సేవ)" కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులు, మహిళలు విద్యార్థులతో కనీసం వారానికి రెండు గంటలైన పరిసరాల పరిశుభ్రత కోసం పనిచేస్తామని 'స్వచ్ఛత ప్రతిజ్ఞ' చేయించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛతను పాటించడం ద్వారా పరిసరాల పట్ల బాధ్యత వహించవచ్చని, ఇది బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణను, వనరుల పరిరక్షణను ప్రోత్సహిస్తుందని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం పర్యాటకాన్ని ఆకర్షిస్తుందని, స్థానిక ఆర్థిక వ్యవస్థలను మెరుగుపరుస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా "ఏక్ పేడ్ మా కే నామ్ (తల్లి కోసం ఒక మొక్క)" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కోటేశ్వరరావు,చీఫ్ మేనేజర్ వీరేంద్ర, పలువురు ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోట మరణం కళారంగానికి లోటు

**అమలాపురం,సెప్టెంబరు23,ప్రభాతవార్త**
పద్మశ్రీ కోట సచ్చిదానంద శాస్త్రి మరణం హరికథలోకానికి, కళా రంగానికి తీరని లోటు అని పలువురు వక్తలు అన్నారు. అమలాపురం మండలం ఇందుపల్లి లో కోట సచ్చిదానంద శాస్త్రి సంతాప సభ జరిగింది. శ్రీహరి సేవా యజ్ఞ సమితి గొర్తి కొండయ్య శాస్త్రి హరికథ స్మారక సేవాసమితి ఆధ్వర్యంలో కోట సచ్చిదానంద శాస్త్రి సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా 70 ఏళ్ల పాటు అవిశ్రాంతంగా హరికథలు చెప్పిన కోట సచ్చిదానంద శాస్త్రి గత స్మృతులు కోనసీమ ప్రాంతం తో ఆయనకున్న అనుబంధం ఈ సందర్భంగా వక్తలు గుర్తు చేసు కున్నారు. ఈ కార్యక్రమంలో పేరి విశ్వనాథ శర్మ, బ్రహ్మశ్రీ గొర్తి గోపాలకృష్ణ,బ్రహ్మశ్రీ నూకల యజ్ఞ నారాయణ శర్మ,టీ కే విశ్వనాథ్, శిష్ట భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కవురి శారద భాగవతారచే హరికథ నిర్వహించారు.

## ఓఎన్జిసి ఇడితో ఎమ్మెల్యే గొల్లపల్లి సమావేశం

### - త్వరలో మత్స్యకారులకు వేట నష్టపరిహారం



**యానం సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానాంలో మత్స్యకారులుకు చెల్లించాల్సిన ఓఎన్జిసి వేటనష్టపరిహారం త్వరలోనే ఆయా లబ్దిదారుల అకౌంట్లలోకి జమ అవుతాయని సోమవారం గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. ఆయన ఒఎన్జసి సంస్థ ఇడి రత్నేష్ కుమార్ తో వేటనష్టపరిహారం పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే 5,289 లబ్దిదారులకు రూ.91కోట్ల 23లక్షల52వేల, 500 ను పుదుచ్చేరి ప్రభుత్వానికి సంబంధిత ఒఎన్జసి సంస్థ జమ చేసిందన్నారు. 2022 జనవరి 1 నుంచి 2023 ఏప్రిల్ 28 వరకు జమ చేశారన్నారు. యుటిలైజేషన్ సర్టిఫికెట్ సైతం త్వరితగతిన వస్తే మిగిలిన మొత్తాన్ని సైతం విడుదల చేస్తామని తెలిపారన్నారు. అదేవిధంగా 2023 ఏప్రిల్ 28 నుంచి 2024 జనవరి 28 వరకు లబ్దిదారులకు 9 నెలల కాలానికి రావాల్సిన రూ.54 కోట్ల 74 లక్షల 11వేల500 ఈ వారాంతంలో విడుదలచేస్తారని తెలిపారు. దరియాలతిప్ప వద్ద గోదావరి గట్టు సొసైటీ భూముల వద్ద గండి పడిన ప్రదేశం ప్రాంతంలో ఆధునీకరణ పనులకు, చుట్టూ సోలార్ లైట్లు వేసేలా సైతం ఒఎన్ జిసి అధికారులు అంగీకరించారన్నారు. గతంలో ఓఎన్జసి పరిహారం జాబితానుంచి తొలగించిన పలువురు అర్హులైన లబ్దిదారుల పేర్లుకు సైతం మానవతాదృక్పథంతో ఆమోదం తెలుపుతామని హామీ ఇచ్చారు.సిఎస్ఆర్ నిదులు రూ.2.9 కోట్లు ఉన్నాయని దానిని డిశెంబర్ నెల లోపు ఉపయోగించకపోతే అవి వెనుకకు వెళ్లిపోతాయని వారు తెలిపారని సాధ్యమైనంత త్వరగా వాటిని వాడుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని లేనట్లయితే తిరిగి ఒఎన్ జిసి సంస్థకు జమచేయాలని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కోరుకొండ ఆనందరావు, పెద్దలు సబ్బతి శ్రీను, లోకేష్, దాసరి బుజ్జి పాల్గొన్నారు.

## సత్యదేవుని ఆలయంలో శాంతి హెూమం



**అన్నవరం శంఖవరం సెప్టెంబర్ 23 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో శాంతి హెూమం ఘనంగా నిర్వహించారు లోక కళ్యాణార్థం భక్తజన సంరక్షణ అర్థం దేవస్థానం వైదిక బృందం వనదుర్గ ఆలయంలో నిర్వహించారు పూజలో భాగంగా వినాయక పూజ పుణ్యావచన మండపారాధన స్వామి అమ్మవార్ల ఆవాహన హెూమం పూర్ణాహుతి కార్యక్రమాలను వైదిక బృందం శాస్త్రోక్తంగా నిర్వహించారు ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ లోకకళ్యాణార్థం ప్రజల సంరక్షణ అర్థం శాంతి హెూమం నిర్వహించడం జరిగిందని హెూమంలో పాల్గొన్న వీక్షించిన ఫలితం లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు కోటసుబ్బయ్య పి ఆర్ ఓ కృష్ణారావు వేద పండితులు వైదిక బృందం సభ్యులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు అత్తులూరి నాగేశ్వరరావు

### -మాజీ మంత్రి నరసింహం



**జగ్గంపేట గండేపల్లి సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):**
జగ్గంపేట మండలం మల్లిశాలలో అత్తులూరి నాగబాబు,సాయి బాబు,శ్రీనుబాబుల తండ్రి స్వర్గీయ అత్తులూరి నాగేశ్వరరావు చిరస్మరణీయుడని మాజీ మంత్రి తోట నరసింహం అన్నారు. నాగేశ్వరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# రివెంజ్ సేవింగ్స్ ట్రెండ్



'రివెంజ్ సేవింగ్స్'.. వినడానికి ఈ పదం కొత్తగా ఉంది కదూ. ఖర్చును పరిమితం చేయాలనే లక్ష్యంతోనే ఇది మొదలైంది. అకస్మాత్తుగా తెరపైకి వచ్చిన ఈ ట్రెండ్.. ప్రస్తుతం చైనాలో ఎక్కువగా వినిపిస్తోంది. ఇందులో భాగంగానే సోషల్ మీడియాలో కొనసాగుతున్న 'సేవింగ్ పార్టనర్' విధానాన్ని మహిళలే ఎక్కువగా అనుసరిస్తున్నారట. ఏ దేశమైనా కుటుంబ ఆర్థికపరిస్థితి మెరుగ్గా ఉండాలంటే ఆ ఇంటికి మహిళే ఆర్థికమంత్రి కావాల్సి ఉంది. అయితే అక్కడివారు పాటిస్తున్న విధానాలు తెలుసుకుని మనమై ఈ ట్రెండ్‌ను ఫాలో అవుదామా..

లాక్‌డౌన్ తర్వాత ఆ దేశంలో జీరో కొవిడ్ విధానం, అప్పటివరకూ విధించిన కఠిన చర్యలను ఆ ప్రభుత్వం ఎత్తివేసింది. దాంతో అంతా విలాసవంతంగా ఖర్చు చేశారు. తీరా ఇప్పుడు అక్కడి ఆర్థికవ్యవస్థ బలహీనపడే సంకేతాలు కనిపిస్తున్నాయి. దీంతో ఓ ఉద్యమంలా మొదలైన 'రివెంజ్ సేవింగ్స్ పిలుపులో ఇప్పుడు ఎక్కువగా మహిళలే ఉన్నారట. నగదు పొదుపులో వీళ్లంతా కొత్త మార్గాలనూ వెతుకుతున్నారట. దీనికి అనుసంధానంగా సేవింగ్ పార్టనర్ హ్యాష్‌ట్యాగ్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చినదానికి 17 లక్షలకుపైగా వ్యూస్ వచ్చాయని ఓ డేటా విశ్లేషణ సంస్థ తెలిపింది. ఆన్‌లైన్ గ్రూప్స్‌లో వేలమంది ఈ పొదుపు పార్టనర్‌ను వెతకగా, వీరిలో 20-40 ఏళ్ల మధ్య ఉన్న మహిళలే ఎక్కువ శాతం ఉన్నట్లు తేలింది. పెనుభారంగా మారిన పిల్లల చదువులతోపాటు ప్రస్తుతం దేశార్థిక వ్యవస్థ బాగా లేకపోవడంతో రానున్న రోజుల్లో ఉద్యోగం పోవడం, జీతం తగ్గడంవంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు జాగ్రత్త వంటివే తమను పొదుపువైపు అడుగులేసేలా చేశాయని మహిళలు ఈ సర్వేలో చెప్పారు.

**పొదుపు ఎలా అంటే...** సేవింగ్ పార్టనర్ వెబ్‌సైట్స్‌లో చాలా పొదుపు సంఘాలుంటాయి. ఇందులో మహిళలు సభ్యులుగా చేరి తాము రోజూ ఎంత దాచుకున్నాం, ఎంత ఖర్చు చేశామన్నది రికార్డు చేస్తుంటారు. సభ్యుల్లో ఒకర్ని ఒకరు సంప్రదించుకుని ఖర్చుల్ని తగ్గించుకుంటారు. సహచరుల సూచనలు పాటించి నెలవారీ ఖర్చుల్లో దాదాపు 40 శాతాన్ని ఆదా చేయగలుగుతున్నారు. మరికొందరైతే ఆన్‌లైన్‌లో ఆర్డరు తెప్పించుకోవడం మానేసి బుద్ధిగా వంట చేసుకుంటున్నారు. ఇలా తమ దుబారాను తగ్గించారు. కొందరైతే ఫోన్‌లో చెల్లించే విధానానికి దూరంగా ఉంటూ, నగదునే వినియోగిస్తున్నారు. దీంతో తమ ఖర్చెంతో తెలుస్తోందని చెబుతున్నారు. అంతేకాదు, పొదుపునకు సంబంధించిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని అందులో రోజూ ఎంతో కొంత నగదు వేస్తున్నారు. ఈ యాప్‌ను లక్షలమంది మహిళలు ప్రస్తుతం అనుసరిస్తున్నారు. గతంలో షాపింగ్‌కెళ్లి అవసరం లేని వస్తువులనూ కొనే పద్ధతి కాకుండా, ముందుగానే అవసరమైనవాటిని మాత్రమే కాగితంపై రాసి మరీ తెచ్చుకోవడం మొదలుపెట్టారట. వీటిని మనమూ అనుసరిద్దామా! ◻

# ఆసియాలోనే తొలి కాఫీ టేస్టర్..

**ఆర్ధ శతాబ్దం క్రితం.. ఓ అమ్మాయి ఫుడ్ టెక్నాలజీలో పిజి చేయడమే విశేషమైతే, కాఫీ టేస్టర్‌ని అవుతానంటే.. తల్లిదండ్రులు ఒప్పుకోవడం అంతకన్నా గొప్ప విషయం.కాబట్టే ఆసియాలోనే తొలి కాఫీ టేస్టర్‌గా నిలిచారు.. సునాలినీ మీనన్. ఈ రంగంలో ఎన్నో ప్రతిష్ఠాత్మక అవార్డుల్నీ అందుకున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఇండియన్ కాఫీ ఫెస్టివల్‌కి ముఖ్య అతిథిగా వచ్చిన ఆమె గూర్చి తెలుసుకుందాం..**



**కుటుంబ నేపథ్యం..** మాస్టర్స్‌కి వెళ్లేందుకు మీసాకోసం ఎదురుచూస్తోంటే.. టేస్టర్ కావాలన్న కాఫీ బోర్డు నోటిఫికేషన్ చూసి అప్లై చేశా. ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూల్లో మంచి మార్కులొచ్చినా డాక్టరేట్ లేదనీ, పెళ్లి చేసుకుని వెళ్లిపోతుందనీ సభ్యులు వద్దన్నారు. కానీ ఛైర్మన్‌కి నా సమాధానాలు నచ్చడంతో ఉద్యోగం వచ్చింది. అయితే కాఫీ టేస్టర్ కావడానికి మా నాయనమ్మా కారణమే. తను కాఫీ ప్రియురాలు. వారానికోసారి మార్కెట్‌కి వెళ్లి లియో కాఫీ గింజల్ని ఎంచి మరీ తెచ్చుకునేది. ఉదయన్నే వాటిని గ్రైండ్ చేస్తోంటే ఆ వాసనకి అక్కడే తిరిగేవాళ్లం. నానమ్మ చెంబుతో తాగుతూ మాకు గ్లాసులో ఇచ్చేది. ఇక, మా అంకుల్ ఒకరు మున్నార్‌లో టీ టేస్టర్. టీ సిప్ చేశాక ఆయన పుక్కిలించడం గమ్మత్తుగా అనిపించి మేమూ అలాగే చేసేవాళ్లం. బహుశా అదీ నన్ను ప్రభావితం చేసి ఉండొచ్చు.

కాఫీ టేస్టర్‌గా ఎన్నో రుచి చూస్తూ ఉంటాను. మీకేది నచ్చుతుంది... ఫిల్టర్ కాఫీ, బ్లాక్ కాఫీలంటే ఇష్టం. రోజూ కనీసం 3 కప్పుల బ్లాక్ కాఫీ తాగుతా. స్టార్ బక్స్ సైతం ఫిల్టర్ కాఫీని ప్రవేశపెట్టడం మనకెంతో గర్వకారణం. ఇథియోపియా ఫేలవర్ బాగా నచ్చుతుంది. కాంగో బేస్డ్ బటర్‌కప్ కాఫీ ఇష్టం. దీని సువాసన అద్భుతం. క్రీమిగా ఉండే ఈ కాఫీ తాగేశాక ఆ రుచి చాలాసేపు నోట్లోనే ఉంటుంది.

**కెరియర్ ఇలా సాగింది?..** పురుషాధిక్య రంగంలో ఎన్నో సవాళ్లని సమర్థంగా ఎదుర్కొన్నా. కాబట్టే అసిస్టెంట్ టేస్టర్ నుంచి క్వాలిటీ కంట్రోల్ హెడ్ స్థాయికి ఎదిగా. చిన్నవయసులో ఉన్నతస్థాయికి చేరినా అమ్మాయిని కాబట్టి నా సలహాలు పట్టించుకునేవారు కాదు. అయినా 20 ఏళ్లకు పైగా చేసి బయటికొచ్చా. ఆ సమయంలోనే లిబరలైజేషన్ కారణంగా రైతులు నేరుగా పంటని అమ్ముకునే అవకాశం వచ్చింది. అయితే కాఫీ గింజల నాణ్యతకి ఏ జాగ్రత్తలు తీసుకోవాలో వాళ్లకు అవగాహన లేదు. అందుకే కాఫీ ల్యాబ్ లిమిటెడ్‌ను ప్రారంభించాం. నేను గింజల్ని చూసి ఎక్కువ ఎండాయా లేదా ఆవుల కొట్టంలో ఎండబెట్టారా గ్రహిస్తా. గింజల ప్రాసెసింగ్‌లో ఫెర్మంటేషన్, రోస్టింగ్, స్టోరేజ్.. ఇవన్నీ ముఖ్యమే వాటి గురించి రైతులకి సలహాలిస్తా. వీళ్లతోపాటు బ్రాండ్ల వరకూ అంతా మా క్లయింట్‌లే.

**ఈ రంగంలో నైపుణ్యం ఎలా..?** ఓసారి ఇటలీలో ట్రీస్టే ఫెయిర్‌కి వెళ్లాను. భారత్ నుంచి ఏకైక ప్రతినిధిని నేనే. చీరకట్టులో ఉన్న నన్ను ఒక పెద్దాయన ఆశ్చర్యంగా చూసి పలకరించారు. ఆయనే డాక్టర్ ఎర్నెస్టో ఇలీ. సుప్రసిద్ధ ఇలీ కాఫీ ఛైర్‌పర్సన్. తన రోస్టెరీకి పిలిచి కాఫీ కెమిస్ట్రీ గురించి వివరించారు. ఆయనే నా గురువు. ఇథియోపియా, గ్వాటెమాలా, యూఎస్‌ఎ నిపుణుల నుంచీ నేర్చుకున్నా. క్రమంగా వాసన, రూపాన్ని బట్టి కాఫీ రుచిని అంచనా వేసే స్థాయికి ఎదిగాను.



నిజానికి అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిల బాగా కష్టపడతారు. మా దగ్గరా చూస్తుంటా. వర్క్ ఉంటే పూర్తి చేసి వెళతాం అని మహిళలంటే.. అబ్బాయిలు మర్నాడు చేస్తామంటారు. కాఫీ రంగంలోనూ మహిళలకు అవకాశాలు పుష్కలం. కావాల్సిందల్లా ప్రయోగాలు చేసే ధైర్యమే. అది ఉన్నవాళ్లు స్టార్టప్స్‌తో వస్తున్నారు. ఒక్కటైతే నిజం.. అమ్మాయిలకి జ్ఞానమే శక్తి.. అది ఉంటేనే పురుషాధిక్య రంగాల్లో ఎదగగలం. రోజూ వంద కాఫీలైనా రుచి చూస్తా. ఎప్పుడూ వెగటు అనిపించలేదు. ఎందుకంటే..రుచి చూడటం అనేది శాస్త్రీయ పద్ధతిలో జరుగుతుంది. ఒక్కో ఉష్ణోగ్రత దగ్గర రుచి ఎలా ఉందీ ఎలా మారిందీ.. ఇలా అన్నీ గుర్తుపెట్టుకోవాలి. దీనికి ఏకాగ్రత అవసరం. అర్థవంతంగా ఆస్వాదించడం.. ఇలా ఎన్నో నేర్పింది. ఎందరినో స్నేహితుల్ని చేసింది. ◻

# ఇంట్లో ఏం నేర్పుతున్నారు?



వేప విత్తును నాటి.. మామిడి పళ్ల ఆశించడం సమంజసమేనా? పిల్లల అలవాట్లకు, వారి వ్యక్తిత్వానికి పునాది.. కుటుంబమే ఇంట్లో వారు చేసేవే. వ్యక్తిత్వంగా మారతాయి. నేర్చుకునేవే..

అలవాట్లుగా రూపాంతరం చెందుతాయి. ఇంట్లో మీరు పాటించే విలువలే వారి భవిష్యత్తును నిర్దేశిస్తాయి. అందుకే పిల్లలకు ఏదైనా నేర్పాలనుకున్నప్పుడు, అలాంటి వాతావరణం ఇంట్లో ఉందా అన్నది గమనించండి!

**సూత్ర బంధం:** మీది చిన్న కుటుంబమైనా.. ఉమ్మడిగా ఉంటున్నా.. సమష్టిగా కొన్ని నిర్ణయాలుండాలి. ఏ సమయంలోగా లేవాలి, ఎప్పుడు ఏ పని చేయాలో సూత్రీకరణ జరగాలి. ఫోన్ వాడకం.. ఆటల సమయం.. **యోగా.. డ్యాన్స్..** ఇలా ప్రతిదానికీ సమయపాలన ఉండాలి. అవి పిల్లలకు స్పష్టంగా తెలియాలి. వీటిని కుటుంబ మంతా ఆచరిస్తుంటే అదే చిన్నారులకూ అలవాటుగా మారుతుంది. ఇది పిల్లల ఎదుగుదలలో ముఖ్యపాత్ర పోషిస్తుంది.

**ఎవరితో ఎలా:** అమ్మతో ఎలా మాట్లాడాలి అమ్మమ్మతో ఎంత ప్రేమగా ఉండాలి.. నాన్నను ఎలా అడగాలి. తాతను ఎలా గౌరవించాలి. ఇవన్నీ మిమ్మల్ని చూసే పిల్లలు నేర్చుకుంటారు. వారి ప్రవర్తనకు కుటుంబమే మార్గదర్శి. మాట, నడవడిక, వ్యక్తిత్వం అన్నీ వారిని ప్రభావితం చేసే విషయాలే.. కాబట్టి ఇంట్లో మంచి వాతావరణం ఉండేలా చూసుకోవడం మీ బాధ్యత.

**సానుకూల దారిలో..** ఎదగడానికెందుకురా తొందర.. అని పిల్లలకు వెనకడుగులు నేర్పకండి. ఎదరబతుకంతా చిందరవందర.. అంటూ వారిని గందరగోళానికీ గురికానీయకండి. వారు అందమైన భవిష్యత్తును కలగనేలా ప్రోత్సహించండి. పసివయసులో వారి మనసులో ఏర్పడ్డ చిత్రణలు తర్వాత గొప్ప సంకల్పాలుగా మారొచ్చు. అవి వారి భవిష్యత్తుకే కాక.. సమాజానికీ మేలిమలుపు కావచ్చు.. అందుకే వారిని సానుకూల దృక్పథంతో సాగిపోనివ్వండి. ఎట్టిపరిస్థితుల్లోనూ నెగెటివ్ ఆలోచనల బీజాలు నాటకండి.

**వినమని చెప్పండి..** అందరితో కలిసిమెలిసి ఉండడం.. మాట్లాడడం పిల్లల పెరుగుదలలో చాలా ముఖ్యాంశం. భిన్నమైన దృక్కోణాలు వారు వినడం ద్వారా ఆయా విషయాలపై వారిదైన అంచనాకు వస్తారు. ఇక్కడో విషయం పిల్లలకు మాట్లాడడం కంటే వినడం ద్వారా ఎక్కువ పరిజ్ఞానం వస్తుంది కాబట్టి వారు ఎక్కువ వినేలా.. నేర్చుకునేలా ప్రోత్సహించండి. ◻

# పొడవైన కురులకు..

వాలు జడ చాలామంది అమ్మాయిల కల. కానీ ఎన్ని ప్రయత్నాలు చేసినా అది నెరవేరని వారే ఎక్కువ. అలాంటివారు ఈసారి స్టార్ అనీస్ లేదా అనాసపువ్వు ప్రయత్నించండి. బిర్యానీకి ఘుమఘుమలు అందించే ఈ దినుసులు కురులు వేగంగా పెరగడంలో చాలా బాగా సాయపడు తుందట. ఇంతకీ ఎలా వాడాలంటే.. ఈ పువ్వు ల్లోని విత్తనాలను ఓ పదింటిని కచ్చా పచ్చాగా దంచి, ఒక గాజు సీసాలో వేయాలి. తరవాత అరకప్పు కొబ్బరినూనెను ఆ పొడి మునిగేలా పోసి, ఎండలో ఉంచాలి. నూనె వేడెక్కాక నేడే పాత్రలోకి వడపోయాలి. తలస్నానం చేసే



ముందురోజు రాత్రి పెట్టుకుంటే సరి. లేదంటే అరకప్పు కొబ్బరిపాలకు స్పూను చొప్పున ఆలివ్ నూనె, అనాస పువ్వు నూనె, కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్ కలిపి, తలకు పట్టించి, అరగంటయ్యాక గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే సరి. వీటిల్లో నచ్చినదాన్ని వారానికి రెండుసార్లు ప్రయత్నిస్తే చాలు. స్టార్ అనీస్ విత్తనాల్లోని షికిమిక్ యాసిడ్. .కెరటిన్ పెరుగుదలలో సాయపడు తుంది. దీంతో కురులు వేగంగా పెరుగుతాయి. వీటల్లోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చుండ్రుకీ చెక్ పెట్టేస్తాయి. అంటే రెండిందాలా

# మీ కూరల్లో పోషకాలు ఉంటున్నాయా?

చాలా మంది ఆహారంలో ఏం తింటున్నా మనే దానిపైన చేపేంత శ్రద్ధ.. వాటిని ఎలా వండుతున్నారనే దానిపై పెట్టరు. ఇదే చాలా ముఖ్యమంటున్నారు పోషకాహార నిపుణులు. అందుకోసం వాళ్లు ఏం జాగ్రత్తలు చెబుతున్నారంటే.. సమయాభావంతోనో, పని వెసులుబాటు కోసమో కూరగాయలూ, పండ్లను ముందే



ముక్కలుగా కోసి పెట్టుకుంటారు కొందరు. కానీ అది మంచి విధానం కాదంటారు నిపుణులు. పండ్లూ, కూరగాయల్ని కోసం ఉంచడంవల్ల. సమయం గడిచేకొద్దీ వాటిల్లోని విటమిన్లూ, ఖనిజలవణాల విలువ తగ్గడం మొదలవుతుంది. ఫ్రోజెన్ వెజిటబుల్స్‌ని అమ్మే సంస్థలు వాటిలోని పోషకాలు పోకుండా కొన్ని చర్యలు చేపట్టినా.. వండే ముందు కోసిన వాటి లోనే పోషకాలు ఎక్కువ.

◆. కూర గాయల ముక్కలు రెడీమేడ్‌గా దొరుకు తున్నాయి. వీటిలో పోషకాల తరుగుదలతో పాటు పరి శుభ్రతా సమస్యగా ఉంటుందం టారు. అందుకని తాజా పండ్లూ, కూరగాయల్ని నేరుగా కొని శుభ్రపరిచి తినడం, వండుకోవడం ముఖ్యం. ఇలా చేయడంవల్ల వాటిపైన ఉండే హానికర బ్యాక్టీరియా, రసాయనాలు పోవడమే కాదు, పోషకాల్నీ పూర్తిస్థాయిలో పొందొచ్చు.

◆ నిల్వ ఉండే పండ్లూ అందుబాటులో ఉన్నాయి. క్యాన్‌లో ఉంచే ఫైనాపిల్, స్ట్రాబెర్రీలు అలాంటివే. అయితే నిల్వ ఉండేందుకు వీటిలో హెచ్చుస్థాయిలో పంచదార, ఉప్పు కలుపుతారు. ఇవి ఆయా పదార్థాల పోషక విలువల్ని తగ్గిస్తాయి.

◆ వంట చేయడమంటే సమయాన్ని ఆదాచేయడం కాదు, మన ఆరోగ్యాన్ని పెంచుకోవడానికి పోషకాల్ని అందించడం. వండే విధానాన్నిబట్టి పోషకాలు ఉండటం, తగ్గటం జరుగుతుంది. పదార్థాల్ని ఉడికించాక వాటినుంచి నీటిని వేరుచేస్తే ఆ నీటితోపాటు పోషకాలూ పోతాయి. కూరగాయల్ని ఆవిరి విధానంలో ఉడికిస్తే.. పోషకాలు తగ్గకుండా ఉంటాయి.

◆ కూరగాయల్ని పెద్ద ముక్కలుగా కోసి వండినప్పుడు వాటిలో పోషకాలు తగ్గే ముప్పు తక్కువ. చిన్నవిగా కనిపించినా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడంలో ఇవన్నీ చాలా ముఖ్యమైన అంశాలు. ◻

# తేన్పులతో ఇబ్బందా..

తేన్పులతో కొన్నిసార్లు చాలా ఇబ్బందిగా ఉంటుది. కడుపు, చాతీలో మంటగా అనిపిస్తుంది. తిన్న ఆహారం అరగదు, అస్తమానూ తేన్పులూ వస్తుంటాయి. ఈ సమస్యకు లవంగాలు చక్కని పరిష్కారాన్ని చూపిస్తాయి. వీటిని తినడం వల్ల నోట్లో లాలాజలం ఎక్కువగా ఊరుతుంది.



జీర్ణక్రియ మెరుగు పడు తుంది. తల నొప్పి, సైనస్, జలుబుల నుంచీ ఉపశమనం కలిగిస్తాయి. రోగనిరోధక వ్యవస్థనూ మెరుగు పరుస్తాయి. ◻

# నిండు నూరేళ్లు

చావు, మరణం లాంటి పదాలు వింటేనే మనకు దడ పుడుతుంది. మృత్యువు నుంచి అమృతత్వానికి నడవాలంటుంది బృహదారణ్య ఉపనిషత్తు. యముడి గురించి రుగ్వేదంలో ఓ యమధర్మరాజా! నీ త్యాగంతనట మాకు జ్ఞానోదయం కలిగించావు. సూర్యుడి పుత్రుడివైన నువ్వు మృత్యువును సైతం ఎదిరించి, ఉన్న స్థానం అలంకరించావు. నువ్వే మార్గదర్శివి అనడం చూస్తాం. శరీరాన్ని త్యాగం చేసి మృత్యుంజయుడయ్యాడు యముడు. పితృదేవతలు యమలోకంలోనే ఉంటారు. ఒక సందర్భంలో అమృతత్వం సాధించేలా దీవించమని కణ్వుడి సంతతికి చెందిన ఇరింబతి మహర్షి కోరాడు. మానవమాత్రులైన మనకు అది సాధ్యం కాదు కనుక.. ధర్మమార్గాన్ని అనుసరించి జీవన్ముక్తి సాధించాలి. అదే పరమార్థ సాధన. ధర్మాత్ములను ధర్మమే రక్షిస్తుంది. ధర్మరాజుకు తోడుగా స్వర్గానికి వెళ్లింది ధర్మమే. సాధన అంటే ప్రయత్నం. అభ్యాస యోగం. నేను పరబ్రహ్మ స్వరూపాన్ని.. ఓంకారం నా నిజరూపం అని మనసులో భావిస్తూ ధ్యానిస్తే.. లోపలున్న దైవత్వం మేల్కొంటుందని పెద్దలు చెబుతారు. అదే మృత్యువును జయించే మార్గం అంటుంది వేదసూక్తం. భూలోకం అన్ని లోకాల కన్నా మిన్న అని పేర్కొంది అథర్వ వేదం. భూమాత గొప్పతనాన్ని వివరించింది భూమి సూక్తం. అందువల్ల సత్యం, ధర్మం, తపం, దీక్ష, యజ్ఞం ఈ దివ్యకర్మలు ఆచరిస్తూ నిండు నూరేళ్లు జీవించి జీవితాన్ని సార్థకం చేసుకోవడమే మన కర్తవ్యం. ◻



ఆధ్యాత్మికం

# పండంటి నిద్రకు..

**రోజంతా పనిచేసి, అలసటతో పడక మీదకి చేరతాం. తీరా కంటిపై కునుకు వచ్చేసరికి వేకువజాము అవుతుంది. ఈ సమస్యకు నిపుణులు చెబుతున్న పక్కా ఫార్ములా 10-3-2-1 గురించి తెలుసుకుందాం..**

◆ పడక మీదకి చేరడానికి 10 గంటల ముందు కాఫీ, టీ వంటి పానీయాలు తీసుకోకూడదు. వీటిలోని కెఫీన్ నాడీవ్యవస్థను ప్రేరేపించి సహజ నిద్రకు అంతరాయాన్ని కలిగిస్తుంది. మితిమీరిన కెఫీన్ తీవ్ర ఆందోళననూ దరిచేరుస్తుంది. మధ్యాహ్నం తర్వాత వీటికి దూరంగా ఉంటేచాలు. నిద్రలేమి సమస్య ఉండదు.

◆. ఇంటి పని లేదా ఆఫీసు పనిని నిద్రకు '2' గంటల ముందే ఆపేయాలి. లేదంటే వాటి తాలూకు ఒత్తిడి మెదడుపై పడి నిద్రను దూరం చేస్తుంది. అలాకాకుండా మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తే చాలు.

◆. నిద్రపోవడానికి '3' గంటల ముందు త్వరగా జీర్ణమయ్యే డిన్నర్ తీసుకోవాలి. దీంతో జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేసి పొట్ట తేలికగా ఉన్న భావన కలుగుతుంది. పడకపైకి చేరిన వెంటనే హాయిగా అనిపిస్తుంది.



◆. నిద్రకు '1' గంట ముందే స్క్రీన్ చూడటం ఆపేయాలి. ఫోన్ ఛాటింగ్, టివి చూడటం వంటివాటిని ఆపేయాలి. వీటి నుంచి విడుదలయ్యే నీలికాంతి కళ్లపై ప్రభావాన్ని చూపుతుంది. మెదడుకూ ఇబ్బంది దీంతో నిద్రలేమికి కారణమవుతుంది. ◻

# వర్షాల్లో పిల్లలు జబ్బు పడకుండా !



వర్షాకాలం బోలెడు వ్యాధులను వెంట పెట్టుకొస్తుంది. ఈ కాలంలో వాతావరణంలో తేమ శాతం పెరగడం వల్ల బ్యాక్టీరియా, వైరస్‌లు ముప్పేట దాడి చేస్తాయి. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లలపై వీటి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వీటికి తోడు దోమలు, కలుషిత నీరు-ఆహారం పిల్లల ఆరోగ్యాన్ని మరింత ప్రమాదంలోకి నెడతాయి. అందుకే ఈ కాలంలో తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం విషయంలో మరింత శ్రద్ధ వహించాలంటున్నారు వైద్య నిపుణులు.

**జ్వరమా?..** వర్షపు నీటిలో ఎక్కువగా ఆడుకోవడం, బయట దొరికే ఆహారపదార్థాలను తినడం, కాస్త తేమగా ఉన్న దుస్తులు ధరించడం..



ఇలా వర్షాకాలంలో పిల్లలు చేసే కొన్ని పొరపాట్లు వివిధ అనారోగ్యాల్ని తెచ్చిపెడతాయి. ఇక వాతావరణంలోని అధిక తేమ దోమల వ్యాప్తికి కారణమవుతుంది. ఫలితంగా పిల్లలు డెంగ్యూ, మలేరియా, న్యుమోనియా.. వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. తీవ్రమైన జ్వరం, ఒళ్లు నొప్పులు, వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి మొదలైనవి. కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. ముఖ్యంగా డెంగ్యూ, న్యుమోనియా విషయాల్లో ఏమరపాటు తగదని గుర్తుపెట్టుకోండి.

**ఆహారం, నీళ్లు కూడా...** వర్షాకాలంలో దోమల వ్యాప్తి కారణంగా ఆహారం, నీరు కూడా కలుషితమయ్యే అవకాశం ఉంది. ఇలా కలుషితమైన ఆహారం, నీరు తీసుకోవడం వల్ల టైఫాయిడ్, డయేరియా, కామెర్లు వంటి వ్యాధులు వ్యాప్తిస్తాయి. వర్షాకాలంలో పూర్తిగా ఆరని దుస్తులు-చెప్పులు వేసుకోవడం వల్ల పిల్లల్లో గజ్జి, తామర వంటి చర్మ సమస్యలు కూడా తలెత్తుతాయి. ఇక వాతావరణంలో మార్పుల వల్ల జలుబు, దగ్గు.. వంటి సీజనల్ సమస్యలు తల్తెతడం సహజం. అయితే ఆస్తమా వంటి శ్వాసకోశ సంబంధిత సమస్యలున్న పిల్లలపై ఇవి మరింత ప్రతికూల ప్రభావం చూపుతాయి.



**పిల్లలను ఇలా కాపాడుకుందాం...** వర్షాకాలంలో పిల్లల్లో తలెత్తె ఇలాంటి అనారోగ్యాల నుంచి వారిని కాపాడుకోవాలంటే తల్లులు కొన్నిప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

✦ పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగేలా పండ్లు, పాలు, గుడ్లు, నట్స్.. మొదలైనవి ఎక్కువగా తినిపించాలి.

✦ కూరగాయలు, పండ్లను ఉప్పు నీటితో శుభ్రం చేసిన తర్వాతే పిల్లలకు అందించాలి.

✦ భోజనానికి ముందు, వాష్‌రూంకు వెళ్లొచ్చిన తర్వాత పిల్లలు తమ చేతులు శుభ్రంగా కడుక్కునేలా జాగ్రత్త వహించాలి. ✦ ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉండేందుకు వీలుగా పిల్లలు తడి దుస్తులు, చెప్పులు, సాక్స్‌లు ధరించకుండా చూడాలి.

✦ దోమ కాటు నుంచి రక్షణ పొందేందుకు వీలుగా ఫుల్ స్లీవ్స్ ఉన్న దుస్తులనే పిల్లలకు తొడగాలి.

✦ తులసి, లావెండర్.. వంటి మొక్కలను ఇంటి ఆవరణలో పెంచుకుంటే దోమల బెడద నుంచి తప్పించుకోవచ్చు.

✦ పూలకుండీలు, ఇంటి చుట్టుపక్కల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి.



✦. ఇంట్లోని చెత్తను ఏరోజుకారోజు బయట పడేయాలి.

✦. ఆహార పదార్థాలు, తాగేనీటిపై దోమలు వాలకుండా మూతలు పెట్టాలి.

✦. వర్షాకాలంలో సీజనల్ అలర్జీలు సాధారణమే అయినప్పటికీ నిర్లక్ష్యం చేయకూడదు. ఇవి క్రమంగా డెంగ్యూ న్యుమోనియా వంటి వ్యాధులకు దారి తీసే ప్రమాదం ఉంది. కాబట్టి వెంటనే వైద్యులను సంప్రదించడం మేలు. ◻

# 'హరి హర వీర మల్లు' కొత్త షెడ్యూల్

సినీ రంగంలో తిరుగులేని కథానాయకుడిగా పేరు సంపాదించుకున్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, రాజకీయ రంగంలోనూ అదే స్థాయిలో రాణిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్, ప్రజాసేవలో పూర్తిగా నిమగ్నమై ఉన్నారు. దీంతో సినిమాలకు ఆయన సమయం కేటాయించలేక పోతున్నారు. పవన్ కళ్యాణ్‌ను మళ్లీ వెండితెరపై చూసుకొని, థియేటర్లలో అసలుసిసలైన పండుగ వాతావరణాన్ని తీసుకురావాలని, అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకుఅభిమానుల ఎదురుచూపులు ఫలించబోతున్నాయి. వారిసుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలుకుతూ, ప్రతిష్ఠాత్మక చిత్రం హరి హర వీర మల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ 2025 మార్చి 28న భారీస్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. హరి హర వీర మల్లు చిత్రంలో పవన్ కళ్యాణ్ మొదటిసారి చారిత్రాత్మక యోధుడి పాత్రలో కనిపించను న్నారు. సుదీర్ఘ విరామం తర్వాత, ఈసినిమా యొక్క మిగిలిన చిత్రీకరణను పూర్తిచేయడానికి పవన్ కళ్యాణ్ రంగంలోకి దిగారు. చిత్ర బృందంలోని ప్రతి ఒక్కరూ ఆయన విలువైన సమయాన్ని వృథా చేయకుండా పక్కా ప్రణాళికతో చిత్రీకరణకు ఏర్పాట్లు చేశారు. హరి హర వీర మల్లు సినిమా కొత్తషెడ్యూల్ సెప్టెంబర్ 23న విజయవాడలో ప్రారంభమైంది. హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్ ఆధ్వర్యంలో భారీ యుద్ధ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. దిగ్గజ కళా దర్శకుడు తోటతరణి ఆధ్వర్యంలో చిత్ర బృందం భారీ సెట్‌ను నిర్మించింది. ఈభారీ యుద్ధ సన్నివేశాలను, 400మంది ఫైటర్లతో పాటు, భారీ సంఖ్యలో జూనియర్ ఆర్టిస్టులతో చిత్రీకరిస్తున్నారు. సీనియర్ నటులు నాజర్, రఘు బాబు, అయ్యప్ప పి.శర్మలతో పాటు సునీల్, నర్రాశ్రీను, నిహార్ వంటి ప్రముఖ నటులు కూడా ఈ చిత్రీకరణలో భాగంకానున్నారు. ఈ భారీ యుద్ధ సన్నివేశాలను మునుపెన్నడూ చూడని స్థాయిలో అత్యద్భుతంగా తెరకెక్కించడానికి ప్రముఖ ఛాయాగ్రహకుడు మనోజ్ పరమహంస, విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ శ్రీనివాస్ మోహన్‌ల తో కలిసి యువ దర్శకుడు జ్యోతి కృష్ణ పూర్తి ప్రణాళికలతో సిద్ధమయ్యారు.



# పుష్ప-2 ది రూల్ కౌంట్‌డౌన్ స్టార్ట్

ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టి పుష్ప-2 దిరూల్ మీదే. ఈ సినిమాకున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా భారతీయ సినీ పరిశ్రమ యావత్ ఎదురుచూస్తున్న సినిమా ఇది. అది మన తెలుగు సినిమా కావడం గర్వకారణం. ఇక 'పుష్ప-2'ది రూల్ డిసెంబర్ 6న ప్రారంభం కానున్న పుష్ప రాజ్ రూల్‌కు కౌంట్ స్టార్ట్ అయ్యింది. మరో 75 రోజుల్లో అంటే డిసెంబర్ 6న పుష్ప-2 రూల్ బాక్సాఫీస్‌పై ప్రారంభం కానుంది. ప్రతి సీన్‌కు గూజ్‌బంప్స్‌తో పాటు పుష్ప ది రూల్‌కు అందరూ ఫిదా అయిపోవాల్సిందే అంటున్నారు చిత్ర మేకర్స్. పుష్ప దిరైజ్‌తో బార్డర్‌లు దాటిన ఇమేజ్‌తో అద్వితీయమైన నటనతో ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేయని క్రేజ్‌తో దూసుకుపోతున్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ పుష్ప-2లో మైస్మరూజింగ్ నటన కోసం, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ టేకింగ్, మేకింగ్ కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ సంస్థల పతాకంపై ప్రముఖ నిర్మాతలు, నవీన్ ఏర్నేని, వై రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్మాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం నుంచి వచ్చిన రెండు సాంగ్స్, టీజర్‌కు ఎంతటి అనూహ్యామైన స్పందన వచ్చిందో తెలిసిందే. దేవిశ్రీ ప్రసాద్ అందించిన ట్రెండీ పాటలకు అద్వితీయమైన స్పందన వచ్చింది. ఇక పుష్ప-2 ది రూల్ నుంచి రానున్న ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కూడా అంతే క్రేజీతో రాబోతోంది. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ చిత్రం, మరోవైపు నిర్మాణానంతర పనులను కూడా శరవేగంగా జరుపుకుంటోంది. కంటెంట్‌పరంగానే కాకుండా టెక్నికల్‌గా కూడా పుష్ప-2 అత్యున్నత స్థాయిలో ఉండబోతుంది. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ చిత్రం, మరోవైపు నిర్మాణానంతర పనులను కూడా శరవేగంగా జరుపుకుంటోంది. కంటెంట్ పరంగానే కాకుండా టెక్నికల్‌గా కూడా పుష్ప-2 అత్యున్నత స్థాయిలో ఉండబోతోంది.



# తెలంగాణకు మహేష్‌బాబు రూ.50 లక్షల విరాళం

తెలంగాణలో ఇటీవల వచ్చినభారీ వర్షాలు వరదల వల్ల పలు ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయి. విపత్తు నుంచి బయటపడేందుకు సాయం అందించడానికి పలువురు ప్రముఖులు, టాలీవుడ్ హీరోలు ముందుకొచ్చారు. ఈ క్రమంలోనే సూపర్ స్టార్ మహేష్ బాబు తన సతీమణి నమ్రత శిరోద్కర్‌తో కలిసి తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డిని కలిసి ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 లక్షల విరాళం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఎంతో కలిసి ఫోటోలు కూడా దిగారు. మహేష్ చేసిన విరాళం గురించి సిఎం స్పందిస్తూ, ప్రముఖ సినీ నటుడు జి.మహేష్ బాబు దంపతులు ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 లక్షలు విరాళం అందచేశారు. ఎఎంబి తరపున మరో రూ.10 లక్షల విరాళం అందచేశారు. వారికి నా



అభినందనలు అని తెలిపారు. అన్నట్లు మహేష్‌బాబు అటు ఆంధ్రప్రదేశ్ సిఎం సహాయనిధికి కూడా రూ.50లక్షల విరాళం ప్రకటించిన విషయంవిదితమే. మహేష్‌బాబు చేసిన ఈ సహాయం పునరావాస కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడుతుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

# 'మజాకా' ఫస్ట్ లుక్ లాంచ్

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమాకి ధమాకా మేకర్ త్రినాధ రావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. మాస్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాత. ఈ హెల్తీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్, రిలీజ్ టైం రివిల్ చేయడం ద్వారా మేకర్స్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. ఎస్‌కె30కి 'మజాకా' అనే టైటిల్ పెట్టారు. టైటిల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సందీప్ కిషన్ పర్ఫెక్ట్ సంక్రాంతి బుల్లోడుగా కనిపించారు. సంప్రదాయ పట్టు పంచె, చొక్కా ధరించి, తన భుజంపై పెద్ద టేప్ రికార్డుతో కుర్చీపై కూర్చుని కనిపించారు. సంక్రాంతి పండుగని తలపించిన ఈ ఫస్ట్ లుక్ అదిరిపోయింది. కలర్‌ఫుల్‌గా ఉన్న ఫస్ట్ లుక్ ప్లజెంట్ ఎక్స్‌పీరియన్స్‌ని అందిస్తుంది. ఈ మూవీలో రావు రమేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. నిర్మాతలు అనౌన్స్ చేసినట్లు, ఈచిత్రాన్ని సంక్రాంతికి విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. మాస్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమా విడుదలకు సంక్రాంతి పర్ఫెక్ట్ సీజన్. రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ, దర్శకుడు త్రినాధరావు నక్కినతో అసోసియేషన్‌ని కొనసాగిస్తూ ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్‌లు రాశారు. లియోన్ జేమ్స్ సంగీతాన్ని అందించారు. మేకర్స్ త్వరలో మ్యూజిక్ ప్రమోషన్లను ప్రారంభిస్తారు. ఈ చిత్రానికి నిజార్ షఫీ సినిమాటోగ్రఫీ, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్. నటీనటులు: సందీప్ కిషన్, రావు రమేష్. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: త్రినాధ రావు నక్కిన, బ్యానర్లు: ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్, నిర్మాత: రాజేష్ దండా, కథ, స్క్రీన్ ప్లే, మాటలు: ప్రసన్న కుమార్ బెజవాడ, సహ నిర్మాత: బాలాజీ గుత్తా, లైన్ ప్రొడ్యూసర్: కిరణ్ పోపూరి, సంగీతం: లియోన్ జేమ్స్, డివోపి: నిజార్ షఫీ.



# డైరెక్టర్‌గా రవితేజ వారసుడు

స్టార్ హీరో కుమారుడు సహజంగా హీరోగా ఎంట్రీ ఇవ్వాలని అనుకుంటారు. కానీ హీరో రవితేజ వారసుడు మహాధన్ భూపతిరాజు మాత్రం భిన్నంగా ఆలోచించాడు. మహాధన్ ప్రస్తుతానికి డైరెక్షన్ ఫీల్డ్‌ను ఎంచుకున్నాడు. పాన్ ఇండియా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా దగ్గర మహాధన్ భూపతిరాజు అసిస్టెంట్ డైరెక్టర్‌గా జాయిన్ అయ్యాడు. సందీప్ రెడ్డి డైరెక్షన్ అంటే మహాధన్‌కి చాలా ఇష్టం అట. అందుకే ఆయన దగ్గర సహాయకుడిగా జాయిన్ అయినట్లు తెలుస్తోంది. మరి భవిష్యత్‌లో మహాధన్ డైరెక్టర్ గానే సెటిల్ అవుతారో, లేక హీరోగా మారతారో చూడాలి. రవితేజ ఫ్యాన్స్ మాత్రం మహాధన్ భూపతిరాజు హీరో కావాలని పోస్టులు పెడుతున్నారు. రవితేజ కూడా మొదట అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేశాడని, అలాగే మహాధన్ భూపతిరాజు కూడా ప్రస్తుతానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేసినా, భవిష్యత్తులో కచ్చితంగా హీరో అవుతాడని ఫ్యాన్స్ మెసేజ్‌లు పెడుతున్నారు.






# 'జాక్-కొంచెం క్రాక్' షూటింగ్

నేపాల్‌లో శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోన్న స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నిర్మిస్తోన్న చిత్రం 'జాక్-కొంచెం క్రాక్' శరవేగంగా జరుగుతోన్న షూటింగ్, సెట్స్‌లో డైరెక్టర్ బొమ్మరిల్లు భాస్కర్ బర్త్ డే సెలబ్రేషన్స్. సిద్ధు జొన్నలగడ్డ రీసెంట్‌గా డిజె టిల్లు చిత్రానికి సీక్వెల్ స్క్వేర్తో బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం విదితమే. ఈయన కథాయకుడిగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతోన్న తాజా చిత్రం 'జాక్ కొంచెం క్రాక్' ట్యాగ్ లైన్. విలక్షణమైన సినిమాలు చేయడానికి ఇష్టపడే సిద్ధు జొన్నలగడ్డ, బొమ్మరిల్లు భాస్కర్ కాంబోలో మరో కొత్త జోనర్ మూవీగా జాక్ తెరకెక్కుతోంది. ఆడియెన్స్‌కు ఓ సరికొత్త ఎక్స్‌పీరియెన్స్‌ను అందించే చిత్రంగా ఇది రూపొందుతోంది. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై సీనియర్ ప్రొడ్యూసర్ బివిఎస్ఎన్.ప్రసాద్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ నేపాల్‌లో శరవేగంగా జరుగుతోంది. ప్రకాష్ రాజ్, వైష్ణవి చైతన్య తదితరులపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నాయి. సోమవారం చిత్ర దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ పుట్టినరోజు. ఈ సందర్భంగా సెట్స్‌లో ఆయన బర్త్‌డే సెలబ్రేషన్స్ జరిగాయి. హీరో సిద్ధు జొన్నలగడ్డ, హీరోయిన్ వైష్ణవి చైతన్య, నిర్మాత బి.వి.ఎస్.ఎన్‌ప్రసాద్, ప్రకాష్ రాజ్ సహ చిత్ర యూనిట్ పాల్గొనగా బొమ్మరిల్లు భాస్కర్ కేట్ కట్ చేశారు. జాక్- కొంచెం క్రాక్ సినిమా 80



శాతం పైగానే చిత్రీకరణ పూర్తయ్యింది. అచ్చు రాజమణి ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు. సరికొత్త జోనర్. ఫ్రెష్ కామెడీ, వావ్ అనిపించే సౌండ్ ట్రాక్‌ను అచ్చు రాజమణి సిద్ధం చేస్తున్నారు. సినిమాపై మంచి అంచనాలున్నాయి. సిద్ధు జొన్నలగడ్డ టైటిల్ రోల్‌ను పోషిస్తున్నారు. తనే క్రాక్ గాడు ఎందుకుంటాడనేదే తెలియాలంటే మాత్రం సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. లాఫింగ్ రైడ్‌లా సినిమా ఉంటుంది. బేబి సినిమా ఫేమ్ వైష్ణవి చైతన్య ఇందులో హీరోయిన్‌గా నటిస్తుంది. త్వరలోనే మరిన్ని వివరాలను తెలియచేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'మిస్టర్ సెలెబ్రిటీ' మెలోడీ సాంగ్ రిలీజ్

ప్రస్తుతం కొత్త తరం తీస్తున్న, నటిస్తున్న చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సక్సెస్ అవుతున్నాయి. కొత్త కాన్సెప్ట్, కథలకే ఆడియెన్స్ మొగ్గుచూపుతున్నారు. ఈక్రమంలో సుదర్శన్ పరుచూరి హీరోగా మిస్టర్ సెలెబ్రిటీ అనే సినిమా రాబోతోన్న విషయం విదితమే. ఆర్‌పి సినిమాస్ బ్యానర్ మీద చిన్న రెడ్డయ్య, ఎన్.పాండు రంగారావు నిర్మాతలుగా రాబోతోన్న ఈ మూవీకి చందిన రవి కిషోర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో వరలక్ష్మీ శరత్ కుమార్, శ్రీ దీక్ష, నాజర్, రఘుబాబు వంటి వారు ముఖ్యపాత్రలను పోషించారు. ఇది వరకు మిస్టర్ సెలెబ్రిటీ నుంచి రిలీజ్ చేసిన పోస్టర్, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. తాజాగా మిస్టర్ సెలెబ్రిటీ నుంచి ఓ మెలోడీ పాటను మాచో స్టార్ గోపీచంద్ రిలీజ్ చేశారు. నీ జతగా అంటూ సాగే ఈ మెలోడీ పాటను గణేశా రచించగా, జావెద్ అలీ ఆలపించారు. వినోద్ యాజమాన్య చక్కటి సోల్ ఫుల్ బాణీని అందించారు. ఇక ఈ పాటను రిలీజ్ చేసిన అనంతరం గోపీచంద్ మాట్లాడుతూ, పరుచూరి వెంకటేశ్వరరావు మనవడు హీరోగా చేస్తున్నాడు. ఈ మూవీ టీజర్‌ను చూశాను. చాలా బాగుంది. ఇప్పుడు పాటను రిలీజ్ చేశాను. అది కూడా చాలా బాగుంది. చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్. చిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఇక త్వరలోనే మిస్టర్ సెలెబ్రిటీ అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఆడియెన్స్ ముందుకు రాబోతోంది.



# 'మత్తువదలరా2' ప్రెస్ మీట్

'మత్తువదలరా2'ను ఊహించిన దాని కంటే పెద్ద హిట్ చేసిన ప్రేక్షకులకు, మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు. సినిమా ఇంకా స్ట్రాంగ్‌గా రన్ అవుతోంది. పార్ట్3 కోసం ఈగర్‌గా వెయిట్ చేస్తున్నాం. బ్లాక్ బస్టర్ ప్రెస్‌మీట్‌లో మత్తువదలరా2 టీం. శ్రీ సింహ కోడూరి, సత్య లీడ్ రోల్స్‌లో రితేష్ రానా దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హిలేరియస్ థ్రిల్లర్ మత్తువదలరా2. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటించారు. ప్రతిష్ఠాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి, హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మించారు. సెప్టెంబర్ 13న విడుదలైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించిన హిలేరియస్ బ్లాక్‌బస్టర్‌ని అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈసందర్భంగా మేకర్స్ బ్లాక్ బస్టర్ ప్రెస్ మీట్‌ని నిర్వహించారు. బ్లాక్ బస్టర్ ప్రెస్ మీట్‌లో హీరో శ్రీ సింహ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మేము ఎక్స్‌పెక్ట్ చేసిన దాని కంటే సినిమా పెద్ద హిట్ అయినందుకు చాలా హ్యాపీగా ఉంది. ఆడియన్స్ అందరికీ థాంక్స్ యూ. నేను వర్క్ చేసిన బెస్ట్ టీం ఇది. చాలా పాషనేట్‌గా వర్క్ చేసే టీం ఇది. ఇంత పాషనేట్ టీంలో నేను పార్ట్ అయినందుకు చాలా హ్యాపీగా ఉంది. పార్ట్3 కోసం మీలానే నేను ఈగర్‌గా వెయిట్ చేస్తున్నాను. డైరెక్టర్ రితేష్ త్వరగా చేయాలని కోరుకుంటున్నాను. అందరికీ థాంక్స్‌యూ అన్నారు. హీరోయిన్ ఫారియా అబ్దుల్లా మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సినిమా చాలా అద్భుతంగా ఆడుతోంది. సినిమాతో పాటు నా పెర్ఫార్మెన్స్‌కి వండర్ ఫుల్ రెస్పాన్స్ రావడం చాలా సంతోషంగా ఉంది. చెర్రీకి చాలా థాంక్స్ యూ. రవి థాంక్స్. మైత్రీతో ఫ్యూచర్‌లో ప్రాజెక్ట్స్ చేయాలని కోరుకుంటున్నాను. రితేష్ మూడో పార్ట్‌లో నన్ను ఎంపిక చేయాలని కోరుతున్నాను. అందరికీ థాంక్స్ యూ అన్నారు. డైరెక్టర్ రితిష్ రానా మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీడియాకి థాంక్స్ యూ. సినిమా చూసి ఇంత గొప్పగా ఆదరించిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. నిర్మాత చెర్రీ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా ఫస్ట్ కాపీ చూపినప్పుడు డెఫినెట్‌గా బాగా ఆడుతుందని నమ్మకం ఉండింది. రిలీజ్ అయిన తర్వాత ఈ సినిమాని ఇంత పెద్దఎత్తులో ఆదరించిన ప్రేక్షకులందరికీ నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ప్రేక్షకులందరూ చాలా పెద్ద హిట్ చేశారు అన్నారు. నిర్మాత వై రవిశంకర్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సినిమాని ఊహించిన దాని కంటే పెద్ద హిట్ చేసిన ఆడియన్స్ అందరికీ ధన్యావాదాలు. సినిమాని బిగినింగ్ నుంచి ఎంతో సపోర్ట్ చేసిన మీడియాకి థాంక్యూ. ఈ సినిమా మా అంచనాలను క్రాస్ చేసింది



# తిరుమల పవిత్రతను దెబ్బతీసే చర్యలను ఉపేక్షించొద్దు

## తెలంగాణ బ్రాహ్మణ శ్రీవైష్ణవ సమితి డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** తిరుమల పవిత్రతను దెబ్బతీసే ఏ చర్యలను ఉపేక్షించొద్దని తెలంగాణ బ్రాహ్మణ శ్రీవైష్ణవ సమితి డిమాండ్ చేసింది. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల లడ్డు తయారీలో స్వచ్ఛమైన నెయ్యికి బదులు జంతువుల కొవ్వును వినియోగించారన్న వార్తల నేపథ్యంలో అందుకు బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేసింది. ఈమేరకు సోమవారం తెలంగాణ బ్రాహ్మణ శ్రీవైష్ణవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కందూరి నరేందర్ ఆచార్య మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఏపీలో గత ప్రభుత్వ హయాంలో టీటీడీ ఉద్యోగాలలో అన్యమతస్తులను నియమించారని, ఇకపై ఆ విధంగా జరుగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం టీటీడీలో అన్యమతస్తులు ఎవరైనా ఉంటే వారిని వెంటనే తొలగించాలన్నారు. టీటీడీలో రాజకీయ జోక్యాన్ని నివారించాలనీ, అప్పుడే తిరుమల పవిత్రత, సంప్రదాయాలు కాపాడబడుతాయని పేర్కొనన్నారు. హిందువుల ఓర్పును పరీక్షిస్తే భవిష్యత్తులో జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఈ సందర్భంగా నరేందర్ ఆచార్య హెచ్చరించారు.

# 35వ రోజు మంత్రి నారా లోకేష్ “ప్రజాదర్బార్” కు విన్నపాల వెల్లువ

## --అండగా ఉంటామని బాధితులకు భరోసా ఇచ్చిన మంత్రి

**మంగళగిరి,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త :** ఉండవల్లిలోని నివాసంలో విద్య,ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ 35వ రోజు "ప్రజాదర్బార్" కు ప్రజల నుంచి విన్నపాలు వెల్లువెత్తాయి.మంగళగిరి నియోజకవర్గంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు...మంత్రి లోకేష్‌ను స్వయంగా కలిసి తమ సమస్యలను విన్నవించారు.ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి...అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులు

డయాలసిస్ కోసం ఆర్థికసాయం అందించండి : రెండు కిడ్నీలు పాడైపోయిన తనకు డయాలసిస్ కోసం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని మంగళగిరి కి చెందిన సంగ నాగేంద్రబాబు కోరారు.

-గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిలిపివేసిన పెన్షన్‌ను తిరిగి పునరుద్ధరించాలని మంగళగిరికి చెందిన దాసరి మేజేస్ కోరారు.

--రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు

--షాదీఖానా నిర్మాణానికి సహకారం అందించండి

--గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం గుండాలపాడుకు చెందిన ముస్లిం మైనార్టీలు మంత్రి నారా లోకేష్‌ను కలిశారు.తమ గ్రామంలో ఉన్న 15సెంట్ల మసీదు మాన్యంలో షాదీఖానా నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గ్రామంలో వివాహది శుభకార్యాలకు కళ్యాణమండపం కానీ,షాదీఖానా కానీ లేవని,గ్రామంలో ముస్లిం మైనార్టీల జనాభా ఎక్కువ ఉన్నందున షాదీ ఖానా నిర్మాణానికి సహకరించాలని కోరారు.

--1998డీఎస్సీ ఎంటీఎస్ ఉపాధ్యాయులకు 62సంవత్సరాల సర్వీసు పొడిగింపుతో పాటు 12నెలల వేతనం కల్పించాలని ,పదవీ విరమణ తర్వాత కనీస పెన్షన్ కల్పించాలని డీఎస్సీ 98 ఎంటీఎస్ టీచర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.



--మైలవరంలో తన తల్లి పేరుపై ఉన్న ఎకరం భూమిని రిజిస్ట్రేషన్‌తో అన్యాక్రాంతం చేశారని కొత్తూరు తాడేపల్లికి చెందిన కొమ్మినేని కనకయ్య ఫిర్యాదు చేశారు.అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేదని వాపోయారు.విచారించి తగిన న్యాయం చేయాలని కొత్తూరు తాడేపల్లికి చెందిన కొమ్మినేని కనకయ్య విజ్ఞప్తి చేశారు.పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

# గ్రామాల్లో మంచినీటి సహాయకులు నియామకం

## నెలలోపు శిక్షణ పూర్తి, పనుల్లో వేగం పెంచండి

## స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని యజ్ఞంలా పూర్తిచేయాలి

## అధికారులకు మంత్రి సీతక్క దిశానిర్దేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖలో విభాగాల వారిగా పనుల్లో వేగం పెంచాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. విభాగాల వారీగా జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. సోమవారం



సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్‌కుమార్, సెర్ప్ సిఈఓ దివ్యాదేవ రాజన్, కమిషన్ అనితారామచంద్రన్, స్పెషల్ కమిషనర్ షఫీఉల్లాతో కలిసి మంత్రి సీతక్క సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో పెండింగ్‌లో ఉంచిన బిల్లులను త్వరలో చెల్లింస్తామన్నారు. ఆయా విభాగాల్లో కొనసాగుతున్న పనుల పురోగతిని తెలుసుకున్నారు. విభాగాల వారీగా నూతన పనులకు కార్యాచరణ సిద్ధంచేసి పనులు ప్రారంభించాలన్నారు. హెచ్ఓడిలతో సమీక్ష అనంతరం డిఆర్‌డిఆర్ఓ, అడిషన్ డిఆర్డీఓ, డిపిఓలతో మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. గ్రామాల్లో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమానికి కొనసాగింపుగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అధికారులంతా జవాబుదారిగా వ్యవహరించాలని కోరారు. జిల్లాలో ప్రతి రోజు చేపట్టిన కార్యక్రమాల వివరాలను ఆన్‌లైన్‌లో ఎంట్రి చేయాలన్నారు. రాబోయే పది రోజుల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం పెంచాలన్నారు. జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేలా కృషి చేయాలని ఆదేశించారు. గ్రామీణ తాగునీటి మంచి సరఫరా విషయంలో నూతన ఒరబడికి తమ ప్రభుత్వం నాంది పలికిందన్నారు.ప్రతి గ్రామంలో గ్రామమంచినీటి సహాయకుండిని నియమించి శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. 15 జిల్లాల్లో 60 ప్రాంతాల్లో శిక్షణ కొనసాగుతుందని, ఈనెలలోపు అన్ని గ్రామాలకు సహాయకులను నియమించి శిక్షణ పూర్తిచేస్తామన్నారు. తాగునీటి నాణ్యతను నిర్వహించడంతో పాటు బోర్లు పాడైతే అదే రోజు మరమత్తులు జరిగేలా, పైపులు లీకైతే సరిచేసేలా గ్రామాల్లో మంచినీటి సహాయకులు కృషి చేస్తారన్నారు.

# కార్యకర్తలకు అందుబాటులో మంత్రులు

## బుధ, శుక్రవారాల్లో గాంధీభవన్‌కు రాక

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ శ్రేణులకు అందు బాటులో ఉండాలనే లక్ష్యంతో ఇకనుంచి తెలంగాణ మంత్రులు గాంధీభవన్‌లో వారానికి రెండురోజులు ఇద్దరు మంత్రులు అందు బాటులో ఉండాలనే టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ ఆదేశం ఆచరణలో పెట్టడానికి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని మంత్రి మండలి సుముఖత చూపింది. బుధ, శుక్రవారాల్లో ఒక్కో మంత్రి గాంధీభవన్‌కు రానున్నారు. బుధవారం ఆరోగ్యమంత్రి దామోదర రాజ నర్సింహ కొత్త సాంప్రదాయానికి బోణి కొట్టను న్నారు. ఆరోగ్యశాఖ మంత్రి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండుగంటల వరకు అంటే మొత్తంగా మూడు గంటలపాటు ప్రజలకు కార్యకర్తలకు ఆయన అందుబాటులో ఉంటారు. పార్టీ శ్రేణులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. తరుచూ పార్టీ నాయకులు కార్యకర్తలు కలవడం వల్ల గ్రామస్థాయి వరకు ఉండే పరిస్థితి ఎలా ఉందనే అంశాలు తెలుస్తాయని పార్టీ కొత్తరకమైన ఈ విధానంకు శ్రీకారం చుట్టింది.
సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల స్పందన కూడా అంచనా వేయడం మరోవైపు అవి అంతిమ లబ్ధిదారునికి చేరేలా గ్రామీణస్థాయిలో వాటిపై అవగాహన పెరిగిందా అనే అంశాలపై మదింపు చేయడానికి కూడా మంత్రులకు వీలవుతుంది. పిసిసి చీఫ్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన రోజుననే మహేష్‌కుమార్‌గౌడ్ ముఖ్యమంత్రి నెలకొకమారు గాంధీభవన్ రావాలని మంత్రులు వారానికి ఇద్దరు రెండు రోజులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని నియమం పెట్టారు. బుధవారం, శుక్రవారం మంత్రులు గాంధీభవన్‌కు వస్తున్నారని తెలియడంతో కార్యకర్తలలో నూతన ఉత్తేజం పొందేందుకు ఆస్కారం పెరిగింది. కార్యకర్తలు తమ ఓటర్లకు ప్రభుత్వం నుంచి ఏమైనా పనులు అవసరమైతే అక్కడ కలిసి వాటిని చేయిండానికి మార్గం సుగమం అవుతుంది. మంత్రుల షెడ్యూల్ వెలువడినా నెలకొకమారు ముఖ్యమంత్రి ఏరోజున కార్యకర్తలకు అందు బాటులో ఉంటాడో అనే విషయంలో మాత్రం స్పష్టత రాలేదు.

# పదేళ్ల వైఫల్యాలను పది నెలల సర్కారుకు ఆపాదిస్తున్నారు

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** పదేళ్ల గత బీఆర్ఎస్ పాలనలో వైఫల్యాలను పది నెలల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆపాదిస్తున్నారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ విమర్శించారు. గాంధీ ఆసుపత్రి మరణాలను ప్రభుత్వ వైద్యుల వైఫల్యంగా చిత్రీకరించడం అజ్ఞానానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో గాంధీ ఆసుపత్రి మరణాలపై రాజకీయాలు చేయాలనుకోవడం సిగ్గుచేటన్నారు.
గాంధీ ఆసుపత్రికి కార్పొరేట్, ప్రైవేట్, జిల్లా ఆసుపత్రుల నుంచి చివరి నిమిషంలో రిఫరల్స్ వస్తాయనీ, రోగి గాంధీ హాస్పిటల్‌కు చేరే సమయానికి అవసాన స్థితిలో ఉంటాడనీ, కొన్ని నిమిషాల నుంచి గంటల వ్యవధిలోనే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉంటుందన్నారు. అత్యంత విషమ పరిస్థితుల్లో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందిస్తూ ఎంతో మంది ప్రాణాలను కాపాడుతున్న ప్రభుత్వ వైద్యుల సేవలను గుర్తించకుండా వారిని అవమానపరిచేలా వ్యాఖ్యలు చేయడం మీ దిగజారుడుతనానికి నిదర్శనమని దుయ్యబట్టారు. గాంధీ ఆసుపత్రిని కార్పొరేట్ తరహాలో అభివృద్ధి

## గాంధీ ఆస్పత్రి మరణాలపై రాజకీయం సిగ్గుచేటు

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, స్వయంగా తాను ఈనెలలో గాంధీ ఆసుపత్రిని సందర్శించి వైఫల్యాలన్నింటినీ గుర్తించి వాటిపై సమగ్ర నివేదికను కోరడం జరిగిందన్నారు. గాంధీ హాస్పిటల్‌లో హాస్టల్ నిర్మాణానికి రూ.80 కోట్లతో జీవో జారీ చేయడమే కాకుండా టాయిలెట్ బ్లాక్స్ రిపేర్ కోసం రూ.15 కోట్లను విడుదల చేయడం జరిగిందన్నారు. హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ కోసం ప్రత్యేక విభాగాన్ని అన్ని ప్రధాన ఆసుపత్రులలో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఎవరో చెప్తే తెలుసుకునే స్థితిలో ప్రభుత్వం లేదనీ, ఒక్కొక్కటిగా మీ వైఫల్యాలను చక్కదిద్దు తామన్నారు. తమది చేతల ప్రభుత్వమనీ, మీ లాగా దొంగ లెక్కలు, కాకి లెక్కలు చెప్పే అలవాటు లేదని స్పష్టం చేశారు. మీరు ఎన్ని కుట్రలు చేసినా ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలనే సంకల్పాన్ని అడ్డుకోలేరన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా జవాబుదారీతనంతో పనిచేస్తుందని ఈ సందర్భంగా మంత్రి దామోదర స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే సునీతారెడ్డి ఇంటిపై దాడి.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

## ప్రజాస్వామ్యంలో దాడులు సరికాదు

## మాజీమంత్రి హరీశ్‌రావు

**శివ్వంపేట, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ఇంటిపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని మాజీమంత్రి హరీశ్ రావు అన్నారు. సోమవారం శివ్వంపేట మండలంలోని గోమారంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాపాలన కాదు.. కాంగ్రెస్ నాయకుల గూండా పాలన నడుస్తున్నదన్నారు. మొన్న సిద్దిపేటలో తన కార్యాలయంపై, కౌశిక్‌రెడ్డి ఇంటిపై, ఇవాళ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ఇంటిపై దాడులు చేయడం ద్వారా తెలంగాణకు ఉన్న మంచి పేరును మంట కలిపారన్నారు. సునీతారెడ్డి వాళ్ల ఇంటివైపు గణపతి ర్యాలీతీసే సందర్భం గతంలో ఎప్పుడు లేదని సునీతారెడ్డి లేని సమయంలో ఇంటిపై దాడిచేయాలని ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ నాయకులు దాడి చేశారని అన్నారు. దాడులు చేసిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోకపోతే మహిళా హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే కోర్టు మెట్లెక్కయినా సాధిస్తా మని అన్నారు. ఒకప్పుడు తెలంగాణలో పోలీసులు అంటే అద్భుతంగా పనిచేశారని హరీశ్‌రావు అన్నారు. పోలీసులు ఒక విషయాన్ని



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి హరీశ్‌రావు

గుర్తుపెట్టుకోవాలని.. రేవంత్‌రెడ్డి శాశ్వతం కాదు, కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతం కాదు, పదేళ్ల అధికారంలో ఉన్నా.. ఎమ్మెల్యేపైన దాడులు చేయించలేదని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఎమ్మెల్యేలపై దాడులు చేయడం సరికాదని ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, రాష్ట్ర నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఎంపిపి కల్లూరి హరికృష్ణ, మాజీ జెడ్పీటిసి మహేష్ గుప్త, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల అధ్యక్షులు రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నేత హోదా కోసం కెటిఆర్, హరీశ్ పోట్లాట

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** ప్రతిపక్షహోదా కోసం బావబామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్టుకుంటున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ రైతులను ముంచాడు హరీష్‌రావు డెయిరీలను నాశనం చేశా డని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుడి కోసం బావబామ్మర్దులు కొట్టకొంటున్నారని ఆయన అన్నారు. ప్రజా రోగ్యంపై కెటిఆర్ కమిటీ వేయడం సిగ్గుమాలిన పని అని దుయ్యబట్టారు. ప్రజాపాలనకు వస్తున్న ఆదరణచూసి రంగా బిల్లాలు ఓర్వలేకపోతున్నారని బీర్ల ఐలయ్య ఆరోపించారు. గాంధీహాస్పిటల్ సిబ్బంది మనోధైర్యం దెబ్బతీసేలా కెటిఆర్ వ్యవహరించారని పదేళ్లలో ఎన్నడైనా గాంధీ హాస్పిటల్ గురిచి ఆలోచించారా అని ఆయన అన్నారు.
డిప్యూటీ సిఎంగా పనికిరాని రాజయ్య ఈరోజు పనికివచ్చాడా దళితుడిని ముందుపెట్టి డ్రామా లాడుతున్నారని అన్నారు. పదేండ్లలో ఉస్మానియా హాస్పిటల్ ఎందుకు కట్టలేపోయారని ఆయన ప్రశ్నించారు.
స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు మరోసారి బుద్దిచెప్తారని హెచ్చరించారు. హరీశ్‌రావు డెయిరీ కోసం మదర్‌డైరీ, విజయడెయిరీని నిర్వీర్యం చేశారని ఆరోపించారు. డెయిరీల్లో అవినీతిని విచారణ చేస్తాం బిఆర్ఎస్ నేతలు పందికొక్కుల్లా మెక్కారని ఆరోపించారు.

# చీప్‌లిక్కర్‌తో బాటిళ్లు నింపుతున్న గ్యాంగ్ అరెస్ట్

## 10 మద్యం బాటిళ్లు, 189 ఖాళీ సీసాలు స్వాధీనం

## ఇలాంటి గ్యాంగ్‌ల సమాచారం ఇవ్వండి :

## సికిందరాబాద్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి



ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు, అదుపులో నిందితులు.

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** ఢిల్లీ, హర్యానా, గోవాల మద్యం అని మాయమాటలు చెప్పి చీఫ్ లిక్కర్‌తో బాటిళ్లను నింపి అందిన మేర దోచుకుంటున్న ఓ గ్యాంగ్‌ను సికింద్రాబాద్ ఎక్సైజ్ పోలీసులు పక్కా సమాచారంతో అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 10మద్యం బాటిల్స్‌తో పాటు 189మద్యం ఖాళీ బాటిల్స్, 100 మూతలను స్వాధీనం చేసుకోవడంతో పాటు నలుగురు నిందితులను అరెస్ట్ చేసి నట్లు సికింద్రాబాద్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ జగన్‌మోహన్ రెడ్డి తెలియజేసారు. సోమవారం బేగంపేట లోని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిఐ జగన్ మోహన్ రెడ్డి వివరాలను వెల్లడించారు.ఆయన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.ఈ నెల 22వ తేదీ సాయంత్రం విశ్వసనీయమైన సమా చారం మేరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టర్ వి.బి.కమలాసనరెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాద్ డిసి కెఎబి శాస్త్రి సూచనల మేరకు మినిస్టర్ రోడ్డులో తనిఖీలు నిర్వహించగా ఒక ఆటోలో 30మద్యం బాటిల్స్ మద్యం పట్టుబడిందన్నారు. పట్టుబడిన మద్యం హర్యానా, ఢిల్లీ నుంచి తెచ్చి అమ్ముతున్నట్లు గుర్తించా మన్నారు. ఆకుల అజయ్‌కుమార్ అనే నిందితుడిని అరెస్ట్ చేసి విచారించగా బంజారాహిల్స్ రోడ్ నంబరు 12లో ఉన్న షబానా రెసిడెన్సీ నుంచి తీసుకు వచ్చినట్లు వెల్లడించాడన్నారు.అనంతరం షబానా రెసిడెన్సీపై దాడిచేసి తనిఖీలు నిర్వహించగా 10మద్యం బాటిల్స్,189 ఖాళీ మద్యం బాటిళ్లు,100మూతలు స్వాధీనం చేసుకుని ఒడిశాకు చెందిన ప్రమోద్‌మల్లిక్ (37),జగన్నాద్ సాహో(35)లను అరెస్ట్ చేసామన్నారు. ప్రమోద్ మల్లిక్‌తో చీఫ్ మద్యం తయారు చేయించి అమ్ముతున్న వారిలో ఒకరైన ఆకుల అజయ్ కుమార్(38), మద్యాన్ని రవాణా చేస్తున్న కలకంద అనిల్‌కుమార్ (32) ను కొండాపూర్‌లో అరెస్ట్ చేసినట్లు ఇన్స్‌పెక్టర్ తెలియజేసారు.ఉద్ధవ్ నాయక్ అనే వ్యక్తిని అరెస్ట్ చేయాల్సి ఉందన్నారు. నలుగురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలియజేసారు. ఈ దాడులలో సికింద్రాబాద్ ఏఈఎస్ ఎన్.శ్రీనివాసరావు, ఇన్స్‌పెక్టర్ జగన్ మోహన్‌రెడ్డి, ఎస్ఐలు నవనీత,అంజయ్య,హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ, కానిస్టేబుళ్లు ప్రసాద్, అశోక్, నాగరాజు, వికాస్, జయలక్ష్మి, భాగ్య లక్ష్మి, దివ్యతేజ, సుధారాణిలు పాల్గొన్నట్లు తెలియజేసారు.

# టిజి సెట్ ప్రాథమిక కీ విడుదల

## 26 వరకు అభ్యంతరాల స్వీకరణ

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** డిగ్రీ లెక్చరర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల అర్హత కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(సెట్)-2024 పరీక్షల ప్రాథమిక కీని విడుదల చేశారు. అభ్యర్థులు తమ అభ్యంతరాలను ఈ నెల 26లోపు నమోదు చేసుకోవాలని టీజీ సెట్-2024 మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీజీ సెట్ పరీక్షలు ఈ నెల 10 నుంచి 12 వరకు రాష్ట్రంలో ప్రశాంతంగా జరిగాయి. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 12 గంటల వరకు .. మధ్యాహ్నం సెషన్‌ను 2 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించారు. పరీక్షలను ఆదిలాబాద్, హైదరాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం సహా 24 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించారు. టీజీ సెట్-2024కి 33,764 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 85 శాతం మంది పరీక్షలకి హాజరైనట్టు అధికారులు ప్రకటించారు. పరీక్షలను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన విషయం తెలిసిందే.



బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

# గాంధీ ఆస్పత్రి వద్ద స్వల్పఉద్రిక్తత

## లోపలికి వెళ్లేందుకు యత్నించిన నేతలు..

## అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్ (సికిందరాబాద్), సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి వద్ద సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ నాయకులు గాంధీ ఆసుపత్రి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో హైటెన్షన్ పరిస్థితులు నెలకొన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల పరిశీలన కోసం బీఆర్ఎస్ అధ్యాయన కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ పిలుపుమేరకు బీఆర్ఎస్ నేతలు సోమవారం సికిందరాబాద్ గాంధీ ఆసుపత్రిని సందర్శించాలని చేసిన ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా స్వతహాగా వైద్యులైన ఎమ్మెల్యేలు కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, హైదరాబాద్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్‌లు అనుచరులు, కార్యకర్తలతోపాటు సికిందరాబాద్ గాంధీ ఆసుపత్రికి చేరుకున్నారు. లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా అప్పటికే కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ఉన్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో వారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. కొద్ది సమయానికే పోలీసులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యాకర్తలను అదుపులోకి తీసుకుని పలు పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. ఇదిలా ఉండగా సికింద్రాబాద్ నియోజకర్గంలోని ఆయా డివిజన్‌ల కార్పొరేటర్‌లను కొందరిని పోలీసులు ముందస్తుగా వారివారి నివాసాల వద్దనే అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌లకు తరలించారు.

## పెండింగ్ బిల్లును చెల్లింపునకు

# స్మారక స్థూపం వద్ద మాజీ స్వరంచ్‌ల ఆందోళన

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 23, ప్రభాత వార్త:** గ్రామల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్‌ల పెండింగ్ బిల్లును తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణ అమర వీరుల అమర జ్యోతి ఎదుట ఆందోళన చేస్తున్న సర్పంచ్‌లను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. సర్పంచ్‌లు అమర వీరుల స్మారక స్థూపం వద్ద బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సర్పంచ్‌లకు, మధ్య వాగ్వివాదం, తొక్కిసలాట జరిగింది. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. అంతకు ముందు తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జెఏసి అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్‌లు ఆనేక అభివృద్ది పనులు చేపట్టారని, ఇందుకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం చెల్లించకపోవడంతో తెచ్చిన అప్పులను తీర్చలేక సర్పంచ్‌లు వేధింపులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు సొంత డబ్బులు పెట్టి అభివృద్ధి పనులు చేస్తే ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నదని ఆరోపించారు. దీంతో సర్పంచ్‌ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని, కొంత మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించిన తరువాతే గ్రామ పంచాయితీలకు ఎన్నికల నిర్వహించాలని, సర్పంచ్‌ల విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని న్యాయం చేయాలని ఆయన కోరారు. కొత్త ప్రభుత్వ ఏర్పడి పది నెలలు కావస్తున్నదని, సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసి 8 నెలలు గడిచిందని, బిల్లులు చెల్లించాలని రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వం బిల్లుల విషయంలో స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేదా రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, నిరసన ప్రదర్శనలు చేపడ తామని, కార్యాలయాలను ముట్టడిస్తామని యాదయ్యగౌడ్ హెచ్చరించారు. కార్యక్రమంలో జెఏసి నాయకులు పాలకొండ ప్రణీత్‌చంద్; గుంటి మధుసూధన్‌రెడ్డి, కేసబోయన మల్లయ్య, మేడబోయిన గణేష్,నవీన్‌గౌడ్, చిన్నం లావణ్య, రెక్కల ఇంద్ర, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్‌ల సంఘం నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

# అందనంత ఎత్తులో భారత్



## వరల్డ్ టెస్టు టేబుల్లో టాప్ ప్లేస్

### 71.67 పాయింట్ల పర్సంటేజీతో నంబర్ వన్

**న్యూఢిల్లీ:** వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటిసి)-2025 పాయింట్ల పట్టికలో భారత్ ఎవరికీ అందనంత ఎత్తుకు చేరింది. తాజాగా బాంగ్లదేశ్‌పై విజయంతో పాయింట్ శాతంలో టీమిండియా అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. ప్రస్తుతం భారత్ 71.67 పాయింట్ల పర్సంటేజీతో నెంబర్ వన్ స్థానంలో ఉండగా, ఆస్ట్రేలియా 62.50 పర్సంటేజ్‌తో రెండో ప్లేస్‌లో కొనసాగుతోంది. దీంతో తొలి రెండో స్థానాల్లో ఉన్న భారత్-ఆస్ట్రేలియా మధ్య దాదాపు 10 పర్సంటేజ్ తేడా ఉంది. ఈ లెక్కన ఆస్ట్రేలియా కంటే భారత్ చాలా దూరంలోఉంది. ఇక తాజామ్యాచ్‌లో ఘోర ఓటమి మూటగట్టుకున్న బంగ్లాదేశ్ 39.29 పాయింట్ల పర్సంటేజ్ 6వ స్థానంలో ఉంది. 2023-25 వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో టీమిండియా ఇప్పటి వరకూ 10 మ్యాచ్‌లు ఆడగా, అందులో 8 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. మరో రెండు మ్యాచ్‌లు ఓడిపోగా, ఒక మ్యాచ్ డ్రా చేసుకుంది. మరోవైపు ఆస్ట్రేలియా 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలు నమోదు చేయగా, 3 మ్యాచ్‌ల్లో ఓడి, 1 మ్యాచ్ డ్రా చేసుకుంది. ఇక న్యూజిలాండ్ 50 పాయింట్ శాతంతో మూడో ప్లేస్‌లో ఉంది. అలాగే వరుసగా శ్రీలంక 42.86 పాయింట్ పర్సంటేజ్, ఇంగ్లాండ్ 42.19 పర్సంటేజ్, బంగ్లాదేశ్ 39.29 పర్సంటేజ్, దక్షిణాఫ్రికా 38.89 పాయింట్ల పర్సంటేజ్‌తో ఉన్నాయి.

ఇక ప్రస్తుత సిరీస్‌లో బంగ్లాదేశ్‌తో భారతన మరో టెస్టు మ్యాచ్‌ను ఆడాల్సి ఉంది. దీని తర్వాత న్యూజిలాండ్‌జట్టు భారత్ పర్యటనకురానుంది. ఈ పర్యట నలో కివీస్‌తో టీమిండియా స్వదేశంలోనే మూడు టెస్టు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. ఆ తర్వాత బోర్డర్ గవస్కర్ ట్రోఫీలో విదేశీ గడ్డపై టీమిండియా 5 మ్యాచ్‌లు ఆడనుంది. ఇలా 2025 జనవరి వరకూ టీమిండియా వరుసగా టెస్టు మ్యాచ్‌లుఆడనుంది. డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో టాప్-2గా నిలిచిన రెండు జట్ల మధ్య వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలు జరగనుంది.



## తొలి టెస్టులో శ్రీలంక విజయం

### న్యూజిలాండ్ 63 పరుగుల తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** తొలి టెస్టు మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను శ్రీలంక చిత్తుగా ఓడించింది. గాలే వేదికగా చివరి రోజు న్యూజిలాండ్ గెలవాలంటే 68 పరుగులు అవసరం కాగా, శ్రీలంక గెలుపునకు కేవలం 2 వికెట్లు మాత్రమే కావాల్సి ఉంది. ఈ దశలో ఐదో రోజు ఆటను ప్రారంభించిన న్యూజిలాండ్ ఓవర్ నైట్ స్కోర్ 8 వికెట్ల నష్టానికి 207 పరుగులకు మరో 4 పరుగులు మాత్రమే జోడించి మిగిలిన రెండు వికెట్లు కోల్పోయింది. ఆఖరి రోజు తొలి నాలుగు ఓవర్లలో న్యూజిలాండ్ చేతులెత్తేయడం నిరాశ కలిగించింది. ఓవర్ నైట్ బ్యాటర్ రచిన్ రవీంద్ర 91 పరుగులో పోరాడతాడని అందరూ అనుకున్నా అది జరగ లేదు. అతను ఓవర్ నైట్ స్కోరుకు మరో ఒకే పరుగు జోడించి 9వ వికెట్‌గా వెనుదిరిగాడు. ప్రభాత జయసూర్య రచిన్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. చివరి వికెట్ విలియమ్ ఒరూర్క్‌ను కూడా జయసూర్యనే క్లీన్ బౌల్డ్ చేశాడు. 344 పరుగుల లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 211 పరుగుల వద్ద ముగిసింది. జయసూర్య 5 వికెట్లు తీసి న్యూజిలాండ్ పతనాన్ని శాసించాడు. రమేశ్ మెండిస్ 3 వికెట్లు, అశిత ఫెర్నాండో, ధనంజయ డిసిల్వ తలో వికెట్ పడగొట్టారు న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో రచిన్‌తో పాటు, టామ్ లాథమ్ 28 పరుగులు, కేన్ విలియమ్సన్ 30 పరుగులు, టామ్ బ్లండెల్ 30 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. అంతకు ముందు శ్రీలంక సెకెండ్ ఇన్నింగ్స్‌లో 309 పరుగులకు ఆలౌట్ అయింది. కరుణ రత్నే 83 పరుగులు, చండీమల్ 61 పరుగులు, ఏంజెలో మాథ్యూస్ 50 పరుగులు చేసి అర్థ సెంచరీతో రాణించారు. అజాజ్ పటేల్ 6 వికెట్లు తీసి లంక ఇన్నింగ్స్‌ను దెబ్బ కొట్టాడు. విలియమ్ ఒరూర్కి 3 వికెట్లు, సాంట్నర్ ఒక వికెట్ పడగొట్టారు. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో టామ్ లాధమ్ 70 పరుగులు, కేన్ విలియమ్సన్ 55 పరుగులు, డారిల్ మిచెల్ 57 పరుగులతో అర్థ సెంచరీ చేసి రాణించారు. ఫలితంగా ఆ జట్టు 340 పరుగులకు ఆలౌట్ అయింది.. గ్లెన్ ఫిలిప్స్ 49 పరుగులతో నాటౌట్‌గా, రచిన్ రవీంద్ర 39 పరుగులు, టామ్ బ్లండెల్ 25 పరులుగు చేసి ఓ మోస్తరు స్కోర్లు చేశారు. లంక బౌలర్లలో జయసూర్య 4 వికెట్లు, రమేశ్ మెండిస్ 3 వికెట్లు, దనంజయ 2 వికెట్లు పడగొట్టారు. కాగా ఈ మ్యాచ్ తొలుత బ్యాటింగ్ చేసిన లంక తొలి ఇన్నింగ్స్‌లో 305 పరుగులు చేసి ఆలౌట్ అయింది. కమిందు మెండిస్ 114 పరుగలతో సెంచరీ, కుసాల్ మెండిస్ 50 పరుగులతో అర్థ సెంచరీ చేసి లంకకు గౌరవ ప్రదమైన స్కోర్ అందించారు.

## పరువు నిలుపుకొన్న దక్షిణాఫ్రికా

### అఫ్ఘాన్‌పై 7 వికెట్ల తేడాతో విజయం

**న్యూఢిల్లీ:** మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆఫ్ఘనిస్థాన్ చేతిలో క్లీన్ స్వీప్ పరాభవం నుండి ఎట్టకేలకు దక్షిణాఫ్రికా తప్పించుకుంది. ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను దక్షిణాఫ్రికా 1-2 తేడాతో కోల్పోయింది. షార్జా వేదికగా జరిగిన నామమాత్రపు మూడో వన్డేలో దక్షిణాఫ్రికా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. తద్వారా ఆఫ్ఘన్ల చేతిలో క్లీన్ స్వీప్ పరాభవం నుండి తప్పించుకుని పరువు నిలుపుకొంది. రెండో వన్డేలో సెంచరీ హీరో ఈ మ్యాచ్‌లో కూడా రాణించినప్పటికీ, అఫ్ఘాన్‌కు పరాజయం తప్పలేదు. తొలుత బౌలర్లు, ఆ తర్వాత మార్క్రమ్ నిలకడగా ఆడి దక్షిణాఫ్రికాకు ఎట్టకేలకు విజయాన్ని అందించారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ 34 ఓవర్లలో 169 పరుగులకు ఆలౌట్ అయింది. రహ్మానుల్లా గుర్బాజ్ మరో మంచి ఇన్నింగ్స్‌తో 89 పరుగులు చేసి ఆఫ్ఘనిస్థాన్‌కు చెప్పుకోదగ్గ స్కోరు అదించాడు. గురార్బజ్ మినహా ఆఫ్ఘనిస్థాన్ ఇన్నింగ్స్‌లో ఏ ఒక్కరూ రాణించ లేదు. అల్లా ఘుజన్‌ఫర్ 31 పరుగులు, షాహిది 10 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఎంగిడి, నకాబా పీటర్, ఫ్లెహుక్వాయో తలో 3 వికెట్లు పడగొట్టగా, ఫోర్టుయిన్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 33 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది.



## పోలిష్ ఇంటర్నేషనల్ టైటిల్ సాధించిన అన్మోల్ ఖర్బ్

**న్యూఢిల్లీ:** భారత్ బ్యాడ్మింటన్ యువ సంచలన అమ్మాయి అన్మోల్ ఖర్బ్ మరోసారి సత్తా చాటింది. కొద్ది రోజుల క్రితమే బెల్జియం ఇంటర్నేషనల్‌ను గెలుచుకున్న ఈ 17 ఏండ్ల అమ్మాయి తాజాగా నేడు పోలండ్‌లోని లుబ్లీన్ వేదికగా ముగిన పోలిష్ ఇంటర్నేషనల్-2024 మహిళల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్లో అన్మోల్ 21-12, 21-8తో స్విట్జర్లాండ్‌కు చెందిన మిలెనాను ఓడించి వరుసగా రెండో టైటిల్‌ను నెగ్గింది.

## ఇంగ్లండ్‌పై ఆసిస్ హిస్టారికల్ విక్టరీ

### వన్డేల్లో వరుసగా 14వ విజయం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు వన్డేల సిరీస్‌లో ఆస్ట్రేలియా అద్భుతమైన ప్రదర్శన కొనసాగుతోంది. లీడ్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 68 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించి సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు 44.3 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌట్ కాగా, ఛేజింగ్‌లో ఇంగ్లండ్ జట్టు 40.2 ఓవర్లలో 202 పరుగులకు ఆలౌట్ అయింది. అలెక్స్ కారీ 67 బంతుల్లో 74 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఫిల్ సాల్ట్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. తొలుత ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. మాథ్యూ షార్ట్, ట్రావిస్ హెడ్ తొలి వికెట్‌కు 46 పరుగులు జోడించారు. హెడ్ 29 పరుగులు చేసి ఔటైన తర్వాత మంచి ఫామ్‌లో ఉన్న కెప్టెన్ మిచెల్ మార్ష్ బ్యాటింగ్‌కు దిగాడు. 59 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 61 పరుగులు చేశాడు. కాగా స్టీవ్ స్మిత్ 4 పరుగులు, మార్నస్ లాబుషాగ్నే 19 పరులతో నిరాశపరిచారు. ఒకానొక సమయంలో 155 పరుగుల స్కోరు వద్ద కంగారూ జట్టులోని ఐదుగురు కీలక బ్యాట్స్‌మెన్లు పెవిలియన్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అలెక్స్ కారీ 67 బంతుల్లో 74 పరుగులు చేసి మంచి ఇన్నింగ్స్ ఆడాడు. ఇందులో అతని బ్యాట్ నుండి 8 ఫోర్లు, 3 సిక్సర్లు వచ్చిన తదుపరి ఓలీ స్టోన్ చేతిలో ఔటయ్యాడు. ఇక ఆరోన్ హార్డీ 23 పరుగులు అందించాడు. పూర్తి ఓవర్లు ఆడడంలో ఆస్ట్రేలియా విఫలమై 44.4 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌట్‌అయింది. ఇంగ్లండ్ తరపున బ్రేడన్ క్రాస్ అత్యధికంగా 3 వికెట్లు పడగొట్టాడు. రిప్లై ఇన్నింగ్స్‌లో ఇంగ్లీష్ బ్యాట్స్‌మెన్స్ పేలవ ప్రదర్శన కనపరిచారు. ఆతిథ్య జట్టులోని ఏ బ్యాట్స్‌మెన్ కూడా 50 పరుగుల మార్క్‌ను దాటలేకపోయాడు. ఇంగ్లండ్ జట్టు ఆరంభంలోనే



దారుణంగా విఫలమైంది. ఫిల్ సాల్ట్ 12 పరుగులు, బెన్ డకెట్ 32 పరుగులు, హ్యారీ బ్రూక్ 4 పరుగులతో చెత్త ప్రదర్శన చేయగా, విల్ జాక్స్, లియామ్ లివింగ్‌స్టోన్‌లు అసలు ఒక్క పరుగు కూడా చేయకుండా వెనుదిరగడంతో స్కోరు 65 వద్ద పెవిలియన్‌కు చేరుకున్నారు. ఇక్కడి నుండే ఆస్ట్రేలియా విజయం దాదాపు ఖాయమైంది. ఇంగ్లండ్ తరపున వికెట్‌కీపర్ బ్యాట్స్‌మెన్ జేవీ స్మిత్ 49 అత్యధిక పరుగులు చేశాడు. మిచెల్ స్టార్క్ బౌలింగ్ ధాటికి ఇంగ్లండ్ జట్టు మొత్తం 40.2 ఓవర్లలో 202 పరుగులకే కుప్పకూలడంతో ఆస్ట్రేలియా 68 పరుగుల తేడాతో సులువుగా గెలిచింది. స్టార్క్ 3 వికెట్లు తీయడంలో సఫలమయ్యాడు. కాగా వన్డేల్లో అక్టోబరు, 2023 నుండి ఇప్పటి వరకూ ఆస్ట్రేలియాకు ఇది వరుసగా 14వ విజయం కావడం గమనార్హం. వన్డే క్రికెట్‌న చరిత్రలో వరుసగా అత్యధిక మ్యాచ్‌ల్లో గెలిచిన ఆస్ట్రేలియా రెండో స్థానానికి చేరుకుంది.

## నిమిషాల్లోనే మన్బా ఫైనాన్స్ సబ్‌స్క్రిప్షన్ పూర్తి

**ముంబై, సెప్టెంబర్ 23:** నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ మన్బా ఫైనాన్స్ ఐపిఒ క్షణాల్లో పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. సోమవారం ఉదయం దీని సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కాగా, కొన్ని నిమిషాల్లోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 10 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. ఐపిఒలో భాగంగా రూ.151 కోట్లు సమీకరించేందుకు 1.26 కోట్ల షేర్లను కంపెనీ విక్రయానికి ఉంచింది. ధరల శ్రేణిని రూ.114-120గా నిర్ణయించింది. కనీసం 125 ఈక్విటీ షేర్లకు సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సి ఉంటుంది. పూర్తిగా తాజా షేర్ల జారీ ద్వారా వచ్చిన మొత్తాలను కంపెనీ భవిష్యత్ మూలధన అవసరాలకు వినియోగించనుంది. మన్బా ఫైనాన్స్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కాగానే ఎన్ఐఐ కోటా నుంచి మంచి డిమాండ్ అందుకుంది. రిటైల్ పోర్షన్ కూడా క్షణాల్లో పూర్తయింది. మధ్యాహ్నం ఒంటి గంటకు ఎన్ఐఐ కోటా 20 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, రిటైల్ పోర్షన్ 13.41 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది.




క్యూఐబీ కోటా 1.16 రెట్లు బిడ్లు అందుకుంది. 25వ తేదీ వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉండనుంది. దీంతో మరిన్ని బిడ్లు దాఖలయ్యే అవకాశం ఉంది. మన్బా సహా ఈ వారం మొత్తం 11 సంస్థలు ఐపిఒకు రానుండగా, 14 సంస్థలు స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ కానున్నాయి. ఐపిఒకు వస్తున్న వాటిలో రెండు మెయిన్ బోర్డు, మిగిలినవి ఎస్ఎంఇ సెగ్మెంట్‌కు చెందినవి ఉన్నాయి.

## పెట్టుబడులకు కేంద్రంగా భారత్: పీయూష్ గోయల్

**ముంబై, సెప్టెంబర్ 23:** వికసిత భారత్ నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తూ ప్రపంచ దేశాలతో సత్సంబంధాలను ఏర్పరచుకుంటోంది. ఈ తరుణంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సిడ్నీలో పారిశ్రామిక ప్రముఖులు అండ్ ప్రభుత్వ అధికారులతో సమావేశమయ్యారు. ఇందులో భారత్, ఆస్ట్రేలియా మధ్య పెరుగుతున్న ఆర్థిక సంబంధాలను గురించి ప్రస్తావించారు. భారత్, ఆస్ట్రేలియా భాగస్వామ్య ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ, ఇరు పక్షాల మధ్య సహకారం, భవిష్యత్ అవకాశాల గురించి చర్చించడం ఆనందంగా ఉందని గోయల్ అన్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక సంబంధలను బలోపేతం చేయడానికి కొత్త మార్గాలను అన్వేషించాలని ఆయన అన్నారు. గోయల్ తన పర్యటనలో ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని ప్రముఖ డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ ఎయిర్‌ట్రంక్ వ్యవస్థాపకుడు, సిఇఒ 'రాబిన్ ఖుదా'తో కూడా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఇండియాలో డిజిటలైజేషన్ వృద్ధి గురించి మాత్రమే కాకుండా భారత్-ఆస్ట్రేలియా మధ్య డేటా మౌలిక సదుపాయాల రంగంఓ సహకారం కోసం గణనీయమైన సంభావ్యత గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఫోటోలను కూడా తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. భారత్ డిజిటలైజేషన్‌లో వేగంగా పురోగమిస్తోంది. కాబట్టి డేటా సెంటర్‌లు, క్లౌడ్ కంప్యూటింగ్, టెక్నాలజీతో నడిచే మౌలిక సదుపాయాల వంటి వాటి పెట్టుబడులకు దేశం కేంద్రంగా మారింది. ఇండియా గ్లోబల్ డిజిటల్ హబ్‌గా మారాలంటే, టెక్ రంగంలో జాయింట్ వెంచర్లు, భాగస్వామ్యాల సంభావ్యత చాలా అవసరమని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.






## ప్రియారిటీ రంగాలకు బ్యాంకులు రుణాలివ్వాలి: ఆర్థికవేత్తలు

**ముంబై, సెప్టెంబరు 23:** దేశీయంగా బ్యాంకులు అవసరమైన, ప్రయారిటీ రంగాలకు రుణాలు ఇవ్వాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాకి చెందిన ఆర్థికవేత్తలు సూచించారు. దీనివల్ల బ్యాంకుల ఆస్తుల నాణ్యత మెరుగుపడేందుకు సహాయ పడుతుందని స్పష్టం చేశారు. 2006, మార్చి నుంచి 2023 మార్చి మధ్య బ్యాంకుల డేటాను అధ్యయనం చేసిన తర్వాత ఈ విషయం స్పష్టమైందని, ముఖ్యంగా స్థూల నిరర్థక ఆస్తుల (ఎన్‌పిఎ) ఆధారంగానే బ్యాంకుల అసెట్ క్వాలిటీ మెరుగ్గా ఉందని ఆర్థిక వేత్తలు వివరించారు. బ్యాంకుల మొత్తంరుణ పోర్ట్ ఫోలియోలో ప్రయారిటీ రంగాల రుణ వాటా ఆస్తుల నాణ్యతపై ఆధారపడి ఉంటుందని గుర్తించినట్లు ఆర్‌బిఐఆర్థిక, విధాన పరిశోధనా విభాగానికి చెందిన శాంభవి ధింగ్రా, అర్పితా అగర్వాల్, స్నేహాల్ హెర్వాడ్కర్ ముగ్గురూ ఒకే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చారిత్రాత్మకంగా ప్రాధాన్యేతర రంగాల కంటే ప్రాధాన్యత రంగాలు ఎక్కువ ఎన్‌పిఎలను కలిగి ఉన్నాయి. అయితే 2015 తర్వాత అసెట్ క్వాలిటీ రివ్యూ తర్వాత ట్రెండ్ రివర్స్ అయ్యిందని అధ్యయనం స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం బ్యాంకుల అసెట్ క్వాలిటీ మెరుగ్గా కొనసాగేందుకు ప్రాధాన్యత రంగాలకు రుణాలివ్వడం ముఖ్యమని ఆర్థికవేత్తలు పేర్కొన్నారు.

## 16వ సారి డిఫెన్స్ స్టాక్ డివిడెండ్..

**ముంబై, సెప్టెంబర్ 23:** స్టాక్‌మార్కెట్లో దీర్ఘకాలిక ఇన్వెస్టర్లు ఎల్లప్పుడూ డివిడెండ్‌ఆఫర్ చేసే కంపెనీల కోసం వెతుకుతూ ఉంటాయి. క్రమం తప్పకుండా రాబడులు అందించే కంపెనీలకు మార్కెట్లలో ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటూనే ఉంటుంది. అలాగే ఇటీవలి కాలంలో డిఫెన్స్ కంపెనీల షేర్లపై ఇన్వెస్టర్లు ఆసక్తి చూపుతున్న వేళ ఒక కంపెనీ మాత్రం మార్కెట్లో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించిన డిఫెన్స్ కంపెనీల్లో కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ ఒకటిగా దూసుకుపోతోంది. కంపెనీ తన పెట్టుబడిదారులకు డివిడెంట్ అందించడంలో పెద్ద రికార్డును కలిగి ఉంది. అయితే ఇప్పుడు కూడా కంపెనీఇన్వెస్టర్లకు డివిడెండ్ ఇవ్వబోతోందని ప్రకటించడంతో చాలామంది పెట్టుబడిదారులు తమదృష్టిసారిస్తున్నారు. ఈక్రమంలో కంపెనీ దాదాపు 16వ సారి తన ఇన్వెస్టర్లకు డివిడెండ్ అందిస్తోంది. ఈ క్రమంలో ఒక్కో షేరుపై రూ.2.25 డివిడెండ్ ఇవ్వబోతున్నట్లు స్టాక్ మార్కెట్లకు అందించిన సమావేశంలో వెల్లడించింది.



## ఉల్లి బఫర్ స్టాక్ విడుదలకు కేంద్రం ఓకే..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:** దేశంలో ఉల్లి ధరలను నియంత్రించడానికి కేంద్రప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇదివరకే సేకరించి ముందస్తుగా నిల్వ చేసిన స్టాక్‌ను హోల్‌సేల్ మార్కెట్లోకి విడుదల చేయాలని నిర్ణయించింది. ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు తొలగించిన నేపథ్యంలో దేశీయంగా ఉల్లి రిటైల్ ధరలు పెరుగుతుండడంతో కేంద్రం చర్యలు చేపట్టింది. ఢిల్లీతో పాటు మరికొన్ని ప్రధాన నగరాల్లోని హోల్‌సేల్ మార్కెట్లోక బఫర్ స్టాక్‌ను విడుదల చేయాలని నిర్ణయించినట్లు వినియోగదారు వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి నిధి ఖరే సోమవారం పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా రాయితీ ఉల్లిని రిటైల్‌గా విక్రయించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల ఎగుమతుల సుంకం ఎత్తివేసిన నేపథ్యంలో ఉల్లి ధరలు పెరుగుతాయని అంచనా వేస్తున్నాం. దీంతో 4.7 లక్షల టన్నుల బఫర్ స్టాక్ విడుదలకు నిర్ణయించాం. దీంతో పాటు ఖరీఫ్‌లో పెరిగిన ఉల్లి విస్తీర్ణంతో ఉల్లి ధరలకు కళ్లెం పడుతుందని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు. ఉల్లి ఎగుమతులపై ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తూ కేంద్రం పది రోజుల క్రితం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. టన్నుకు 550 డాలర్లుగా ఉన్న కనీస ఎగుమతి ధరను తొల గించింది. దేశీయంగా ఉల్లి రైతులకు మెరుగైన ధర దక్కా లన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు ముడి పామాయిల్, రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులపై సుంకాన్ని పెంచింది. ఈ క్రమంలోనే దేశీయంగా ఉల్లి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో కిలో రూ.55 పలుకుతోంది. ముంబైలో రూ.58, చెన్నైలో రూ.60 చొప్పున విక్రయిస్తున్నారు. ఇతర ప్రధాన నగరాల్లోనూ ఇదే పరిస్థితి. దీంతో ఉల్లిపై ఆంక్షలు ఎత్తివేసినప్పటి నుంచి ఎన్‌సిసిఎఫ్, నాఫెడ్ ద్వారా ఢిల్లీ సహా ఇతర రాష్ట్ర రాజధానుల్లో రూ.35కే కిలో చొప్పున మొబైల్ వ్యాన్ల ద్వారా కేజీ ఉల్లిని కేంద్రం విక్రయిస్తోంది. జాతీయ సగటు కంటే ఉల్లి ధర ఎక్కువగా ఉన్న నగరాల్లో రాయితీ ఉల్లి విక్రయాలు చేపట్టనున్నట్లు చెప్పారు.



## వాణిజ్యం

### లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లతో సూచీలు వరుసగా మూడో రోజూ లాభపడ్డాయి. గరిష్టాల వద్ద సూచీలకు కాస్త అమ్మకాల ఒత్తిడి ఎదురైనప్పటికీ, రికార్డు గరిష్టాల వద్ద ముగియడం విశేషం. సెన్సెక్స్ 85వేలు, నిఫ్టీ 26వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచాయి. చివరికి సెన్సెక్స్ 339.19 పాయింట్ల లాభంతో 84,883.50 పాయింట్ల




వద్ద నిలిచింది. నిఫ్టీ 148 పాయింట్లు పెరిగి 25,939 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.55గా ఉంది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, భారతీఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.62 డాలర్లు, బంగారం ఔన్సు 2645 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి. 4జి-5జి నెట్‌వర్క్ పరికరాల కోసం నోకియా, ఎరిక్సన్, శాంసంగ్ కంపెనీలకు రూ.30వేల కోట్ల విలువైన కాంట్రాక్టులు ఇచ్చిన నేపథ్యంలో వొడాఫోన్ ఐడియా షేర్లు సోమవారం రాణించాయి.ఇంట్రాడేలో 14శాతం మేర లాభపడ్డ షేరు చివరికి 3.72 శాతం పెరిగి 10.86 రూపాయల వద్ద నిలిచింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.